RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 13 జూలై 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:38

# నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం యొక్క 22వ వార్షిక స్నాతకోత్సవం

## ముఖ్య అతిథిగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవై




వార్తా 2 లో




## సీఎం రేవంత్ రెడ్డి ని జూబ్లీ హిల్స్ నివాసం లో కలిసిన ఎస్.మహేంద్ర దేవ్



**జూబ్లీ హిల్స్ ప్రజాబలం ప్రతినిధి** సీఎం రేవంత్ రెడ్డి ని జూబ్లీ హిల్స్ నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసిన ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్.మహేంద్ర దేవ్

తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే అంశంపై చర్చ

సమాఖ్య విధానం లో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించు కోవాలన్న ముఖ్యమంత్రి..

రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది..

హైదరాబాద్ తో పాటు రాష్ట్రం లోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన పై దృష్టి సారించా

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం%ా

రాష్ట్రం లో పారిశ్రామిక రంగం తో పాటు సేవల రంగం అభివృద్ధి కోసం ప్రణాళిక లు రూపొందిస్తున్నాం..

ఉద్యోగులకు సముచితమైన అవకాశాలు కల్పిస్తేనే రాష్టానికి కంపెనీ లు వస్తాయి..

హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్ నిర్మిస్తాం

రీజినల్ రింగ్ రోడ్ కు అనుసంధానంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నాం..

అధిక వడ్డీ లకు తీసుకున్న రుణాలపైన ఆందోళన వ్యక్తం చేసిన సీఎం%ా

అధికశాతం వడ్డీల కారణం గా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోంది..తిరిగి చెల్లింపులు కష్టం అవుతోంది.,

వడ్డీ లు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోంది..

అధిక వడ్డీ రేట్లకు తీసుకున్న రుణాలపైన వడ్డీ తగ్గించుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాం%ా

సమావేశం లో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా.

## ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది లైసెన్స్ సర్వేయర్ల నియమకం మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి

హైదరాబాద్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ఈ నెల 27న శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్లకు తుది పరీక్ష నిర్వహిస్తామని.. ఆ తర్వాత 28, 29 తేదీల్లో జేఎన్టీయూ ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్స్ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఆగస్టు 12న ఫలితాలు ప్రకటిస్తామని చెప్పారు. సీఎం రేవంత్రెడ్డి సూచనల మేరకు సర్వేయర్లతోపాటు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవోను నియమించనున్నట్లు తెలిపారు. నక్షా లేని 413 గ్రామాలు రాష్ట్రంలోఉన్నాయన్నారు. నక్షా కోసం 5 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా రీసర్వే చేశామని, వీటి ఫలితాలను పరిగణనలోకి తీసుకుని మిగిలిన గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని మంత్రి తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తాం :మంత్రి పొన్నం ప్రభాకర్



**నల్గొండ ప్రజాబలం ప్రతినిధి:** పొరపాటుగా ప్రమాదాలు చేస్తే అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా భవిష్యత్తులో చర్యలు చేపట్టనున్నమని రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వాహనాల వెనకవైపు రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా వేసుకునే విధంగా జీవో తీసుకురానున్నమని ,అలాగే డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. శనివారం మంత్రి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని దండంపల్లి వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడపడం, వాహనం ఫిట్నెస్ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఉపయోగపడుతుందని అన్నారు .మనిషికి జబ్బు చేసినప్పుడు సీటీ స్కాన్ తీసిన విధంగానే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లో సాంకేతిక పరికరాల సహాయంతో సుమారు 15 అంశాలలో వాహనం రోడ్డుపై తిరిగేందుకు పనికి వస్తుందా లేదా అన్నది నిర్ధారిస్తుందని తెలిపారు. రవాణా రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటి 8 కోట్ల రూపాయల వ్యయంతో 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు రవాణా శాఖ ద్వారా స్క్రాపింగ్ పాలసీని తీసుకువచ్చామని, ఏటీసీ వల్ల ప్రతి వాహనం వాహన సారథి పరిధిలోకి వచ్చే విధంగా తెలంగాణను వాహన సారథిలో భాగస్వామ్యం చేశామని, ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా ట్రాఫిక్ అవేర్నెస్ క్యాంపుల నిర్వహణ, పాఠశాలల్లో విద్యార్థులకు క్లబ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ లను ఆటోమేటిక్ గా నిర్వహించి ఆ టెస్ట్ లో పాస్ అయితేనే డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, పాశ్చాత్య దేశాల మాదిరిగానే తెలంగాణలో సైతం ఎవరైనా నిబంధనలు అతిక్రమించితే జరిమానా విధించడమే కాకుండా, పొరపాటున వాహన ప్రమాదం చేసినట్లయితే అవసరమైతే వారి లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు చేపట్టనున్నామని వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వలన 20 నెలల్లో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని ,నల్గొండ జిల్లాకు 70 ఈ బస్సులు ఇవ్వగా, 10 బస్సులు నార్కెట్ పల్లికి,తక్కినవి ఇతర ప్రాంతాలకు తిప్పనున్నట్లు వెల్లడించారు. నార్కెట్ పల్లికి 80 కొత్త బస్సులు కావాలని, అలాగే నార్కెట్పల్లి కి నూతన డిపో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రవాణా శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వాహనాల ఫిట్నెస్ సరిగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రమాదాల నివారణలో భాగంగా నల్గొండజిల్లాలో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం సంతోషమని, జిల్లా యంత్రాంగం తరఫున ఏటీసికి అవసరమైన సహకారం ఇస్తామని తెలిపారు. జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీవాణి మాట్లాడుతూ మాన్యువల్ గా కాకుండా మిషన్ ద్వారా వాహనాలను పరీక్షించే అవకాశం ఏ టి సి ద్వారా ఉందని తెలిపారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషన్ చంద్రశేఖర్, విశ్రాంత ఆర్టీవో మోహన్ రెడ్డి ,ఆర్టిఓ మెంబర్లు రాజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




# దేశ చరిత్రలో 42 శాతం రిజర్వేషన్లు బిసిలకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది

## గాంధీభవన్ మీడియా సమావేశంలో టీపిసిసిఅధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చే ఆర్డినెన్సు చారిత్రాత్మక నిర్ణయం

దేశ చరిత్రలో 42 శాతం రిజర్వేషన్లు బిసిలకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది

సామాజిక విప్లవానికి నాంది పలికి చారిత్రాత్మక ఆవిష్కరణ సందర్భంగా టీపిసిసి అధ్యక్షులుగా ఉండటడం జీవితంలో చేసుకున్న అదృష్టం

బీసీ రిజర్వేషన్ల పట్ల మాకు కితాబు ఇవ్వకపోయినా పరవాలేదు కానీ కనీసం హర్షించే (స్పందించే) స్థితిలో లేకపోవడం దౌర్భాగ్యం

కేంద్రంలోని బీజేపీ కి అన్ని బిల్లులకు వాళ్ల హయంలో బిఆర్ ఎస్ మద్దతు ప్రకటించింది

బీసీల పట్ల బిఆర్ ఎస్ కి చిత్త శుద్ధి లేదు

బీసీలు వారి వాట వారు అడిగే స్థితికి వచ్చారు

ఆ నాడు వర్కింగ్ ప్రెసిడెంట్ గా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించా

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకి కట్టుబడి ఉంది

బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ

కవిత ఏ పార్టీ అన్నది అర్థం కావడం లేదు

బిఆర్ఎస్ లో దెయ్యాలు ఉన్నాయా? లేదా దెయ్యాల పిడ వదిలిందా? కవిత ఎందుకు చెప్పడం లేదు

కవిత తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు

రంగులు, వేషాలు మార్చినంత మాత్రాన పిల్లి,పులి కాలేదు

కవిత బిఆర్ ఎస్ పార్టీకి ఎందుకు రాజీనామా చేయడం లేదు

బీసీ రిజర్వేషన్ల పై కవిత సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదం




కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్లు చేసినపుడు కవితా లిక్కర్ స్కాం లో ఊసలు లెక్కపెడుతున్నారు

కాంగ్రెస్ పార్టీ చాంపియన్, మా హీరో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్,మేము రాహుల్ సైనికులం

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ మార్క్

ఎవరు దొంగలు? ఎవరు హీరోలు? అన్నది తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు

బీసీ రిజర్వేషన్ల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి కట్టబెట్టారు? బీసీల పట్ల బీజేపీ చిత్త శుద్ధి ఏంటో తేలిపోయింది స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే అని పదే పదే పట్టుబట్టడం జరిగింది

నా కోరికను రాహుల్ గాంధీ ఆశయంను నెరవేర్చిన ఏఐసీసీ మల్లిఖార్జున ఖర్గే,సీఎం రేవంత్ రెడ్డి గారికి, మంత్రులకు, ప్రత్యేక కృతజ్ఞతలు

# ప్రజాబలం

13 జూలై 2025 ఆదివారం


## మళ్లీ తెరపైకి త్రిభాష వివాదం

మహారాష్ట్రలో భాషా వివాదం దుమారం రేపుతోంది. ఇటీవల ఓ స్థానిక చిరు వ్యాపారి మరాఠీ మాట్లాడేందుకు నిరాకరించడంతో అతనిపై మహారాష్ట్ర నవ నిర్మాణ సేన కార్యకర్తలు దాడి చేసిన సంగతి తెలిసిందే. దీంతో అక్కడి స్థానిక వ్యాపారులు ఆందోళనలు చేపట్టారు. దీనికి నిరసనగా రాజ్‌థాక్రే ఆధ్వర్యంలోని కార్యకర్తలు థానేలో నిరసన ప్రదర్శనలు చేపట్టగా.. వాళ్లని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కూడా దీనిపై స్పందించారు. ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. కార్యకర్తలు నిరసన చేసేందుకు పోలీసులు ఓ మార్గాన్ని కేటాయించారని చెప్పారు. కానీ వాళ్లు వినకుండా వేరే మార్గంలో వెళ్లడంతోనే పోలీసులు అడ్డుకున్నట్లు స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని మరాఠీ, ఇంగ్లీష్ మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో హిందీ మూడో బోధన భాషగా ఆ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన రెండు ఉత్తర్వులను తిరిగి వెనక్కు తీసుకున్నప్పటికీ, భాషా వివాదం తీవ్రంగా కొనసాగుతూనే ఉంది. అయితే రాష్ట్రప్రభుత్వం త్రిభాషా విధానాన్ని అధ్యయనం చేయడానికి ప్రఖ్యాత ఆర్థికవేత్త డాక్టర్ నరేంద్ర జాదవ్ నేతృత్వంలో కమిటీని నియమించింది. ఈ పాఠశాలల్లో మూడో భాషగా హిందీని తప్పనిసరి చేస్తూ ఏప్రిల్ 16న మహారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ విద్యావిధానం (ఎన్ఇపి) 2020 నిబంధనల ప్రకారం ఈ ఉత్తర్వులు జారీ చేసినట్టు వివరించింది. 'ప్రస్తుతం రాష్ట్రంలో ఇంగ్లీష్, మరాఠీ మాధ్యమ పాఠశాలల్లో గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 4 వరకు రెండు భాషల విద్యావిధానం కొనసాగుతోంది. అయితే రాష్ట్ర విద్యా విధాన 2024 రూపకల్పన ప్రకారం అన్ని పాఠశాలల్లో హిందీని తప్పనిసరి మూడో బోధన భాషగా గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 4 వరకు అమలు చేస్తున్నాం' అని ఆ ఉత్తర్వు పేర్కొంది.ఇప్పటివరకు రాష్ట్రంలో ఇంగ్లీష్, మరాఠీ మీడియం స్టేట్ బోర్డ్ స్కూళ్లలో గ్రేడ్ 5 లోనే మూడో భాష బోధన అమలవుతోంది. ఇతర మీడియం స్కూళ్లలో ప్రాథమిక విద్యలో త్రిభాష విద్యావిధానం ఇప్పటికే అమలవుతోంది. ఈ విధమైన ప్రభుత్వ నిర్ణయంలో రెండు కారణాలపై వ్యతిరేకత భారీ స్థాయిలో చెలరేగింది. మొదటిది ప్రాథమిక పాఠశాలల్లో గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 5 వరకు మూడో భాషా బోధన రుద్ద కూడదు. రెండోది హిందీని విధింప చేయడం. ప్రాంతీయ భాషా సమాజాలు, విద్యావేత్తలు, పౌరసమాజ సభ్యులు, ప్రఖ్యాత సాహితీ వేత్తలు హిందీని బలవంతంగా రుద్దడంపై తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. ఇది మహారాష్ట్ర సంస్కృతిపై పెత్తనం చెలాయించే ప్రయత్నమే అని ధ్వజమెత్తాయి. తక్షణం దీన్ని రద్దు చేయాలని కోరుతూ మహారాష్ట్ర ప్రభుత్వ స్వంత భాషా కమిటీ ప్రభుత్వానికి లేఖరాసింది.ప్రాథమిక పాఠశాలల్లో త్రిభాష బోధన విధానాన్ని పిల్లలపై బలవంతంగా ఎందుకు రుద్దుతున్నారని, అలాగే హిందీని ఎందుకు విధిస్తున్నారని విద్యానిపుణులు ప్రశ్నిస్తున్నారు.హిందీ, హిందూ, హిందుస్థాన్ సిద్ధాంతాన్ని బలవంతంగా అమలు చేయడానికి ఆర్ఎస్ఎస్ ప్రణాళిక అని విమర్శిస్తున్నారు. మహారాష్ట్రలోని మరాఠీలు తమ భాష, సంస్కృతి ఉనికికి ఎక్కడా ఎలాంటి నష్టం రాకూడదని గట్టిగా ఎదిరిస్తున్నారు. భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్నిర్మాణం కోసం ఉద్యమం సాగిన తరువాత ఇప్పుడు మహారాష్ట్రలో జరుగుతున్న ఉద్యమం చారిత్రాత్మకమైనదని చెప్పవచ్చు. హిందీని బలవంతంగా రుద్దడంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా యావత్ రాష్ట్రం నిలబడిందని మరాఠీ అభ్యాస్ కేంద్ర అధినేత దీపక్ పన్వార్ పేర్కొన్నారు. తీవ్రమైన వ్యతిరేకత రావడంతో ప్రభుత్వ తీర్మానాన్ని సవరిస్తామని, హిందీ తప్పనిసరి కాదని మహారాష్ట్ర విద్యామంత్రి దాదా భూసే ప్రకటించవలసి వచ్చింది. జూన్ 17న ప్రభుత్వం తీర్మానాన్ని సవరించింది. పాఠశాలల్లో హిందీ సాధారణ భాష అని పేర్కొంది.విద్యార్థులు తమ మూడో భాషగా దేశంలోని ఏ భాషనైనా నేర్చుకోవచ్చని స్పష్టం చేసింది. అయితే కనీసం 20 మంది విద్యార్థులైనా కలిసి డిమాండ్ చేయడం తప్పనిసరి నిబంధనగా సూచించింది. హిందీ కాకుండా దేశంలో మరే భాషనైనా నేర్చుకుంటామని కనీసం 20 మంది విద్యార్థులైనా కలిసివస్తే వారికి ఆ భాషా ఉపాధ్యాయుడ్ని ప్రభుత్వం అందుబాటులో ఉంచుతుందని లేదా ఆన్‌లైన్ ద్వారా నేర్చుకునే నిబంధన అమలు చేస్తుందని సవరించిన ప్రభుత్వ తీర్మానం పేర్కొంది. ఈ హిందీ భాషా వివాదం రాజ్ థాకరే మహారాష్ట్ర నవనిర్మాణ సేనకు రాజకీయంగా ఒక ఊపునిచ్చింది. ఇది ఆర్ఎస్ఎస్ సిద్ధాంతపరమైన భాషా దురభిమానంగా విమర్శించింది. 'మనమంతా హిందువులం. హిందీలం కాం' అని రాజ్ థాకరే వ్యాఖ్యానించారు. అంతేకాకుండా గత ఇరవై ఏళ్లుగా ఎడమొగం పెడమొగంగా దూరంగా ఉంటున్న థాకరే సోదరులు ఏకం కావడానికి దారిచూపించింది.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించి ఆందోళన చేపట్టడానికి సోదరులిద్దరూ చేతులు కలిపారు. ఉమ్మడిగా ర్యాలీలు నిర్వహించారు.ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ కూడా ప్రభుత్వ నిర్ణయానికి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో గ్రేడ్ 4 వరకు హిందీని రుద్దకూడదని స్పష్టం చేశారు. ఇది మహారాష్ట్ర సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటున్న మహాయుతి వర్గం ఏక్‌నాథ్ షిండేను ఇరకాటంలో పడేసింది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళన వ్యక్తం చేయడం షిండేకు ఇష్టపడడం లేదు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్న సమయంలో ఈ భాషా వివాదం రాజకీయ పరిణామాల్లో మార్పు తీసుకురావచ్చు. అయితే మహారాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 16, జూన్ 17న జారీ చేసిన వివాదాస్పద ఉత్తర్వులను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది.ఈ కమిటీ కూడా మూడో భాష ఉండకూడదని ప్రభుత్వానికి సూచించింది. మరోవైపు దీనికి తీవ్ర వ్యతిరేకత రావడంతో చివరికీ ప్రభుత్వం ఈ త్రిభాష విధానం అమలును రద్దు చేసింది. ప్రభుత్వం ఇలా వెనక్కి తగ్గడంతో గత శనివారం ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే సోదరులు కలిసి ముంబైలో విక్టరీ పరేడ్‌ను నిర్వహించారు. మరోవైపు రాష్ట్రంలో భాషకి సంబంధించిన వివాదాలు చెలరేగాయి. ఓ చిరు వ్యాపారి మరాఠీ మాట్లాడేందుకు నిరాకరించడంతో ఇటీవల మహారాష్ట్ర నవ నిర్మాణ సేన కార్యకర్తలు అతనిపై దాడికి దిగారు. దీంతో స్థానిక వ్యాపారులు దీనిపై నిరసన చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ తాజాగా ఎంఎన్ఎస్ కార్యకర్తలు కూడా నిరసనలు చేయడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదిలాఉండగా ఇటీవల తమిళనాడు ప్రభుత్వం కూడా త్రిభాషా విధానాన్ని వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. హిందీని తమపై బలవంతగా రుద్దుతున్నారని.. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో అమలు చేసేది లేదని స్పష్టం చేసింది.

## నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం యొక్క 22వ వార్షిక స్నాతకోత్సవం

### ముఖ్య అతిథిగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవై

**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 12:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవైఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవ ప్రసంగం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నరసింహా గౌరవ అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మరియు నల్సార్ ఛాన్సలర్ జస్టిస్ సుజోయ్ పాల్ ఈ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు.

నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం, వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు తన ప్రారంభోపన్యాసంలో వార్షిక నివేదికను మరియు గత సంవత్సరం విశ్వవిద్యాలయం యొక్క విద్యా విజయాలను సమర్పించారు. ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు విద్యా నైపుణ్యం, రాజ్యాంగ విలువలు మరియు సమ్మిళిత వృద్ధికి నల్సార్ కట్టుబడి ఉంది అని తెలిపారు. నల్సార్ ఇటీవలే %బాజ/రు% (అత్యాచారాల నివారణ) చట్టం కింద ప్రత్యేక కోర్టులను ఆధునీకరించడంపై సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖతో కలిసి పనిచేసింది .జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం ఢిల్లీ , నుండి మరణ శిక్షకు సంబంధించి ప్రాజెక్ట్ 39%బా% , నల్సార్ కి తరలి వచ్చించి. నల్సార్ కి నిరంతర మద్దతు ఇస్తున్న గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి ప్రొఫెసర్ రావు కృతజ్ఞతలు తెలిపారు మరియు విద్యా, ప్రజా సేవ మరియు ప్రపంచ న్యాయ వేదికలలో విద్యార్థులు, అధ్యాపకులు మరియు పూర్వ విద్యార్థుల విజయాలను ఉటకించారు . డిగ్రీ లు పూర్తి చేసుకొని పోతూ విద్యార్థులు,జీవితం లో నిబద్ధత తో సాగాలి అని కోరారు .

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవై, ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవ ఉపన్యాసం ఇచ్చారు. నల్సార్ ను ప్రత్యేకంగా చూపించేది దాని విద్యా నైపుణ్యం మాత్రమే కాదు, చట్ట విలువల పట్ల దాని లోతైన నిబద్ధత అని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయంలోని వివిధ పరిశోధనా కేంద్రాల పనిలో, అలాగే సామాజిక న్యాయంపై దాని బలమైన దృష్టిలో ఈ నీతి ఎలా స్పష్టంగా కనిపిస్తుందో ఆయన ప్రత్యేకం గా ప్రస్తావించారు. న్యాయవాద వృత్తి యొక్క విస్తృత పాత్రను ప్రతిబింబిస్తూ, వర్ణవివక్ష మరియు సామాజిక వివక్షత వంటి అణచివేత వ్యవస్థలను సవాలు చేసిన న్యాయవాదుల వారసత్వాన్ని ఆయన స్నాతకులు స్వీకరించాలి అనిఉద్బోధించారు. పరివర్తన సాధనంగా చట్టానికి ఉన్న సామర్థ్యాన్ని గ్రాడ్యుయేట్లకు గుర్తు చేశారు.

అదే సమయంలో, న్యాయ వృత్తి యొక్క వ్యక్తి వాద ఒంటరి స్వభావాన్ని పెంచే ప్రమాదం ఉంది అని గుర్తు చేశారు . యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా నుండి వచ్చిన ఒక అధ్యయనాన్ని ఆధారంగా చేసుకుని, న్యాయ వృత్తిని తసామాజిక రాగం లో ఇచ్చే ఉన్నత స్థానాన్ని ప్రస్తావించారు. భారతదేశంలో కూడా ఇది నిజమేనన్నారు .

ఇక్కడ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు ఇతర సంస్థల కంటే ఎక్కువ మెరుగుగా ఉన్నాయి అనీ వాటి నుండి పూర్తి మంచి ప్రయోజనాన్ని ఆశించడం సబబు అన్నారు . కేవలం ఉన్నత నైపుణ్యాల కారణంగాకాక , సృజనాత్మకత నిర్మాణాత్మక వాళ్ళ నే న్యాయవాద వృత్తిలో విజయం సాధ్యం అన్నారు . కొత్త ప్రపంచ మరియు సాంకేతిక పరిణామాలకు ప్రతిస్పందనగా వృత్తి అభివృద్ధి చెందుతున్నప్పటికీ, బలమైన చట్టపరమైన పునాదులపై ఆధారపడి ఉండాలని జస్టిస్ గవై గ్రాడ్యుయేట్లను కోరారు. నైతిక మరియు సమర్థులైన న్యాయవాదులను రూపొందించడంలో మార్గదర్శకత్వం యొక్క కీలక పాత్రను ఆయన నొక్కి చెప్పారు.

విదేశీ డిగ్రీలను అభ్యసించే పెరుగుతున్న ధోరణిని ప్రస్తావిస్తూ, సహచరుల ఒత్తిడి కారణంగా మాత్రమే విదేశీ విద్య వైపు పోవద్దు అని హెచ్చరించారు, అంతర్జాతీయ అర్హత స్వయంచాలకంగా శ్రేష్ఠతకు గుర్తు కాదని ఆయన నొక్కి చెప్పారు. ఈ ధోరణి భారతీయ పోస్ట్ గ్రాడ్యుయేట్ న్యాయ విద్యపై విశ్వాసం లేకపోవడాన్ని కూడా ప్రతిబింబిస్తుందని మరియు దేశంలోని ఎల్ ఎల్ ఎం కార్యక్రమాలలో ఎక్కువ పెట్టుబడి పెట్టాలని పిలుపునిచ్చారు. అంతిమంగా, దేశ న్యాయ వ్యవస్థ ప్రయోజనం కోసం భారతదేశంలోని ఉత్తమ న్యాయవాదులను నిలుపుకోవడం మరియు పెంపొందించడం యొక్క అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

ముఖ్య అతిథిగా కాకుండా సంరక్షకుడిగా చివరి మాటలను సూచిస్తూ జస్టిస్ గవి మాట్లాడుతూ స్నేహితులు, కుటుంబం పుస్తకాలు, అభిరుచులు, ఆరోగ్యం మరియు ఊహ అనే ఐదు ముఖ్యమైన విషయాలు ఎల్లప్పుడూ చెక్కుచెదరకుండా ఉంచాలని అన్నారు. అన్ని పరిస్థితులలోనూ వారు కాపలాదారులుగా నిపుణులతో ఉంటారని ఆయన అన్నారు. ఉత్తీర్ణులైన గ్రాడ్యుయేట్లకు భారం వేసే స్టార్‌గా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ తన జీవితాంతం కొనసాగించిన పాండిత్యం మరియు జ్ఞానం పట్ల ప్రేమను ఆయన గుర్తు చేసుకున్నారు.

ప్రముఖుల భాగస్వామ్యం

తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి గౌరవనీయులైన శ్రీ జస్టిస్ పి.ఎస్. నరసింహ ఈ సందర్భంగా గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు, పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు, న్యాయ ప్రముఖులు ఈ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మరియు నల్సార్ ఛాన్సలర్ అయిన గౌరవనీయులైన శ్రీ జస్టిస్ సుజోయ్ పాల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. సుప్రీంకోర్టు మరియు తెలంగాణ హైకోర్టు మరియు ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తులు ఈ సమావేశానికి హాజరవుతారు. తెలంగాణ మంత్రులు కూడా ఈ సమావేశానికి హాజరవుతారు. 460 డిగ్రీలు మరియు డిప్లొమాలు,పీహెచ్ డీ (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ), ఎల్ ఎల్ ఎం . (మాస్టర్ ఆఫ్ లాస్), %వీ.దీ.ా%. (మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్), %వీ.ా%. (టాక్సేషన్ లాస్) %-% ఇన్ అబ్సెన్షియా %వీ.ా%. (క్రిమినల్ జస్టిస్ మేనేజ్‌మెంట్), బీ ఏ ఎల్ ఎల్ బీ ఆనర్స్ ,బీ బీ ఏ (ఆనర్స్) %ళి%బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఆనర్స్)%ెరి%, బీ బీ ఏ (బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్), పీ జీ డిప్లొమా ఇన్ టాక్సేషన్ లాస్, %ూ.+%. డిప్లొమా ఇన్ క్రిమినల్ జస్టిస్ మేనేజ్‌మెంట్‌లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా 58 బంగారు పతకాలను ప్రదానం చేశారు.

బంగారు పతకాలు

ఎల్ ఎల్ ఎం లో లో ముస్కాన్ కార్లా రెండు బంగారు పతకాలను గెలుచుకున్నారు. బి.హరిణి, హుజైఫా షేక్,నందినిశివేరేఒక్కొక్కటి సాధించారు.ఎం బీ ఏ బీ ఏ ఎలిళ్ బీ లో ముస్కాన్ అల్వి బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. బీ ఏ ఎల్ ఎల్ బీ ఆనర్స్ లో ఇషికా గార్గ్ ఎనిమిది బంగారు పతకాలను గెలుచుకున్నారు. కె ఎస్ శైలేంద్ర ఏడు బంగారు పతకాలను గెలుచుకున్నారు. అర్చిత ఆరు బంగారు పతకాలను గెలుచు కుంది. భవ్య నాలుగు, తేజస్వి, శ్రుతి, అకిల్ సూర్య మూడు పతకాలను గెలుచుకున్నారు. శ్రుతి మరియు సాన్వి రెండు చొప్పున సాధించారు. శ్రీవల్లి, అనుష్క, అరివలగన్, జాహ్నవి, ప్రద్యుమ్న, షమిక్ మరియు విష్ణు ఒక్కొక్కరు ఒక్కో బంగారు పతకం సాధించారు .

ఈ సందర్భంగా పిల్లల హక్కులు, తులనాత్మక క్రిమినల్ చట్టాలు మరియు కాంట్రాక్టులపై చిత్రపరమైన హ్యాండ్‌బుక్ మరియు నల్సార్ లా సమీక్ష జర్నల్ పుస్తకాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. వాసంతి, బోధనా,బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్ట్ చంద్రబాబుకి ఏటీఎం

## అడ్వాన్స్ మొబైలైజేషన్ కోసమే తెరమీదకు బనకచర్ల

### పోలవరం ఇష్యూను డైవర్ట్ చేసేందుకు బనకచర్ల అంటూ బాబు తిరుగుతున్నారు

### అటవీ శాఖ అనుమతులు రావని చంద్రబాబుకి తెలుసు



విజయవాడ కడప వైఎస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీవోయే అధికారులను కలిశాం. గత ప్రభుత్వ హయంలో సీవోయే అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. దాంతో వందలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్య గోచరంగా మారాయి. సీవోయే అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదు. విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విద్యార్థుల కష్టాలు నేను ప్రత్యక్షంగా చూశా. అనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు.

ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉంది. రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీవోయే అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. డిల్లీ స్థాయిలో సీవోయే ను కలుస్తాం అని హెచ్చరించాము . ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారని అన్నారు. నెల రోజుల్లో యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే డిల్లీకి వెళ్తాం. పోలవరం నుంచి అటెన్షన్ డైవర్ట్ చేయడానికే బనకచర్ల ప్రాజెక్ట్. బ్రహ్మాండమైన పోలవరం ప్రాజెక్ట్ ను చంపేశారు. పోలవరం ఆంధ్రరాష్ట్రానికి లైఫ్ లైన్. పోలవరం ఆంధ్రప్రజలకు ఇచ్చిన వాగ్దానం. కేంద్రం 25 వేల కోట్ల మిగులు కోసం ప్రాజెక్ట్ ను ముంచేశారు . ఆర్ అండ్ ఆర్ ఎగ్గొట్టేందుకు ఎత్తు తగ్గించారు.

2019 లెక్కల ప్రకారం పోలవరం అంచనా 55 వేల కోట్లు. 2024 లో సవరించిన అంచనా 30 వేల కోట్లు. 45 మీటర్ల నుంచి 41 మీటర్లకు ఎత్తు తగ్గించి 25 వేల కోట్లు మిగిల్చారు. ఇంత అన్యాయం జరుగుతుంటే ఒక్క ఎంపి ఖ కూడా పార్లమెంట్ లో మాట్లాడలేదు. పోలవరం ప్రాజెక్ట్ ను ఒక బ్యారేజ్ గా మార్చారని అన్నారు.

గ్రావిటీ ప్రాజెక్ట్ ను లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ గా మార్చారు.

ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలను వెన్నుపోటు పొడిచినట్లే. బీజేపీ కి చెడు కావొద్దు అని నోరు మూసుకున్నారు. బీజేపీ గుడ్ బుక్స్ కోసం,స్వార్థ రాజకీయాల కోసం ప్రాజెక్ట్ ను ఖూనీ చేశారు. కేంద్రం లో బీజేపీ అధికారంలో ఉందని తొత్తులుగా మారారని విమర్శించారు

## తూర్పు కాపు సామాజిక వర్గనీ తో పాటు తొలగించిన 27 కులాలను త్వరగా బిసి జాబితా లో చేర్చాలి

### టిపిసిసి లేబర్ సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోకర్ల లక్ష్మి నారాయణ

హైదరాబాద్ జూలై 12 తెలంగాణ రాష్ట్రం తూర్పు కాపు సామాజిక వర్గనీ తో పాటు తొలగించిన 27 కులాలను త్వరగా బిసి జాబితా లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర తూర్పు కాపు సంఘం మరియు 27 కులాల జేఏసి ఉపాధక్షులు మ టిపిసిసి లేబర్ సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోకర్ల లక్ష్మి నారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటికి మొత్తంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బిసి జాబితాలో తూర్పు కాపు సామాజిక వర్గం తో పాటు తొలగించిన 27 కులాలు ఉండేవి గత కె సి ఆర్ ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేసి వారి రిపోర్ట్ ఆధారంగా 27 కులాలను బిసి జాబితా నుండి తొలిగించింది, తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో అత్యధికంగా వలస వచ్చిన వారు ఉన్నారు గత కె. సి.ఆర్. ప్రభుత్వనీ నిర్ణయాల వల్ల తూర్పు కాపులతో పాటు తొలగించిన 27 కులాల వారు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. వారు సామాజికంగా, ఆర్థికంగా ఎక్కువ శాతం వెనుకబడి ఉన్నారు విద్య, ఉపాధి, రిజర్వేషన్లకు, ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలకు అర్హులుగా ప్రయోజనాలను పొందాలంటే తిరిగి తొలగించిన 27 కులాల వారిని బిసి జాబితాలో చేర్చాలి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బిసి కమిషన్ కి కూడ 27 కులాల,జె ఏ సి ఆధ్వర్యంలో 27 కుల సంఘాల ప్రతినిధులతో కలిసి వినతి పత్రాలు కూడ అందజేశాము దీనికి బిసి కమిషన్ విచారణ చేసి అభిప్రాయ సేకరణ దాదాపు పూర్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ జనతానగర్ చిత్తరమ్మా గుడి దగ్గర జరిగిన బహిరంగ సభ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరపున అత్యధికంగా నివసించే తూర్పు కాపులతో పాటు తొలగించిన 27 కులాలను తిరిగి బిసి జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చినందున వారు సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయింది కనుక తూర్పు కాపు సామాజిక వర్గనీ తో పాటు తొలగించిన 27 కులాల వారిని వెనుకబడిన తరగతిగా ఎప్పుడు మారుస్తారని ఎదురు చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## బీసీలకు చారిత్రాత్మక 42% రిజర్వేషన్లకు మద్దతుగా పాలాభిషేకం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం ఆదర్శ రాజకీయానికి నిదర్శనం

ఉప్పల్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సెంటర్ లో ఘనంగా పాలాభిషేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, భారతదేశ భవిష్యత్ నాయకుడు రాహుల్ గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం జరిపారు. కాంగ్రెస్ నేత హెచ్.ఆర్. మోహన్ మాట్లాడుతూ “బీసీలకు 42% రిజర్వేషన్లు కేవలం ఓ గణాంకం కాదు. ఇది సామాజిక, రాజకీయ జీవితంలో బీసీల స్థానాన్ని గుర్తించిన న్యాయబద్ధ నిర్ణయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం అనేది ఈ కాలపు ఆదర్శ నాయకత్వానికి ప్రతీక అని అన్నారు. ఆయన తీరు దార్శనికత, సామాజిక స్పృహ, బలమైన రాజనీతిక చైతన్యం కలగలిసిన నాయకత్వం.

# జరా భద్రం...

## నకిలీ విజిలెన్స్ ఆఫీసర్స్...

తిరుపతి, జూలై 12, తిరుపతి జిల్లాలో నకిలీ ఆఫీసర్స్ ముఠా గుట్టు రట్టయింది. విజిలెన్స్ అధికారులమంటూ రంగంలోకి దిగిన ఫేక్ ఆఫీసర్స్.. కరప్షన్ ఆఫీసర్ టార్గెట్‌గా వ్యూహం పన్నారు. నలుగురు ముఠాగా ఏర్పడి రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులను టార్గెట్ చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ఎంచుకొని కథ నడిపించే ప్రయత్నం చేశారు. ఏలూరుకు చెందిన కాశి విశ్వేశ్వరయ్య, తిరుపతికి చెందిన నరేంద్ర తోపాటు తెలంగాణకు చెందిన సంతోష్, సంశుద్దీన్‌లు ఫేక్ విజిలెన్స్ అధికారులమంటూ ముఠాగా ఏర్పడి దందా కొనసాగించారు. ఇందులో భాగంగానే గాజుల మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే భూపతి అనే వీఆర్‌ఓను టార్గెట్ చేశారు. వడమాలపేట మండలం ఎస్వీపురం వీఆర్వోగా పనిచేస్తున్న భూపతిని బ్లాక్ మెయిల్ చేశారు. గాజుల మండలంలోని బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న భూపతి ఇంటికి వచ్చి హడావుడి చేసిన ముఠా రూ.5 లక్షలు డిమాండ్ చేసింది. అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఏసీబీకి రిపోర్టు పంపబోతున్నామని బెదిరించింది. అరెస్ట్ చేస్తున్నామంటూ తుపాకీతో బెదిరించారు.గత నెల 28న ఉదయం 6గంటలకే భూపతి ఇంటికి చేరుకున్న ముఠా.. అతడిపై బెదరింపులకు పాల్పడింది. వచ్చింది అధికారులని నమ్మిన వీఆర్వో భూపతి అరెస్ట్ చేస్తారని భయపడి అడిగినంత డబ్బు ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. ఇందులో భాగంగానే రూ .5 లక్షలు డిమాండ్ చేసిన గ్యాంగ్‌కు రూ.1.50 లక్షల నగదు ఇచ్చి పంపించాడు. మిగిలిన డబ్బు ఇచ్చేందుకు కొంత సమయం కావాలని కోరాడు. ఆ తర్వాత డబ్బు కోసం ముఠా సభ్యులు పదేపదే ఫోన్లు చేయడంతో భూపతికి అనుమానం వచ్చింది. ఈ మేరకు ఈ నెల 5న గాజులమండ్యం పోలీసులను ఆశ్రయించాడు. భూపతి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ముఠాపై కన్నేశారు. కదలికలను కనిపెట్టారు. అసలు అధికారులు కాదని ఫేక్ టీంగా గుర్తించి.. తూకివాకం వద్ద నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ 1.26 లక్షల నగదు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# రైళ్లు రాకుండా అడ్డుపడుతున్న ట్రావెల్స్...

## వృధాగా మారిన కోచింగ్ డిపో...

విజయవాడ, జూలై 12, స్వప్రయోజనాల కోసం ప్రజా ప్రయోజనాలను ఫణంగా పెట్టడం విజయవాడ రాజకీయానికే చెల్లుతుంది. అన్నీ సిద్ధంగా ఉన్నా వందే భారత్ రైలును మంజూరు చేయకుండా స్థానిక రాజకీయం అడ్డు పడుతోంది. ఏడాదిన్నర క్రితమే వందే భారత్ ర్యాక్ మెయింటెయినెన్స్ డిపో సిద్ధమైనా, సాంకేతిక సమస్యలు, రైళ్లు లేకపోవడంతో నిరుపయోగంగా మారింది.స్వప్రయోజనాల ముందు ప్రజల సమస్యలు, అవసరాలు పట్టవని విజయవాడ రాజకీయం రుజువు చేసింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాలు తమకు వందే భారత్ రైళ్లను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తుంటే విజయవాడ కేంద్రంగా నడిచే రాజకీయం మాత్రం రైళ్లు రాకుండా అడ్డు పడుతున్నాయి. ఎప్పుడో రావాల్సిన వందే భారత్‌కు ఆటంకాలు సృష్టిస్తున్నాయి.విజయవాడ నుంచి బెంగుళూరుకు డైరెక్ట్ ట్రైన్స్ లేవు. పైనుంచి వచ్చే రైళ్లలో విజయవాడ కోటా పెద్దగా ఉండదు. దీంతో టిక్కెట్లు దక్కడం దాదాపు అసాధ్యం. దీంతో విజయవాడ బెంగుళూరు మధ్య ట్రావెల్స్ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. నిత్యం పెద్ద సంఖ్యలో ట్రావెల్స్ బస్సులు బెంగుళూరుకు నడుస్తుంటాయి. సాయంత్రం ఆరు నుంచి రాత్రి 9 గంటల మధ్యలో విజయవాడ వారధి నుంచి పెద్ద సంఖ్యలో బెంగుళూరుకు ట్రావెల్స్ బస్సులు నడుస్తుంటాయి. 12 -13 గంటల ప్రయాణ సమయమైనా ఈ బస్సుల్లో టిక్కెట్లకు ఎప్పుడు డిమాండ్ ఉంటుంది.విజయవాడ నుంచి బెంగుళూరుకు వందే భారత్ రైలు వస్తే ట్రావెల్స్ వ్యాపారానికి గండి పడుతుంది. ప్రస్తుతం ఉన్న 13-14 గంటల ప్రయాణం 9 గంటలకు తగ్గిపోతుంది. ఇప్పటికే రైళ్ల రాకపోకల షెడ్యూల్‌ను కూడా ఖరారు చేశారు. గత మేలోనే వందే భారత్‌కు పాలనాపరమైన అనుమతులు లభించగా, ట్రైన్ సర్వీస్ జూన్‌లో మొదలు కావాల్సిఉంది. విజయవాడ నుంచి తిరుపతి మీదుగా 9గంటల్లోనే బెంగుళూరు చేరుకునేలా ప్రయాణ సమయాన్ని ఖరారు చేశారు.వందే భారత్‌కు రైల్వే బోర్డు అనుమతించగానే ట్రావెల్స్ వ్యాపారులు రాజకీయ నేతల్ని ఆశ్రయించారు. తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ఒత్తిడి చేయడంతో వందే భారత్‌కు అనుమతి రాలేదు. ప్రస్తుతం హైదరాబాద్-విశాఖపట్నం మధ్య విజయవాడ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి బెంగుళూరుకు మరో సర్వీసును ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది.ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను విజయవాడలో చేశారు.విజయవాడ నుంచి బెంగుళూరు వందే భారత్ జాప్యం కావడంపై రైల్వే వర్గాల నుంచి విశ్వసనీయ సమాచారం ప్రకారం స్థానిక రాజకీయాలే కారణంగా తెలుస్తోంది. ఈ ఏడాది రైల్వే బడ్జెట్ రూపకల్పన సమయంలో జీఎంతో ఏపీకి చెందిన ఎంపీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డివిజన్ల వారీగా అందరి నుంచి ప్రతిపాదనలు స్వీకరించారు. ఈ క్రమంలో బెంగుళూరుకు డైరెక్ట్ రైళ్ల ఏర్పాటు అంశం కూడా ప్రస్తావనకు రావడంతో దానిని పక్కన పెట్టాల్సిందిగా ప్రజా ప్రతినిధులు సూచించడంతో రైల్వే అధికారులు విస్తుబోయారు.విజయవాడ నుంచి బెంగుళూరు వైపు పరిమిత సంఖ్యలో రైళ్లు ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విజయవాడ నుంచి ప్రస్తుతం యశ్వంతపూర్ రైలు మాత్రమే బెంగుళూరుకు ఉంది. విజయవాడ మీదుగా ప్రయాణించే ఇతర జోన్ల రైళ్లలో డివిజన్ కోటా సీట్లు ఉండవు. దీంతో విజయవాడ నుంచి బెంగుళూరు వెళ్లాలనుకునే సగటు ప్రయాణికులకు సీట్లు దక్కే పరిస్థితి లేదు.దశాబ్దాలుగా విజయవాడ నుంచి బెంగుళూరుకు డైరెక్ట్ ట్రైన్ వేయకపోవడానికి ట్రావెల్స్ రాజకీయమే కారణమని రైల్వే వర్గాలు స్పష్టం చేశారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల వ్యాపారాన్ని కాపాడేందుకే ప్రజా ప్రతినిధులు కొత్త రైళ్లను రాకుండా అడ్డుపడుతున్నట్టు తెలుస్తోంది. సుదీర్ఘ ప్రయత్నాలు, రైల్వే అధికారుల చొరవతో కొత్త రైలును తిరుపతి మీదగా బెంగుళూరుకు నడిపేందుకు రైల్వే శాఖ అనుమతించినా మళ్లీ రాజకీయం అడ్డుపడింది.

వందేభారత్ సిరీస్ రైళ్లు మొదలైన తర్వాత విజయవాడ- బెంగుళూరు మధ్య కొత్త రైలును ప్రారంభించాలని స్థానిక ప్రజల నుంచి డిమాండ్ వచ్చింది. తొలి దశలో సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య మొదటి రైలు ప్రారంభమైంది. ఆ తర్వాత విశాఖ నుంచి హైదరాబాద్‌కు మరో వందే భారత్ ప్రారంభించారు. రెండు రైళ్లు ఏకకాలంలో విశాఖపట్నం, సికింద్రాబాద్ నుంచి గమ్య స్థానాలకు బయల్దేరుతున్నాయి.బెంగుళూరుకు వందే భారత్ రైలును నడిపేందుకు రైల్వే అధికారులు కొద్దినెలల క్రితమే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విజయవాడ నుంచి బెంగుళూరుకు ప్రస్తుతం ప్రయాణ సమయం 12-14 గంటలకు పైగా పడుతోంది. వందే భారత్ రైలు అందుబాటులోకి వస్తే తొమ్మిది గంటల్లోనే గమ్య స్థానాన్ని చేరుకోవచ్చు. దాదాపు మూడు నుంచి ఐదు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది.

వందే భారత్ రైలుతో బెంగళూరు వెళ్లే వారితో పాటు తిరుపతి వెళ్లే భక్తులకు కూడా అనువుగా ఉంటుంది. మొత్తం 8 బోగీల్లో 7 ఏసీ చైర్ కార్ బోగీలు, ఒక ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌తో ఈ సర్వీస్ నడుపుతారు. వారంలో మంగ ళవారం మినహా ఆరు రోజులు నడిచేలా షెడ్యూల్ ఖరారు చేశారు.ట్రైన్ నంబర్ 20711 విజయవాడ-బెంగుళూరు వందే భారత్ విజయవాడలో ఉదయం 5.15 బయలుదేరి తెనాలి 5.39కు చేరుతుంది. ఒంగోలు 6.28, నెల్లూరు 7.43, తిరుపతి, 9.45, చిత్తూరు 10.27, కాట్పాడి 11.13, కృష్ణరాజపురం 13.38, ఎస్ఎంవీటీ బెంగళూరు మధ్యాహ్నం 14.15 గంటలకు చేరుతుంది.తిరుగు ప్రయాణంలో అదే రోజు ట్రైన్ నంబర్ 20712 బెంగ ళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు ప్రారంభం అవుతుంది. కృష్ణరాజపురం మధ్యాహ్నం 2.58,కాట్పాడి 5.23, చిత్తూరు సాయంత్రం 5.49, తిరుపతి 6.55, నెల్లూరుకు రాత్రి 8.18, ఒంగోలుకు రాత్రి 9.29, తెనాలి రాత్రి 10.42, విజయవాడ 11.45కు చేరుతుంది. ఇప్పటికే వందే భారత్ రైలు రాకపోకలు మొదలు పెట్టాల్సి ఉన్నా స్థానిక నాయకుల ఒత్తిళ్లతో ర్యాక్స్ విజయవాడ చేరుకోలేదని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.విజయవాడ నుంచి ప్రధాన నగరాలకు నేరుగా వందే భారత్ రైళ్లను నడపాలనే ఉద్దేశంతో మూడేళ్ల క్రితమే రైల్వే శాఖ ఏర్పాట్లు ప్రారంభించింది. ఇందులో భాగంగా అప్‌యార్డ్ కాలనీ సమీపంలో పాలఫ్యాక్టరీ వెనుక భాగంలో రూ.140కోట్ల రుపాయల వ్యయంతో వందే భారత్ కోచింగ్ డిపో, ర్యాక్ మెయింటెయినెన్స్ సెంటర్ నిర్మించారు. ఇందులో ఏకకాలంలో మూడు ర్యాక్స్ ( మూడు పూర్తి స్థాయి రైళ్లు) మెయింటెయిన్ చేసేలా డిపోను నిర్మించారు. ఈ డిపో నిర్మాణ సమయంలో సాంకేతిక అంశాలను విజయవాడ డివిజన్ రైల్వే ఉన్నతాధికారులు విస్మరించినట్టు తెలుస్తోంది.మరోవైపు బెంగుళూరుకు రైళ్లను నడపడంలో జాప్యానికి గుంతకల్లు-ధర్మవరం-బెంగుళూరు మార్గంలో రైల్వే విద్యుదీకరణ పనుల్లో జాప్యం జరగడం కారణమని అధికారులు చెబుతున్నారు. గుంతకల్లు, ధర్మవరం సెక్షన్ పనులు ఇప్పటికే పూర్తైనా, ధర్మవరం-బెంగుళూరు సెక్షన్ పనులు పూర్తి కాలేదు. ధర్మవరం-పెనుకొండ మధ్య పనులు సాగుతున్నాయి.43 కిలోమీటర్ల మార్గాన్ని విద్యుదీకరించడానికి టెండర్లు పూర్తైనా పనులు పూర్తికాలేదు. ఏపీ - కర్ణాటక మధ్య రాకపోకలు వేగంగా జరగడంతో పాటు రాయలసీమ ప్రాంతాలకు ఏపీ రాజధానితో అ న ం న్ ం ద,ా ని ం చ్ వ చ్ ్ ని చెబుతున్నారు,.విజయవాడ రైల్వే స్టేషన్ పది ప్లాట్‌ఫామ్‌ల నుంచి అప్‌యార్డ్‌లో నిర్మించిన కొత్త కోచింగ్ డిపోకు రైళ్లు చేరుకునేలా కనెక్టివిటీ ఇవ్వడం అధికారులు మరిచారు. ప్రస్తుతం పదో నంబర ప్లాట్‌ఫాంకు వచ్చిన రైళ్లు మాత్రమే కొత్త కోచింగ్ డిపోకు వెళ్లే అవకాశం ఉంది. మిగిలిన తొమ్మిది ప్లాట్‌ఫామ్‌లతో ఈ డిపోకు కనెక్టివిటీ లేనట్టు చెబుతున్నారు.ఇటీవల రైల్వే బోర్డు అధికారుల తనిఖీల్లో ఈ అంశం వెలుగు చూసింది. రూ.140 కోట్లు ఖర్చుతో నిర్మించిన డిపోకు ఇంటర్ లాకింగ్ కనెక్టివిటీ లేకపోవడంపై బాధ్యులైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. మరోవైపు విజయవాడ నుంచి బెంగుళూరుకు డైలీ సర్వీస్ నడపడానికి రెండు వైపులా ప్రయాణించే రెండు ర్యాక్స్ మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.

# బావమరిది ని హతమార్చిన బావ

ఉదయగిరి లో బావ మరిది హమీద్ ను బావలు హనీఫ్,మరో వ్యక్తి హతమార్చారు. ఘటన తాలుకు వీడియో ఒళ్ళు గగుర్పాటు గురిచేసింది. నిముషాల్లోనే హత్య, ఓ వ్యక్తి రాడ్డుతో దాడి చేస్తుంటే మరో వ్యక్తి క్షణాల్లో వళ్ళు తూట్లు పడేలా కత్తి పోట్లు తగిలాయి. క్షణాల్లో నేలకొరిగిన హమీద్,కడుపులో పేగులు బయట వచ్చి,అధిక రక్తస్రావం తో ఘటనా స్థలం లోనే మృతి చెందాడు.

ఫంక్షన్ హాల్ ఆస్తి వ్యవహారం లోనే హత్య చేసినట్టు ప్రాథమిక సమాచారం.

# రచ్చగా మారుతున్న మామిడి ధర

తిరుపతి, జూలై 12, మామిడి ధర.. ఇప్పుడు రచ్చగా మారింది. ఏపీలో రాజకీయాన్ని రంజుగా మార్చింది. మద్దతు ధర అందకపోవడంతో రోడ్డెక్కిన రైతాంగం సమస్య రాజకీయ రంగు పులుముకుంది.

ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది మామిడి ధర పతనానికి అసలు కారణమేంటి. మామిడి రైతుకు ఎందుకింత కష్టం వచ్చిందన్న దానికంటే మ్యాంగో ఫైట్ చేస్తున్న పొలిటికల్ పార్టీలదే పెద్ద సమస్యగా మారింది. కర్షుడి చావుకు సవాలక్ష కారణాలు ఉన్నట్లే? చిత్తూరు జిల్లాలో మామిడి రైతాంగం కష్టాలకు బోలెడన్ని కారణాలు ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా మామిడి ధరలు పతనం కావడంతో కంటతడి పెడుతున్న రైతాంగం పండిన పంటను అమ్ముకోవడానికి నానా అగచాట్లు పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గణనీయంగా పెరిగిన సాగు విస్తీర్ణంతో పాటు ఈ ఏడాది దిగుబడి అమాంతంగా పెరగడంతో మామిడి కొనేవారు కరువయ్యారు. దీంతో మద్దతు ధర కోసం రోడ్డెక్కిన రైతాంగం సమస్య రాజకీయ అస్త్రంగా మారింది. అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోగా రైతుకు మాత్రం తీపి పంట చేదుగానే మిగిలిపోయింది. అసలు ఈ ఏడాది ఎందుకు మామిడి రైత కు ఎప్పుడూ లేనంత కష్టం వచ్చిందన్న విషయాలను ఆరా తీస్తే అనేక కారణాలు వెలుగు చూస్తున్నాయి.చిత్తూరు జిల్లాలో మామిడి సాగు విస్తీర్ణం, దిగుబడిపై ఉద్యానవన శాఖ ఇస్తున్న లెక్కలను పరిశీలిస్తే కారణాలు అనేకం ఉన్నట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో 56 వేల హెక్టార్లలో మామిడి సాగు జరగా ఈ ఏడాది దిగుబడి 8.40 లక్షల టన్నుల మామిడి దిగుబడి జరిగింది. గతేడాది 56 వేల హెక్టార్ల లోనే మామిడి సాగు ఉండగా దిగుబడి మాత్రం దాదాపు 3.35 లక్షల టన్నులు దిగుబడి వచ్చింది. అంటే గతేడాది హెక్టార్‌కు 6 టన్నుల మామిడి దిగుబడి రాగా, ఈ ఏడాది హెక్టారు కు 15 టన్నుల మామిడి దిగుబడి అయింది. రైతు ఊహించనంత దిగుబడి రావడానికి వాతావరణ పరిస్థితులు కూడా ఏడాది అనుకూలించాయి. మరోవైపు ఏప్రిల్ మే వరకు వర్షాలు రావడంతో మామిడి సైజు విపరీతంగా పెరిగింది. మామూలుగా 350 నుంచి 400 గ్రాముల బరువు తో దిగుబడి వచ్చే మామిడి ఈ ఏడాది 700 నుంచి 750 గ్రాముల వరకు కాయ సైజు పెరిగింది. దీంతో హెక్టారుకు రెండింతల నుంచి మూడింతల దాకా దిగుబడి పెరిగింది.ఇక మామిడి ధర విషయంలోనూ గతేడాదికి ఏడాది ధరకు ఎంతో వ్యత్యాసం ఉంది. గతేడాది టన్ను తోతాపూరి మామిడి రకం రూ. 22 నుంచి 26 వేల దాకా రైతులకు లభించింది. అయితే ఈ ఏడాది టన్ను ధర రూ. 10 వేలు కూడా అందరి పరిస్థితి నెలకొంది. పల్ప్ పరిశ్రమలు టన్నుకు రూ. 6 వేల దాకా ఇస్తుంటే ప్రభుత్వం ప్రోత్సాహక ధరగా టన్నుకు రూ.4 వేలు చెల్లిస్తోంది. ఈ లెక్కన టన్ను తోతాపూరి మామిడి కి రూ. 10 వేలు ధర దక్కుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే చిత్తూరు జిల్లాలో మార్కెట్ యార్డ్‌ల వద్ద ర్యాంప్‌లు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్న వ్యాపారులు టన్ను ధర రూ.3 వేలకు మించి ఇవ్వక పోవడంతో రైతుకు గిట్టుబాటు ధర అందడం లేదు. మరోవైపు పల్ప్ యాజమాన్యాలు టన్ను మామిడికి రూ. 8 వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించగా.. నష్టాలను సాకుగా చూపి టన్ను కు రూ.6 వేలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. అయితే రేటు కూడా ఇచ్చి కొనుగోలు చేయని పల్ప్ యాజమాన్యాల తీరు రైతులకు సంకటంగా మారింది. మరోవైపు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక ధర కూడా రైతుల ఖాతాలకు చేరకపోవడంతో రైతుకు మద్దతు ధర గాలిలో దీపంగా మారింది.ఇక మరో కారణం రాష్ట్రంలో అన్నిచోట్ల ఒకేసారి మామిడి సీజన్ ప్రారంభం కావడం. గతేడాది ముందుగా కృష్ణ ఆ తరువాత ఇతర జిల్లాల నుంచి మామిడి దిగుబడి రాగా ఈ ఏడాది అంతటా ఒకేసారి మామిడి రైతు చేతికి అందింది. ఇక ఈ ఏడాది మామిడి గుజ్జు తయారీ పరిశ్రమలపైనా అనేక విమర్శలు రాగా మామిడి రైతుకు సరైన ధర లభించక పోవడానికి పల్ప్ యూనిట్ యాజమాన్యాలు కూడా ఒక కారణంగా భావిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 44 పల్ప్ ప్రాసెస్ యూనిట్లు ఉండగా ఈ ఏడాది 39 యూనిట్లు మాత్రమే మామిడి గుజ్జు తయారీ చేశాయి. గతేడాది పల్ప్ పరిశ్రమల్లో తయారైన మామిడి గుజ్జు ఎక్స్పోర్ట్ కాకపోవడంతో పెద్ద ఎత్తున నిల్వలు ఉండడం కూడా ఒక కారణం అయ్యింది. రూ. కోట్ల విలువచేసే పల్ప్ పరిశ్రమంలోనే ఉండిపోవడంతో ఈ ఏడాది ప్రాసెస్ చేయడానికి ముందుకు రాని పరిస్థితి నెలకొంది.

దీంతో ప్రతి ఏటా మే 20 తరువాత పల్ప్ యూనిట్లు ప్రాసెసింగ్ ప్రారంభిస్తుండగా ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నంగా జూన్ 7 న గుజ్జు పరిశ్రమలు తెరుచుకున్నాయి. దీంతో ఒకేసారి మామిడి దిగుబడి రావడం, రైతులు పల్ప్ ఇండస్ట్రీస్ కు మామిడిని విక్రయించేందుకు ప్రయత్నం చేయడంతో గందరగోళం నెలకొంది. దిగుబడికి తగ్గట్టుగా డిమాండ్ లేకపోవడం కూడా సమస్యగా మారిపోయింది.చిత్తూరు జిల్లాలో ఇప్పటిదాకా 2.42 లక్షల టన్నుల మామిడి పల్ప్ యూనిట్లు కొనుగోలు చేయగా ఇంకా పొలాల్లోనే 1.48 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉండిపోయింది. జిల్లాలో ఈ ఏడాది 5 లక్షల టన్నుల తోతాపురి మామిడి దిగుబడి వచ్చినట్లు అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది. మరో రెండు వారాల్లో మామిడి సీజన్ ముగుస్తుండగా.. ఇప్పటికీ పల్ప్ పరిశ్రమల వద్ద అమ్మకానికి మామిడి ట్రాక్టర్లు బారులు తీరిన పరిస్థితి నెలకొంది. మద్దతు ధర ఎందుకు ఇవ్వలేదు, మామిడి కొనుగోలులో జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రతిపక్షం ప్రశ్నిస్తుంటే గతంలో ఎప్పుడూ లేనట్లు మామిడి రైతుకు ప్రోత్సాహక ధర కల్పించిన ప్రభుత్వం తమదని టిడిపి చెబుతోంది. అధికార విపక్షాల మధ్య మ్యాంగో వార్ పీక్స్ కు చేరుకుంటుండగా మద్దతు ధర విషయంలో మాత్రం మామిడి రైతులకు సమస్య గానే మిగిలింది.

# ఓర్వకల్లు కారిడార్ కు గ్రీన్ సిగ్నల్

కర్నూలు, జూలై 12, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ఓర్వకల్ నోడ్ కోసం తుది మాస్టర్ ప్లాన్‌ను ప్రకటించింది. ఈ మాస్టర్ ప్లాన్ 9,719 ఎకరాల భూమిని కవర్ చేస్తుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ఓర్వకల్ నోడ్ కోసం తుది మాస్టర్ ప్లాన్‌ను సోమవారం ప్రకటించింది. ఈ మాస్టర్ ప్లాన్ 9,719 ఎకరాల భూమిని కవర్ చేస్తుంది.ప్రభుత్వ కార్యదర్శి ఎన్. యువరాజ్ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం, మొత్తం భూమిలో 52 శాతం పారిశ్రామిక అవసరాలకు కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కారిడార్ అథారిటీ ఈ తుది మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం తెలిపింది."ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కారిడార్ అథారిటీ ఆమోదించిన విధంగా, లోని ఓర్వకల్ నోడ్‌కు సంబంధించిన 9,718.84 ఎకరాలతుది మాస్టర్ ప్లాన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఉత్తర్వు ద్వారా ప్రచురిస్తోంది" అని యువరాజ్ జీవోలో పేర్కొన్నారు.ఓర్వకల్ నోడ్‌లో పారిశ్రామిక అవసరాల కోసం మొదటి దశలో 1,424 ఎకరాలు, రెండో దశలో 3,594 ఎకరాలు, మూడో దశలో 5,017 ఎకరాలను వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన భూమిని రవాణా, నివాస, వాణిజ్య, ప్రభుత్వ, సెమీ-పబ్లిక్ ప్రాంతాలు, పబ్లిక్ యుటిలిటీలు, రోడ్లు, గ్రీన్ ఏరియాలు, వాటర్‌బాడీలు వంటి మౌలిక సదుపాయాల కోసం దాదాపు సమాన దశల్లో ఉపయోగించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మూడు రాష్ట్రాలలో విస్తరించి ఉంటుంది. ఇది దేశంలోని మధ్య ప్రాంతాలను దక్షిణ ప్రాంతాలతో కలుపుతుంది.

# వలంటీర్ల వ్యవస్థపై కేడర్ గుర్రు

గుంటూరు, జూలై 12, వైసీపీ అధినేత వైఎస్ జగన్ గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలను వెనక్కు తీసుకుంటానని ముందు చెప్పాల్సి ఉంటుంది. అప్పుడే నేతల్లో కాస్త ధైర్యం కలుగుతుంది. 2019 ఎన్నికల్లో తొలి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ తీసుకున్న అనేక నిర్ణయాలు ఆయన ఓటమికి కారణాలయ్యాయి.

అందుకే గతంలో తీసుకున్న నిర్ణయాలు మళ్లీ అధికారంలోకి వస్తే అమలుచేయబోనన్నహామీ జగన్ నుంచి స్పష్టంగా రావాల్సి ఉంటుంది. అప్పటి వరకూ కార్యకర్తలు, లీడర్లు వచ్చినప్పటికీ ఇంకా రెట్టించిన ఉత్సాహంతో మాత్రం పనిచేయరు.

జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు పార్టీ నేతలతో పాటు కార్యకర్తలను కూడా ఐదేళ్ల పాటు ఇబ్బంది పెట్టాయి. ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశాడు. అసలు ఎమ్మెల్యేలకు, ప్రజలకు మధ్య సంబంధం లేకుండా జగన్ తానే ఒంటిచేత్తో రాష్ట్రాన్ని నడిపించాలన్న బిల్డప్ ఇచ్చేశాడు. బటన్ నొక్కుతున్నాను కదా? ఈవీఎంలో కూడా ఫ్యాన్ పై నొక్కుతారని భ్రమించి అడ్డగోలు నిర్ణయాలు తీసుకున్నారని ఇప్పుడువైసీపీ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. కేవలం వారు మనసులో దాచుకోవడం లేదు. వచ్చే ఎన్నికల తర్వాత జగన్ తన తీరును మార్చుకోవాలని కూడా నేతలు సూచిస్తున్నారంటే నేతలు ఏ మాత్రం హర్ట్ అయ్యారో వేరే చెప్పాల్సిన పనిలేదు. తాజాగా నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఇందుకు అద్దం పడుతున్నాయి. జగన్ వాలంటీర్ల వ్యవస్థను దూరం పెట్టాలని గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యానించారు. తాను కూడా ఈ విషయాన్ని జగన్ కు ఎప్పుడో చెప్పానంటూ ఆయన అన్నారు. అంటే వాలంటీర్ల వ్యవస్థ పార్టీని ఎంత డ్యామేజీ చేసిందో జగన్ కు ఈ పాటికి అర్థమయి ఉండాలి. కార్యకర్తలకు పనులు అప్పజెప్పాల్సిన జగన్ వాలంటీర్లను తీసుకుని వారి నెత్తిపై పెట్టడంతో ఇటు కార్యకర్తలు, అటు ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ పెరిగిపోయింది. ప్రజలకు కూడా అసలు వైసీపీ నేతలను సంప్రదించాల్సిన అవసరం లేకుండా పోయింది. దీంతో స్థానిక నాయకత్వానికి, ప్రజలకు మధ్య కనెక్షన్ కట్ అయింది. ఈ కారణంగానే గత ఎన్నికల్లో ప్రజల వద్దకు వాలంటీర్లు వెళ్లలేదు. కార్యకర్తలు వెళ్లలేదు. ఫలితంగా పదకొండు సీట్లకే పరిమితమవ్వాల్సి వచ్చింది. మద్యం దుకాణాల విషయంలోనూ... ఇక మద్యం దుకాణాల విషయంలోనూ జగన్ ది తప్పుడు నిర్ణయమేనని వైసీపీనేతలు బాహాటంగా చెబుతున్నారు. ఎప్పుడూ లేనిది చరిత్రలో తొలిసారి ప్రభుత్వం మద్యం దుకాణాలను నిర్వహించడమేంటని, ఆ దుకాణాలు ఉంటే వేలంలో తాము సాధించుకుని పదో పరకో సంపాదించుకునే అవకాశాన్ని కూడా జగన్ పోగొట్టారని ద్వితీయ శ్రేణి నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు.

జగన్ అధికారంలోకి రావడానికి తమ జేబు నుంచి డబ్బులు తీసి ఖర్చు పెట్టుకున్నా తర్వాత ఐదేళ్ల పాటు సంపాదించుకునే మార్గం లేక ఆర్థికంగా నష్టపోయామన్న ఆవేదన అందరిలోనూ ఉంది.

అందుకే జగన్ తొలుత వాలంటీర్లు, మద్యం దుకాణాలపై తన విధానాన్ని చెప్పాలని వైసీపీ నేతలే ప్రశ్నించడం ఇప్పుడు పార్టీ నాయకత్వానికి మింగుడుపడటం లేదు.

## సింహగిరిలో నేత్రపర్వంగా సహస్రనామార్చన

సింహాచలం వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.

# మళ్లీ సీనియర్లకు కాల్....

కాకినాడ, జూలై 12, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుత మంత్రి వర్గంలో దాదాపు పది మందిపై అసంతృప్తిలో ఉన్నారని తెలిసి సీనియర్ నేతలలో ఆశలు పెరిగాయి. మార్పులు తప్పవని మొన్న జరిగిన మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు, వార్నింగ్ ల తర్వాత మళ్లీ పెద్దోళ్లలో ఆశలుపెరుగుతు?న్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియారిటీ అని పక్కన పెట్టారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎప్పుడు బాధ్యతలను స్వీకరించినా ఖచ్చితంగా కొందరు కేబినెట్ లో ఉంటారు. గత మూడు సార్లు అదే జరిగింది. 1995, 1999, 2014 లో చంద్రబాబు కాబినెట్ ఆ ఫేస్ లే ఎక్కువగా కనిపిస్తాయి. కానీ 2024 ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ కూర్పులో కొత్త ముఖాలకు చోటు కల్పించారు. సీఎం అంటే అదేనంటూ... చంద్రబాబు మంత్రివర్గం సమావేశంలో మరొక మాట కూడా అన్న విషయాన్ని సీనియర్ నేతలు గుర్తు చేస్తున్నారు. 1995 నాటి ముఖ్యమంత్రిని తనలో చూస్తారని చంద్రబాబు చెప్పడాన్ని బట్టి చూస్తే నాటి నుంచి అనేక మంది మంత్రులు యాక్టివ్ గా ఉండేవారు. మీడియా సమావేశాలు ఎప్పటికప్పుడు పెడుతూ అప్పటి ప్రతిపక్షాలపై విమర్శలు తీవ్ర స్థాయిలో చేసేవారు. సబ్జెక్ట్ పై అవగాహన ఉండటంతో అనర్గళంగా మీడియా అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పేవారు. నీటిపారుదల శాఖ కాని, హోంశాఖ కానీ, విద్యుత్తు శాఖ కానీ, వ్యవసాయ శాఖ, ఆర్థిక శాఖ ఇలా అన్ని శాఖలపై అందరూ పట్టున్న వారే కావడంతో విపక్షాల విమర్శలకు దీటైన సమాధానం గణాంకాలతో చెప్పేవారు. అయితే ఇప్పుడున్న కొత్త మంత్రుల్లో కొందరు, సీనియర్ నేతలుగా ఉన్న మరికొందరు ఎందుకో పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సీనియర్ నేతలకు ప్రాధాన్యత కలిగిన శాఖలను ఇచ్చినప్పటికీ వారు సరైన టైంలో సరైన రీతిలో స్పందించలేదన్న కొరవ చంద్రబాబు లో స్పష్టంగా కనపడుతుంది. అది ప్రతిపక్షానికి అడ్వాంటేజీగా మారుతుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. భయమా? లేక అవగాహన లోపమో? తెలియదు కానీ గత ఏడాది కాలంలో మంత్రివర్గంలో చాలా మంది మౌనంగానే ఉంటుండటం విపక్షానికి వరంగా మారింది. సవాల్ కు ప్రతి సవాళ్లు లేవు. అలాగే విపక్షం చేసే కౌంటర్లకు తిరిగి కౌంటర్ ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో చంద్రబాబు మార్చేయాలన్న యోచనకు వచ్చినట్లు చెబుతున్నారు.మార్పు ఎప్పుడన్నది తెలియకపోయినా .. మార్పు గ్యారంటీ అన్న సంకేతాలు మాత్రం బలంగా నేతల్లోకి వెళ్లాయి. చంద్రబాబు హెచ్చరికల తర్వాత కుద్ర మంత్రులు కొంత కలవరపడి స్పందిస్తున్నా అప్పటికే ఇచ్చిన సమయం దాటి పోవడంతో పాటు ఈ బ్యాచ్ తో ముందుకు వెళితే వచ్చే ఎన్నికల్లో నెగ్గుకు రావడం కష్టమేనని చంద్రబాబు అంచనాకు వచ్చారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. అందుకే సీనియర్లను తిరిగి మంత్రివర్గంలోకి తీసుకుని విపక్షాలకు ధీటుగా సమాధానం చెప్పడంతో పాటు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉపయోగపడుతుందని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. దీంతో పెద్దోళ్లు మళ్లీ పంచెలు బిగించి పసుపు పార్టీలో యాక్టివ్ అవుతున్నట్లే కనిపిస్తుంది.

# లారీని ఢీకొన్న బస్సు ముగ్గురికి గాయాలు



భీమడోలు ముందుగా వెళుతున్న లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక నుండి ఢీకొనడంతో బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జయింది. ఈ ఘటన భీమడోలు జాతీయ రహదారిలో గుండుగొలను తిరుమల డైరీ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంటకుచోటుచేసుకుంది. బస్సులో 57 మంది ప్రయాణికులు ఉండగా వారిలో ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు. పోలీస్ హైవే సేఫ్టీ సిబ్బంది క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మంగినపూడి ఫైరింగ్ రేంజ్ ప్రాక్టీసులో పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధరరావు

**ప్రతి ఒక్క బుల్లెట్ లక్ష్యాన్ని ఛేదించేలా తర్ఫీదు పొందాలి**
**అత్యవసర సమయాల్లో ప్రజల, ప్రభుత్వ, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలి**

మచిలీపట్నం శనివారం మంగినపూడి లోని జిల్లా పోలీస్ ఫైరింగ్ రేంజ్ లో పోలీస్ అధికారులకు నిర్వహించిన ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, పాల్గొని ఫైరింగ్ ప్రక్రియ గూర్చి అధికారులకు పలు సూచనలు చేసారు.





ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేసే అధికారులలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. ఈ ఫైరింగ్ లో ప్రతి అధికారి పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

ఎస్పీ మాట్లాడుతూ ఫైరింగ్ రేంజ్ లో క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తుంది. ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ జాగ్రత్తగా, ఏకాగ్రతతో చెయ్యాలి. ప్రతి ఒక్క బుల్లెట్ టార్గెట్ బుల్స్ ఐ పడే విధంగా తర్ఫీదు పొందాలన్నారు.

కొత్తగా వచ్చిన ఆయుధాల గురించి పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకొని అత్యవసర సమయాలలో ప్రజల, ప్రభుత్వ, ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమని, అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వేయాలని సూచించారు.

# 15న ఇండియాకు టెస్లా....

ముంబై, జూలై 12, (న్యూస్ పల్స్) మొత్తానికి భారత్ లో ఎలాన్ మస్క్...అతని టెస్లా కంపెనీ అడుగుపెడుతోంది దీనికి సంబంధించి మొత్తం రంగం సిద్ధమైంది. ఈ జులై 15న భారత్‌లో ఫస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ లాంచ్ చేయబోతున్నట్లుగా టెస్లా ప్రకటించింది. దీనికి సంబంధించిన ఓ కొత్త పోస్టర్ ను కూడా లాంఛ్ చేసింది. ముంబై బీకేసీలో తన మొదటి షోరూమ్ ప్రారంభిస్తున్నట్లు ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ, ముంబాయ్ లలో తమ సంస్థలలో పనిచేసేందుకు లింక్&ధ ఇన్ వేదికగా టెస్లా నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ క్రమంలో తొలి షోరూమ్ ను ఈ నెల ముంబైలో ప్రారంభించబోతుంది. టెస్లా ఎంట్రీతో భారతీయ ఈవీ రంగం మరింత వేగవంతమవుతుందని నిపుణులు భావిస్తున్నారు.ముంబైలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కోసం టెస్లా 4,000 చదరపు అడుగుల రిటైల్ స్థలాన్ని లీజుకు తీసుకుంది. ముంబైలోని కుర్లా వెస్ట్ లో ఇది ఉంది. దీనిని కార్ల సర్వీస్ సెంటర్ కింద ఉపయోగించనున్నారు. పుణెలో ఇంజనీరింగ్ హబ్, బెంగళూరులో రిజిస్టర్డ్ కార్యాలయం, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) సమీపంలో తాత్కాలిక కార్యాలయంతో సహా ప్రస్తుతం భారతదేశంలో నాలుగు టెస్లా ఆఫీసులున్నాయి. షోరూం ప్రారంభానికి ముందు కంపెనీ దాదాపు 1 మిలియన్ డాలర్ల (రూ.8.58 కోట్లు) ఎలక్ట్రిక్ వాహనాలు, సంబంధిత వస్తువులను దిగుమతి చేసుకుంది. ఇందులో ప్రధానంగా చైనా, అమెరికాల నుండి దిగుమతి చేసుకున్న ఆరు కార్లలో మోడల్ వై కార్లు ఉన్నాయి. విదేశీ ఎలక్ట్రిక్ వాహనాలపై భారత్ సుమారు 70% దిగుమతి సుంకం విధిస్తున్నప్పటికీ టెస్లా ఈ వాహనాలను తీసుకువస్తోంది. వీటితో పాటూ త్వరలోనే టెస్లా ప్లాంట్ ఇండియా ఏర్పాటు చేసే దిశగా కంపెనీ యోచిస్తోంది.

# వాటర్ బాంబు..

ఇటానగర్, జూలై 12, చైనా టిబెట్‌లోని బ్రహ్మపుత్ర నదిపై భారీ జలవిద్యుత్ ఆనకట్టను నిర్మిస్తుండటం భారత్‌కు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ ఈ ప్రాజెక్టును 'వాటర్ బాంబ్'గా అభివర్ణించారు. చైనా సైనిక ముప్పు కంటే ఈ ఆనకట్టే ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ ప్రాజెక్టు భారత్–చైనా సరిహద్దుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉందిటిబెట్‌లో యార్లంగ్ త్సాంగ్పోగా పిలువబడే బ్రహ్మపుత్ర నది, అరుణాచల్ ప్రదేశ్, అస్సాంల గుండా ప్రవహించి బంగ్లాదేశ్‌లోకి వెళుతుంది. చైనా ఈ ఆనకట్టతో నదీ ప్రవాహాన్ని నియంత్రించగలదు. వర్షాకాలంలో నదికి భారీ వరదలు వచ్చినప్పుడు, చైనా ఒక్కసారిగా నీటిని విడుదల చేస్తే దిగువన ఉన్న భారత ప్రాంతాలు, ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని సియాంగ్ బెల్ట్, అస్సాం తీవ్రంగా ముంపునకు గురవుతాయి. దీనివల్ల లక్షల మంది ప్రజలు నిరాశ్రయులయ్యే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, ఈ ఆనకట్ట వల్ల సియాంగ్, బ్రహ్మపుత్ర నదులు ఎండిపోయే ప్రమాదం కూడా ఉందని ఖండూ ఆందోళన వ్యక్తం చేశారు.చైనా అంతర్జాతీయ జల ఒప్పందాలపై సంతకం చేయకపోవడం, ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను పంచుకోకపోవడం భారత్ ఆందోళనకు ప్రధాన కారణం. భూకంపాలు సంభవించే అవకాశం ఉన్న భౌగోళికంగా సున్నితమైన ప్రాంతంలో ఈ డ్యామ్ నిర్మాణం మరింత ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ఈ ఆనకట్ట కూలిపోతే, దిగువనున్న ప్రాంతాలకు ఊహించని నష్టం వాటిల్లుతుంది. ఈ నేపథ్యంలో, భారత్ కూడా తన నీటి అవసరాలు, వరద నియంత్రణ కోసం అరుణాచల్ ప్రదేశ్‌లో ఒక ప్రాజెక్టును నిర్మించే ఆలోచనలో ఉంది.ఇండియా బార్డర్‌కు కేవలం 50 కి.మీ దూరంలో ఉన్న యార్లుంగ్ త్సాంగ్పోపై చైనా నిర్మించనున్న రహస్య మెగా ఆనకట్టను అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండు "టిక్కింగ్ టైమ్ బాంబ్" అని అభివర్ణించారు. భారీ రిజర్వాయర్ సామర్థ్యం మరియు డేటాపై సున్నా పారదర్శకతతో, నిపుణులు దిగువన పర్యావరణ, వ్యూహాత్మక మరియు మానవతా ప్రమాదాల గురించి హెచ్చరిస్తున్నారు.

# ఈసీకి తలనొప్పిగా బీహార్ రాజకీయాలు

పాట్నా జూలై 12, (న్యూస్ పల్స్) భారత రాజకీయ వ్యవస్థలో ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర సంస్థ. ప్రజాస్వామ్య ప్రక్రియలను నిర్వహించే కీలక బాధ్యతను కలిగి ఉంది. అయితే, ఇటీవలి కాలంలో ఈసీ పై విమర్శలు తీవ్రమవుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ గతంలో ఈసీపై పలు ఆరోపణలు చేశారు. తాజాగా సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, ఈసీ మోడీ పాలనను కాపాడే సంస్థగా దిగజారిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో, ఈసీ పాత్ర, ఓటర్ల జాబితా నిర్వహణలో అవకతవకలు, స్వతంత్రతపై ఉత్పన్నమవుతున్న సందేహాలు వ్యక్తమవుతోంది.ఎన్నికల సంఘం భారత రాజ్యాంగం కింద స్వతంత్ర సంస్థగా రూపొందించబడింది. దాని ప్రధాన లక్ష్యం ఎన్నికల ప్రక్రియలో నిష్పక్షపాతం, పారదర్శకతను నిర్ధారించడం. అయితే, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఎంఏ.బేబీ లాంటి రాజకీయ నాయకులు ఈసీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తున్నారు. ఈసీని హిట్లర్ శకంతో పోల్చడం ద్వారా, బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య హక్కులు క్రమంగా క్షీణిస్తున్నాయని సూచించారు. ఈ విమర్శలు ఈసీ నిర్ణయాలు, ముఖ్యంగా ఓటర్ల జాబితా నిర్వహణ, ఎన్నికల నియమావళి అమలు, ఫిర్యాదుల పరిష్కారంలో జవాబుదారీతనం లోపించిందనే ఆందోళనలను బలపరుస్తున్నాయి.ఓటర్ల జాబితా నిర్వహణ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన అంశం. ఎస్ఐఆర్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) వంటి కార్యక్రమాలు పేదలు, వెనుకబడిన వర్గాల ఓటింగ్ హక్కులను దెబ్బతీస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఓటర్ల జాబితా నుంచి నిర్దిష్ట వర్గాల పేర్లు తొలగించబడుతున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రక్రియలో పారదర్శకత లోపించడం వల్ల, ఈసీ నిష్పక్షతపై సందేహాలు తలెత్తుతున్నాయి. బీహార్ వంటి రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణలో అవకతవకలు జరిగాయని, ఇది నిర్దిష్ట రాజకీయ పార్టీలకు అనుకూలంగా పనిచేస్తోందని విమర్శలు వస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే, ఇది ప్రజాస్వామ్య ప్రక్రియకు తీవ్రమైన ఆటంకం కలిగిస్తుంది.ఈసీ స్వతంత్రతను నిరూపించుకోవడానికి, ఓటర్ల జాబితా నిర్వహణలో పారదర్శకతను పెంపొందించాలి. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో స్థానిక సంస్థలు, రాజకీయ పార్టీలతో సమన్వయం, సామాజిక కార్యకర్తల పర్యవేక్షణ అవసరం. అలాగే, ఈసీ నిర్ణయాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడం, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడం వంటి చర్యలు విశ్వాసాన్ని పెంచుతాయి. అదే సమయంలో, రాజకీయ పార్టీలు ఈసీపై ఆరోపణలు చేస్తూ, వాటిని రుజువు చేసే ఆధారాలను సమర్పించాలి. ఆరోపణలు కేవలం రాజకీయ లబ్ధి కోసం ఉంటే, అవి సంస్థలపై విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఈసీ, రాజకీయ పార్టీలు, పౌర సమాజం కలిసి పనిచేస్తేనే ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేయగలం

# ఫ్యూయల్ సప్లై ఆగడం వల్లే ప్రమాదం

గాంధీనగర్, జూలై 12, జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ప్రాథమిక దర్యాప్తు నివేదిక విడుదలైంది. ఈ ఘోర విమాన ప్రమాదానికి కారణం ఇంజన్లు ఆగిపోవడమేనని, ఇందులో కుట్ర కోణం ఏదీ లేదని తెలుస్తోంది. సకాలంలో రెండు ఇంజిన్లూ పనిచేయకపోవడంతోనే విమానం కూలిపోయింది అని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఘటనపై దర్యాప్తునకు సంబంధించి ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో–ంంఎః 15 పేజీల ప్రాథమిక నివేదిక సమర్పించింది. విమానం ప్రమాదం జరిగి సరిగ్గా నెలరోజులకు ంంఎః రిపోర్ట్ సమర్పించింది. ఘటన జరగడానికి ముందు ఏమైంది.. ఇంజన్ స్వభావం ఎలా ఉంది..? వాతావరణ పరిస్థితులు.. ఇలా అనేక అంశాల్ని లోతుగా పరీక్షించి ఈ నివేదికను రూపొందించింది ంంఎః.టేకాఫైన కొద్ది క్షణాలకే ఫ్యూయల్ సప్లయ్ ఆగిపోవడంతో రెండు ఇంజన్లూ పనిచేయడం మానేశాయి. ఎందుకు ఫ్యూయల్ కటాఫ్ చేశావ్ అని ఒక పైలట్ అడగ్గానే.. నేను కటాఫ్ చెయ్యలేదు అని రెండో పైలట్ చెప్పాడు. కాక్‌పిట్ ఆడియో రికార్డుల్లో ఈ వాయిస్ ఉంది. ఇంజిన్లు పవర్‌ను కోల్పోగానే.. ఆటోమేటిక్‌గా హైడ్రాలిక్ పవర్ వచ్చేలా ర్యామ్ ఎయిర్ టర్బైన్ కనెక్ట్ అయ్యింది. దీనికి సంబంధించిన ఫుటేజ్ కూడా ంంఎః దగ్గర ఉంది. వెంటనే ఇంజన్లను రీస్టార్ట్ చెయ్యడానికి పైలట్లు ప్రయత్నించినా లాభం లేకపోయింది. ఇంజన్1 రికవర్ అయినా ఇంజన్2 మొరాయించడంతో 32 సెకన్లలోనే విమానం కూలిపోయిందని నివేదిక తెలిపింది.విమానంలో ఫ్యూయల్ క్లీన్‌గానే ఉందని, ఎటువంటి కలుషిత పదార్థాలు లేవని రిఫ్యూయలింగ్ అథారిటీస్ ద్వారా తేలింది. సమీపంలో ఏదైనా పక్షి ఎగిరిన దాఖలా లేదని, పక్షి విమానాన్ని ఢీకొట్టినట్లు కనిపించలేదని తెలిపింది. పైగా ఆకాశం క్లియర్‌గా ఉంది. వాతావరణ సమస్యలు కూడా ఏమీ లేవు. రెక్కలు, గేర్ల ఏర్పాటు కూడా సురక్షితమైన టేకాఫ్‌కి అనువుగానే ఉన్నాయి. విమానంలో మోతాదుకు మించిన బరువులు కూడా ఏవీ లేవు. పైలట్లు ఇద్దరూ మంచి అనుభవజ్ఞులు. ప్రయాణ సమయానికి ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండా పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని ంంఎః చెబుతోంది.కుట్ర కోణానికి సంబంధించిన ఆధారం ఏదీ లభించలేదని కూడా తేల్చేసింది ంంఎః రిపోర్ట్. నివేదికపై స్పందించిన ఎయిరిండియా.. ప్రస్తుతానికి ఏమీ చెప్పలేమని పూర్తిస్థాయి దర్యాప్తు దాకా ఆగాల్సిందేనని చెబుతోంది

# కొండా అంశాన్ని ఏం చేద్దాం...

వరంగల్, జూలై 12, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిపై చర్య తీసుకోవాల్సిందేనని వరంగల్ కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోరినట్లు తెలిసింది. లేకుంటే తాము ఇలాంటి అవమానాలను ఎదుర్కొనాల్సి ఉంటుందని, ఖచ్చితంగా చర్యలు తీసుకోవాల్సిందేనని పట్టుబడుతున్నారు. ఈరోజు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ముందు వరంగల్ కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. మాట అనిపించుకుంది తామని, తిరిగి తమనే క్రమశిక్షణ కమిటీ ముందుకు పిలవడమేంటని వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కమిటీ ఎదుట అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయితే వాస్తవాలు తెలుసుకోవాలంటే ఇరు పక్షాల వాదనలను ఎవరైనా వినాల్సి ఉంటుందని, సమస్యకు పరిష్కారం కనుగొనాలంటే అందరి వాదనలను వినాల్సిన బాధ్యత కమిటీ మీద ఉంటుందని చెప్పారు... అయితే వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రం తాము ఇక ఎక్కువ సమయం ఉపేక్షించలేమని, కొండా మురళి తన ఇష్ట మొచ్చినట్లు మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని తెలిపారు. తాము ఆ నిర్ణయం తీసుకోక ముందే కొండా మురళిపై చర్యలు తీసుకోవాలని, లేదంటే తాము హైకమాండ్ వరకూ వెళ్లి తమ నిరసనను తెలియజేస్తామని క్రమశిక్షణ కమిటీ ఎదుట చెప్పినట్లు తెలిసింది. తమను బహిరంగంగానే దూషించిన కొండా మురళిని అలా వదిలేస్తే ఇక తమను ఎవరు జిల్లాలో లెక్క పెడతారని, తమకు ఫ్రీ హ్యాండ్ ఇస్తే తాము కూడా బహిరంగంగానే కొండా కుటుంబం పై విమర్శలు చేయడానికి రెడీ గా ఉన్నామని కూడా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మల్లు రవికి చెప్పినట్లు తెలిసింది. తమను దూషించిన వారిని వదిలేసి... అందుకు మల్లు రవి తనకు కొంత సమయం ఇవ్వాలని కోరారని, కమిటీ సమావేశంలో జరిగిన విషయాలు మీడియాకు చెప్పవద్దని కూడా ఎమ్మెల్యేలకు మల్లు రవి సూచించారు. కాగా వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లబ కొండా మురళిగా మారిపోయింది. ఈ వివాదం తెగదు తెల్లారేటట్లు లేదని ఎమ్మెల్యేలే కమిటీ ఎదుట అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. తమను దూషించిన వ్యక్తి నేరుగా కమిటీని కలసి, చివరకు వినతి పత్రంలోనూ తమను తప్పుపడుతూ ఇచ్చినప్పటికీ కమిటీ ఏం చేయకుండా మీన మేషాలు లెక్క పెడితే ఎలా? అని ప్రశ్నించినట్లు తెలిసింది. తాము కూడా బహిరంగ వేదికలపై విమర్శలు చేసుకుంటూ పోతే పార్టీ పరువు బజారున పడుతుందని కూడా ఒక రకంగా హెచ్చరించినట్లు తెలిసింది. క్రమశిక్షణ కమిటీ సంఘం కమిటీ ఛైర్మన్ మల్లు రవి వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అందరినీ భోజనాలకు పిలవగా, అందుకు వారు సున్నితంగా నిరాకరించి వెళ్లడం కూడా కమిటీపై అసంతృప్తిని వెళ్లగక్కినట్లయిందని అంటున్నారు. మరొక వైపు క్రమశిక్షణ కమిటీ కొండా మురళిపై చర్యలు తీసుకుంటుందా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు ఎమ్మెల్యేల ఒత్తిడి, మరొక వైపు జిల్లాలో బలమైన నాయకుడు మధ్య జరిగిన వివాదం కావడంతో సున్నితంగా దీన్ని పరిష్కరించడానికి క్రమశిక్షణ కమిటీ ప్రయత్నిస్తుందని తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని ఇద్దరినీ పిలిచి కూర్చోబెట్టి మాట్లాడితే తప్ప సమస్యకు పరిష్కారం లభించదన్న అభిప్రాయం నేతల్లో వ్యక్తమవుతుంది. తెలంగాణ కాంగ్రెస్ లో క్రమశిక్షణ కమిటీ అంటే పెద్దగా ఎవరికీ భయం ఉండదు. ఎందుకంటే ఆ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ.ఎవరిపైనైనా చర్యలు తీసుకుంటారన్నది మాత్రం అత్యాశే అవుతుంది.

## చింతలాయ పల్లి గ్రామంలో పోలీసుల రాత్రి బస,పల్లె నిద్ర

నంద్యాల ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో రాత్రి బస , పల్లె నిద్ర ,కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొలిమిగుండ్ల మండలం చింతలాయ పల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కొలిమిగుండ్ల ఎస్సై గోపాల్ పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి గ్రామ పరిస్థితులను పై ఆరాదీశారు. ప్రస్తుత పరిస్థితులపై గ్రామ ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలు, రోడ్డు ప్రమాదాలు, బాలబాలికల పై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు, సైబర్ మోసాల బారిన పడకూడదని, గంజాయి మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల జరిగే అనార్థాల గురించి తెలియజేశారు. అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని మోసపూరిత ఒఖఐ ఫైల్ పై ప్రజలకు అవగాహన చేసారు.

# రాజాసింగ్ ఫ్యూచర్ ప్లాన్ ఏంటీ



హైదరాబాద్,, జూలై 12, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భారతీయ జనతా పార్టీ ఆమోదించింది. దీంతో రాజాసింగ్ భవిష్యత్ నిర్ణయం ఎలా ఉంటుందన్న దానిపై చర్చ జరుగుతుంది. అయితే రాజాసింగ్ రాజీనామా చేసినప్పుడు ఆల్టర్నేటివ్ ప్లాన్ సిద్ధం చేసిపెట్టుకున్నట్లు సమాచారం. ఇటీవల బీజేపీ అధ్యక్ష పదవి కోసం రాజాసింగ్ తాను కూడా పోటీ చేసేందుకు పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చిప్పుడు నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారంటూ ఆయన పార్టీకి, ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా లేఖ సమర్పించారు. దీంతో పాటు పార్టీ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఎంపికపై కూడా పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ అధినాయకత్వం సీరియస్ గా తీసుకుంది.తన రాజీనామా లేఖను కిషన్ రెడ్డికి ఇచ్చారు. రాజాసింగ్ రాజీనామాను ఆమోదించింది. .. అయితే రాజాసింగ్ పదకొండేళ్ల క్రితం బీజేపీలో చేరారు. వరసగా మూడు సార్లు రాజాసింగ్ కు బీజేపీ టిక్కెట్ ఇచ్చింది. దీంతో గోషామహల్ నుంచి మూడు సార్లు 2014, 2018, 2023 ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే వరస వివాదాలు ఆయన కొని తెచ్చుకున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ఆయనపై కేసులు నమోదయ్యాయి. జైలుకు కూడా వెళ్లి వచ్చారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంలోనూ, ఎంఐఎంపై విరుచుకుపడటంలోనూ బీజేపీ నేతల కంటే రాజాసింగ్ ముందుటారు. హిందుత్వం కోసమే తాను పనిచేస్తున్నట్లు రాజాసింగ్ చెబుతారు. అయితే మొన్న రాజీనామా చేసిన సమయంలోనూ తాను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో చేరబోనని, తనకు, ఆ పార్టీ సిద్ధాంతాలు పడవని తెలిపారు. బీజేపీలో చేరినా ఆయనకు తనకు పదవుల విషయంలో అన్యాయం జరిగిందని భావించారు. శాసనసభపక్ష పదవి కూడా ఆయనకు దక్కలేదు. అందుకు కారణం ఆయన ఎవరి మాటవినరు. తాను తప్ప మరెవ్వరూ హిందుత్వం కోసం పనిచేయరన్న భావనతో ఆయన ఉంటారు. తనకు మించిన హిందుత్వ వాది మరొకరు ఉండరని తనకు తానే అనుకుంటారు. అందుకే బీజేపీలో ఉన్న నేతలను కూడా లెక్కచేయరు.శాసనసభ పక్ష నేతగా పదవి దక్కకపోవడానికి కూడా రాజాసింగ్ వ్యవహార శైలి కారణమని, బీజేపీలో 90 శాతం మంది రాజాసింగ్ ను వ్యతిరేకిస్తారు కాబట్టి ఇటు ఆపదవితో పాటు అటు పార్టీలోనూ మూడు దఫాలు ఎమ్మెల్యేగా ఎన్నికయినా ఎలాంటి పదవులు దక్కలేదు. ఇది వాస్తవం.... కానీ రాజాసింగ్ మాత్రం రాజకీయాల నుంచి దూరం జరిగే అవకాశం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఆయన రాజీనామాను పార్టీ ఆమోదించడంతో ఇక తదుపరి ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేస్తారంటున్నారు. ప్రస్తుతం రాజాసింగ్ అమర్ నాథ్ యాత్రలో ఉన్నారు. యాత్ర నుంచి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారంటున్నారు. అందుకు కారణం ఆయన శివసేనలో చేరతారంటున్నారు. శివసేనలో చేరి ఇక్కడ పార్టీ అభ్యర్థిగా ఉప ఎన్నికలో గెలిచి తన సత్తా ఏంటో గోషామహల్ లో చూపాలని రాజాసింగ్ సిద్ధమవుతున్నారని తెలిసింది. అందుకే ఆయన తన రాజీనామా ఆమోదించిందని తెలిసిన వెంటనే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న కలతో పగలనక, రాత్రనక పనిచేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను తాను ఢిల్లీకి తెలియచేయలేకపోయినా, తాను హిందుత్వం కోసమే పనిచేస్తుంటానని, హిందూ సమాజ హక్కులకసం తన గొంతుక వినిపిస్తుంటానని ట్వీట్ చేయడం దీనికి బలం చేకూరుస్తుంది. అదేజరిగితే ఉపఎన్నికలు జరిగితే గోషా మహల్ లో బీజేపీకి కష్టకాలమేనని చెప్పాలి.

# ఒక్కడుగా గెలిచి... ఒంటరి వాడై....

హైదరాబాద్, జూలై 12, తెలంగాణ రాజకీయాల్లో ఖట్టర్ హిందూగా పేరు తెచ్చుకున్న రాజాసింగ్.. హిందుత్వ పార్టీ అయిన బీజేపీ నుంచి దూరం అయ్యారు. ఇటీవలె కాషాయ పార్టీకి రాజాసింగ్ రాజీనామా చేయగా.. తాజాగా పార్టీ హైకమాండ్ ఆమోదం తెలపడంతో బంధం తెగిపోయింది. దీంతో దశాబ్ద కాలంగా తెలంగాణ బీజేపీలో తన వంతు పాత్ర పోషించిన రాజాసింగ్ .. ఇప్పుడు ఒంటరిగా పార్టీని వీడారు. ఒకానొక దశలో బీజేపీ అభ్యర్థులంతా ఓడిపోయిన సమయంలో ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్.. పార్టీ పీకల్లోతు కష్టాల్లో ఉన్న సమయంలో అండగా నిలిచారు. ఓసారి పార్టీ నుంచి సస్పెండ్ చేసినా.. మళ్లీ తనకు ఉన్న పర్సనల్ ఇమేజ్ కారణంగా నిషేధం ఎత్తేసే పరిస్థితిని కల్పించి.. మళ్లీ పార్టీలో చేరారు. ఇక తాను పార్టీలో చేరినప్పటి నుంచి వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్‌కు పార్టీలో అంతటి గౌరవం దక్కలేదనే వాదనలు సొంత పార్టీ శ్రేణుల్లోనే నెలకొన్నాయి.దూకుడైన వైఖరి, వివాదాస్పద వ్యాఖ్యలతో నిత్యం పార్టీని ఇరుకున పెట్టేలా చేయడ వల్లే రాజాసింగ్‌కు.. మరిన్ని బాధ్యతలు అప్పగించేందుకు అధిష్ఠానం మొగ్గుచూపలేదనే వాదనలూ ఉన్నాయి. ఒంటరిగా ఎదిగి, ఒకే ఒక్కడిగా నిలిచి, చివరికి పార్టీలో ఒంటరై తన ప్రస్థానాన్ని ముగించిన రాజాసింగ్ నేపథ్యాన్ని ఒకసారి గమనిస్తే..తెలంగాణలో ఒక సాధారణ కార్పొరేటర్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు టి. రాజాసింగ్. అనతి కాలంలోనే సక్సెస్‌ఫుల్ నేతగా ఎదిగారు. తెలుగుదేశం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చిన రాజాసింగ్.. 2009లో కార్పొరేటర్‌గా గెలిచారు. 2014 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి వెనక్కి తిరిగి చూసుకోలేదు. 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ గోషామహల్ నియోజకవర్గం నుంచి వరుసగా గెలిచి.. హ్యాట్రిక్ విజయాలు నమోదు చేశారు.2014 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 5 సీట్లను గెలుచుకోగా.. అందులో రాజాసింగ్ ఒకరు. ఇక 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో పోటీ చేయగా.. ఘోర పరాభవం చవిచూసింది. గోషామహల్ నుంచి పోటీ చేసిన రాజాసింగ్ ఒక్కరే విజయం సాధించి.. కమలం పార్టీ తరఫున అసెంబ్లీలో అడుగుపెట్టారు. అలాంటి రాజాసింగ్ ఇప్పుడు పార్టీని వీడటంతో బీజేపీ కార్యకర్తలు, హిందుత్వ వాదులు జీర్ణించుకోలేకపోతున్నారు. తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రాజాసింగ్ బీజేపీ నుంచి వెళ్లిపోవడం పార్టీకి తీరని నష్టమని పేర్కొంటున్నారు.2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఘోర అవమానం ఎదురైనా.. రాజాసింగ్ ఒంటరిగా గెలిచి.. కమలం పార్టీ పరువును కాపాడిన నేతగా నిలిచారు. అయితే, 2022లో ఇస్లాం మత పెద్ద మహమ్మద్ ప్రవక్తపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి నుపూర్ శర్మ.. చేసిన వ్యాఖ్యలు దేశంలోనే కాదు, అంతర్జాతీయంగా తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్నాయి. అయితే, నుపూర్ శర్మను బీజేపీ నుంచి సస్పెండ్ చేయగా.. ఆమె చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు మద్దతు ప్రకటించిన రాజాసింగ్.. ఆమెను సమర్థిస్తూ వీడియో విడుదల చేయడం తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలోనే 2022 ఆగస్ట్ 23వ తేదీన రాజాసింగ్‌ను బీజేపీ సస్పెండ్ చేసింది.అనంతరం 2024 అక్టోబర్ 22న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు సస్పెన్షన్ ఎత్తివేయడంతో రాజాసింగ్‌కు తిరిగి బీజేపీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కింది. రాజాసింగ్‌ను పార్టీలోకి తీసుకున్నా.. అధిష్టానంతో గ్యాప్ మాత్రం కొనసాగుతూనే వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణకు వచ్చినా.. ఆ సభలకు రాజాసింగ్ హాజరు కాకపోవడం గమనార్హం.2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున ఒక్కడే గెలవడంతో రాజాసింగ్‌కు శాసనసభా పక్షనేతగా అవకాశం వచ్చింది. అయితే, ఆ తర్వాత జరిగిన 2023 ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు రాగా.. మళ్లీ అవకాశం వస్తుందని ఆయన భావించారు. కానీ.. ఆ పదవిని బీజేపీ హైకమాండ్ ఏలేటి మహేశ్వర్ రెడ్డికి అప్పగించింది. అప్పటి నుంచి తీవ్ర అసంతృప్తితో ఉన్న రాజాసింగ్.. పార్టీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తరచూ వార్తల్లో నిలుస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై తరచూ విమర్శలు కొనసాగిస్తూ వచ్చారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే వారితో కొందరు కీలక నేతలు టచ్‌లో ఉంటారని పరోక్షంగా కిషన్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. మేకప్ మెన్, రబ్బర్ స్టాంప్ అంటూ సెటైర్లు వేశారు.మరోవైపు.. శాసనసభా పక్ష నేతగా అవకాశం రాకపోవడంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి కోసం రాజాసింగ్ ప్రయత్నాలు చేశారు. కానీ, పార్టీ మరోసారి రాజాసింగ్‌కు మొండిచేయి చూపించింది. మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావును పార్టీ కొత్త అధ్యక్షుడిగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో రాజాసింగ్ తీవ్రంగా కలత చెంది.. పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జూన్ 30వ తేదీన పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన రాజాసింగ్.. తనను ఎమ్మెల్యేగా కూడా డిస్ క్వాలిఫై చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాసినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యేగా కూడా తన రాజీనామా లేఖను స్పీకర్‌కు పంపించాలని విజ్ఞప్తి చేశారుబీజేపీ అధ్యక్ష పదవి రాకపోవడంతో రాజాసింగ్ తీవ్ర అసంతృప్తితో రాజీనామా చేస్తూ.. సంచలన ఆరోపణలు చేశారు. చాలా రోజుల తర్వాత బీజేపీ కార్యాలయానికి వెళ్లిన రాజాసింగ్.. రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలిపారు. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలనుకున్నానని.. కానీ తన మద్దతుదారుల్ని బెదిరించారని.. నామినేషన్ వేయడానికి వస్తే.. వేయనివ్వలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు.తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ఎంతో పోరాడామని.. కానీ పార్టీ అధికారంలోకి రాకూడదనే ఎక్కువ మంది కోరుకుంటున్నారని రాజాసింగ్ సంచలన ఆరోపనలు చేశారు. కొత్తగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రాంచందర్ రావుకు రాజాసింగ్ సవాల్ విసిరారు. ఫాతిమా కాలేజీ కూల్చివేతపై పోరాడి.. ఆయన డమ్మీ కాదని నిరూపించుకోవాలని రాజాసింగ్ అన్నారుకరుడు గట్టిన హిందువుగా పేరుగాంచిన రాజాసింగ్.. చాలాసార్లు గోవధకు తీసుకెళ్తున్న మూగజీవాలకు సంబంధించిన వాహనాలను అడ్డుకున్నారు. వ్యాన్లు, లారీల్లో తరలిస్తున్న గోవులను.. తన మద్దతుదారులతో అడ్డగించి.. వాటిని కబేళాలకు తరలించకుండా ఆపడంలో చాలాసార్లు సఫలం అయ్యారు. అంతేకాకుండా ఏటా హనుమాన్ శోభాయాత్రను సొంతంగా నిర్వహించి.. తన హిందుత్వాన్ని చాటుకుంటూ ఉన్నారు రాజాసింగ్.హిందుత్వం కోసం రాజాసింగ్ చేసే పోరాటాలకు బీజేపీలోనే కాకుండా.. ఇతర పార్టీలు, సాధారణ హిందువుల్లోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. అలాంటి ఖట్టర్ హిందువును పార్టీ నుంచి పంపించడం.. బీజేపీకి నష్టమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారుపార్టీకి గుడ్‌బై చెప్పిన రాజాసింగ్.. బీజేపీకి రాజీనామా చేసినందున ఎమ్మెల్యేగా కూడా కొనసాగనని చెప్పారు. కానీ ఇందులో ఒక మెలిక పెట్టారు. తన రాజీనామా లేఖను కిషన్ రెడ్డి.. స్పీకర్‌కు పంపించాలని చెప్పారు. అయితే పార్టీ మాత్రం.. రాజాసింగ్‌నే ఆ రాజీనామా లేఖను స్పీకర్‌కు పంపించాలని సూచించింది. ఇప్పుడు బీజేపీ హైకమాండ్.. రాజాసింగ్ రాజీనామాను ఆమోదించడంతో.. ఇక ఆయన ఏం చేయనున్నారు అనేది ఆసక్తికరంగా మారింది. ఆయన రాజీనామా లేఖను స్పీకర్‌కు పంపిస్తారా లేక ఎమ్మెల్యేగా కొనసాగుతారా అనే చర్చ జరుగుతోంది.

# కంచిలి, సోంపేట పోలీసు స్టేషన్లను తనిఖీ చేసిన ఎస్పీ



శ్రీకాకుళం కంచిలి, సోంపేట పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ కేవి. మహేశ్వర రెడ్డి ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ పరిశీలనాక్రమంలో ముందుగా స్టేషన్ రిసెప్షన్ కేంద్రంలో రికార్డుల నిర్వహణ, ప్రజా సమస్యలు పరిష్కార తదితర అంశాలను పరిశీలించి మహిళ సమస్యలకు ప్రాధాన్యత, ఇస్తూ పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి సూచించారు. అలాగే పెండింగ్ లో ఉన్న ముఖ్యమైన కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి దర్యాప్తు, పురోగతి పై, కేసుల వివరాలు పై ఆరా తీసారు.

# ఫోర్త్ సిటీటూ అమరావతి... కొత్త జాతీయ రహదారి...

హైదరాబాద్,జూలై 12, తెలంగాణ నుంచి ఎగుమతులు, దిగుమతులు సులభతరం చేసేందుకు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంటోంది. అందులో భాగంగా హైదరాబాద్ ఫోర్త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ శివారులో డ్రైపోర్టు నిర్మాణం, అక్కడి నుండి మచిలీపట్నం పోర్టుకు రైలు మార్గం నిర్మించాలని ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టులు రెండు రాష్ట్రాల మధ్య వాణిజ్యం, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని తెలంగాణ అధికారులు ఏపీకి వివరించారు. వీటికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగా.. ఏపీ స్పందన కోసం తెలంగాణ ఎదురుచూస్తోంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా ఆధారిత అభివృద్ధి దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఎగుమతులు, దిగుమతులను సులభతరం చేయడానికి కొత్త ఎక్స్‌ప్రెస్ హైవే, డ్రైపోర్ట్-పోర్ట్ రైలు మార్గాల నిర్మాణాన్ని ప్రతిపాదిస్తోంది. ఈ ప్రతిపాదనలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడంతో పాటు, ఏపీతో మెరుగైన అనుసంధానానికి మార్గం సుగమం చేయనున్నాయి. హైదరాబాద్ సమీపంలోని ఫోర్త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవల కేంద్ర హోంశాఖ నిర్వహించిన ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై జరిగిన సమావేశంలో ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి గ్రీన్‌సిగ్నల్ లభించింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర ఉపరితల రవాణాశాఖకు సూచించింది.ప్రస్తుతం హైదరాబాద్-విజయవాడ మధ్య 65వ నంబరు జాతీయ రహదారి ఉంది. అయితే, కొత్త ఎక్స్‌ప్రెస్ హైవేను హైదరాబాద్ నుంచి కాకుండా హైదరాబాద్‌కు భవిష్యత్ నగరంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్న ఫోర్త్‌సిటీ నుంచి నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఆలోచనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్అండ్‌బీ స్పెషల్ సీఎస్‌లతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రోడ్లు భవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చర్చించారు.అమరావతి-ఫోర్త్‌సిటీని కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే వస్తే ఇది విజయవాడ-హైదరాబాద్ ప్రస్తుత జాతీయ రహదారికి సమాంతర రోడ్డు అవుతుందని తెలంగాణ అధికారులు ఏపీ అధికారులకు వివరించారు. ప్రస్తుత జాతీయ రహదారికి అటూఇటూగా 10 కి.మీ. దూరంలో దీన్ని నిర్మిస్తే ప్రత్యేక బెల్ట్‌లా తయారవుతుందని చెప్పారు. మధ్యలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ ఎలైన్‌మెంట్‌పై ఆంధ్రప్రదేశ్ స్పందన కోసం తెలంగాణ సర్కార్ ఎదురుచూస్తోంది.తీరప్రాంతం లేకపోవడంతో ఓడరేవులు లేవు. దీంతో బియ్యం, చమురు, ఎరువులు, సిమెంటు వంటి వస్తువుల ఎగుమతులు, దిగుమతులకు వ్యయప్రయాసలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి, తెలంగాణ ప్రభుత్వం అమరావతి నుంచి వచ్చే ఎక్స్‌ప్రెస్ హైవేకు హైదరాబాద్ శివారులో ఏర్పాటుచేసే జంక్షన్ వద్ద డ్రైపోర్టు నిర్మించాలని భావిస్తోంది. ఈ డ్రైపోర్టు నుంచి మచిలీపట్నం నౌకాశ్రయం వరకు కొత్త రైలు మార్గం నిర్మించేలా కసరత్తు జరుగుతోంది. నౌకాశ్రయం తరహాలో డ్రైపోర్టులో కంటైనర్ యార్డులు, కార్గో నిర్వహణ వంటి కార్యకలాపాలు జరుగుతాయి. కొత్త ఎక్స్‌ప్రెస్ హైవేకి సమీపంలోనే డ్రైపోర్టు-మచిలీపట్నం నూతన రైలు మార్గం ఉండేలా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.ఈ ప్రతిపాదనలు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వాణిజ్యాన్ని, రవాణాను మెరుగుపరచడమే కాకుండా, పారిశ్రామిక అభివృద్ధికి కూడా దోహదపడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తే ఈ ప్రాజెక్టులు వేగవంతమయ్యే ఛాన్స్ ఉంది

# ఇందిరమ్మ క్యాంటీన్లు... అన్న క్యాంటిన్ తరహాలోనే ప్లాన్

హైదరాబాద్, జూలై 12,తెలంగాణలోని రేవంత్ సర్కార్.. ఇందిరమ్మ క్యాంటీన్లను తెచ్చేందుకు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ నగరం అంతటా ఇందిరమ్మ క్యాంటీన్లు తెరిచి.. వాటి ద్వారా పేద వారికి అతి తక్కువ ధరకే అనగా కేవలం 5 రూపాయలకు రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ప్రణాళికలు రెడీ చేస్తోంది. త్వరలోనే నగర వ్యాప్తంగా ఇందిరమ్మ క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుతం నగరవ్యాప్తంగా మధ్యాహ్నం వేళ రూ.5కే భోజనం పెడుతూ.. పేద వారి కడుపు నింపుతున్న అన్నపూర్ణ క్యాంటీన్లనే.. ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చనున్నారు. ఇకపై వీటిల్లో మధ్యాహ్న భోజనంతో పాటుగా ఉదయం పూట టిఫిన్ కూడా అత్యంత తక్కువ ధరకే అందించేందుకు రేవంత్ సర్కార్ ముందుకు వచ్చింది.దీనిలో భాగంగా ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా అందించబోయే టిఫిన్లకు సంబంధించి.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ) మెనూ సిద్ధం చేసింది. వీటిల్లో ఇడ్లీ, పూరీ, ఉప్మా, పొంగల్‌తో పాటుగా మిల్లెట్ టిఫిన్లు కూడా అందించనున్నారు. జీహెచ్ఎంసీ నిర్ణయం మేరకు.. ప్రజల నుంచి ఒక్కో టిఫిన్‌కు కేవలం రూ.5 మాత్రమే వసూలు చేయనుంది. జీహెచ్ఎంసీలో వడ్డించే టిఫిన్‌కు సాధారణంగా రూ.19 ఖర్చవుతుండగా.. జనాల నుంచి రూ.5.. మిగతా రూ.14 ఖర్చును ప్రభుత్వమే భరించేందుకు సిద్ధమవుతుంది.హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ రూపొందించిన టిఫిన్ మెనూను అమలు చేయనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మిల్లెట్ ఆహారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రోజుకో రకమైన అల్పాహారాన్ని.. అత్యంత తక్కువ ధరకే సామాన్యులకు అందించనున్నారు. ఈ మెనూలో భాగంగా 6 రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో రకం టిఫిన్ వడ్డించనున్నారు. మెనూలో ఉన్న టిఫిన్ లిస్ట్ రోజు వారిగా ఇలా ఉండబోతుంది.

1వ రోజు: మిల్లెట్ ఇడ్లీ (3), సాంబార్, చట్నీ/పొడి

2వ రోజు: మిల్లెట్ ఉప్మా, సాంబార్, మిక్స్ చట్నీ

3వ రోజు: పొంగల్, సాంబార్, చట్నీ

4వ రోజు: ఇడ్లీ (3), సాంబార్, చట్నీ

5వ రోజు: పొంగల్, సాంబార్, చట్నీ

6వ రోజు: పూరీ (3), ఆలూ కూర్మా

ఇందిరమ్మ క్యాంటీన్లలో వడ్డించే ప్రతి టిఫిన్‌కు సరిపోయేలా ఖచ్చితమైన గ్రాముల వారీగా పదార్థ పరిమాణాలూ నిర్ణయించారు. ఉదాహరణకి మిల్లెట్ ఇడ్లీ తీసుకుంటే.. ఒక్కో ఇడ్లీ 45 గ్రాములు, సాంబార్ 150 గ్రాములు, చట్నీ 15 గ్రాములుగా ఉండనుంది. ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం జీహెచ్ఎంసీ 139 ప్రాంతాల్లో కొత్త కంటైనర్లను ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం మొత్తం రూ.11.43 కోట్ల ఖర్చు చేయనున్నారు. ఈ క్యాంటీన్‌లలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పాటిస్తూ, పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యం. పేద, మధ్య తరగతి ప్రజల కోసం రూపొందించిన ఈ పథకం.. వారికి తక్కువ ధరకే ఆరోగ్యకరమైన అల్పాహారాన్ని అందించడంలో మైలురాయిగా నిలవనుంది అంటున్నారు అధికారులు.

# జమ్మికుంటలో వరుస దొంగతనాలు

కరీంనగర్ జమ్మికుంట పట్టణం లో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. పది రోజుల క్రితం ఇదే మున్సిపల్ పరిధిలోని సైదాబాద్ లో పట్టపగలే ఓ ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డ దొంగలు తాజాగా పట్టణం నడిబొడ్డున దానాల కాంప్లెక్స్ లోని బ్రాండ్ కల్యాణ్ జ్యూవెలర్స్ లో షట్టర్లు పగులగొట్టి ఏడు లక్షల విలువైన బంగారు , వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు దొంగలు. ఉదయం షట్టర్ తాళాలు పగులగొట్టి ఉన్న విషయాన్ని గమనించిన చుట్టు పక్కన వారు షాపు యజమానికి తెలుపగా షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయడం తో సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు విచారిస్తున్నారు. షాప్ లో ఉన్న సీసీ కెమెరాలు పని చేయపోవడం కొసమెరుపు.

# ఆదివారం..మద్యం , మాంసం బంద్

# సూర్యభగవానుడికి అంకితం అంటున్న గ్రామస్తులు

కరీంనగర్, జూలై 12, ఆదివారం అంటే చాలు.. కచ్చితంగా ఆరోజు ఇంట్లో ముక్క ఉండాల్సిందే. ఇక సండేను ఫన్ డేగా జరుపుకోవాలంటే ముక్కతోపాటు చుక్క కూడా కావాల్సిందే. అందుకే ఆదివారం వచ్చిందంటే చాలు.. పల్లె, పట్నం అని తేడా లేకుండా మాంసం, మద్యం లేకుండా పూట గడవదు అంటే అతిశయోక్తి ఏమీ కాదు. వారంలో ఎన్నిసార్లు మాంసం వండుకున్నా, మద్యం సేవించినా.. ఆదివారం రోజున మాత్రం తప్పనిసరిగా ఉండాల్సిందే.

మాంసం, మద్యం ప్రియులకు ఈ రెండు లేనిదే వారికి ఆదివారం పరిసమాప్తం కాదు అనేది ఒప్పుకోవాల్సిందే. ఇంట్లో కాకపోయినా.. బయటి నుంచైనా తెచ్చుకుని తినాల్సిందే, తాగాల్సిందే. ఇక వెజ్ ప్రియులు కూడా తమకు ఇష్టమైన వంటకాలను ఆదివారం రోజున చేసుకుని.. హ్యాపీగా ఉంటారు. మరీ ముఖ్యంగా ఆంధ్రాతో పోల్చితే.. ఇది తెలంగాణలో మరింత ఎక్కువగానే ఉంటుంది.

తెలంగాణ అంటేనే మటన్ ప్రియులు ఎక్కువగా ఉంటారు. ఊర్లల్లో అయితే ఆదివారం రోజున ఓ మేకను కోసి.. మాంసాన్ని పంచుకుని తింటారు. కానీ.. ఒక్క గ్రామం మాత్రం వీటన్నింటికీ దూరంగా ఉంటోంది.అది కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలం గర్షకుర్తి గ్రామం . అక్కడ అన్నీ సాధారణంగానే ఉన్నా.. ఆదివారం వచ్చిందంటే చాలు.. మిగిలిన గ్రామాల కంటే భిన్నంగా ఉంటుంది. ఎందుకంటే.. ఎక్కడైనా ఆదివారం వచ్చిందంటే.. పిల్లలకు స్కూళ్లు, కాలేజీలకు సెలవు ఉంటుంది. ఉద్యోగులు, బిజినెస్ చేసేవాళ్లు కూడా ఇళ్లల్లోనే ఉంటారు. చాలా కొద్దిమంది మాత్రమే.. తమ పనుల్లో ఉంటారు. మిగిలిన వారంతా ఆరోజు తమ పనులకు సెలవు పెట్టి ఇంట్లో ఉంటారు. ఇక ఆ రోజు.. మాంసం తెచ్చుకుని.. కుటుంబ సభ్యులు అంతా కలిసి భోజనం చేసి సంతోషంగా గడుపుతారు.

కానీ గర్షకుర్తి గ్రామంలో మాత్రం ఇలాంటివేవీ ఉండదు. ఆదివారం అంటే గర్షకుర్తి గ్రామ ప్రజలకు.. ఒక పవిత్రమైన రోజు. ఆరోజున గర్షకుర్తి గ్రామంలో ఎవరు కూడా మద్యం తాగడం గానీ, మాంసం తినడం లాంటివి గానీ చేయరు. ఆరోజున మాంసం, మద్యానికి దూరంగా ఉంటారు.అయితే ఇందుకు ఒక ప్రధాన కారణం ఉంది.

ప్రవచనకర్త భూపతి శ్రీనివాస్.. ఈ ఏడాది మార్చి 2వ తేదీ నుంచి గర్షకుర్తి గ్రామంలో మహాభారతం, రామాయణంపై ప్రవచనాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా అసలు మన పురాణాల్లో ఆదివారం రోజుకు ఉన్న ప్రాముఖ్యత, విశిష్ఠతను గర్షకుర్తి గ్రామ ప్రజలకు పూర్తిగా అర్థమయ్యేలా వివరించారు.

ఆదివారం అనేది.. ఆదిదేవుడు సూర్యభగవానుడి రోజు అని ఆరోజు మద్యం తాగరాదని.. మాంసం తినవద్దని వారికి బోధించారు. భూపతి శ్రీనివాస్ ప్రవచనాలతో.. గర్షకుర్తి గ్రామస్తులు సమావేశం ఏర్పాటు చేసుకుని.. ఒక గొప్ప మార్పుకు తెరలేపారు. ఇక నుంచి ఆదివారం రోజున గర్షకుర్తి గ్రామంలోని ఏ ఇంట్లో కూడా మద్యం సేవించడం గానీ, మాంసం వండటం, తినడం లాంటివి చేయకూడదని తీర్మానం చేసుకున్నారు.ఇక ఇదే విషయాన్ని గ్రామంలోని ప్రతీ ఇంటికీ వెళ్లి వివరించారు. ఇక ఆదివారం రోజున గ్రామస్తులు ఎవరూ.. మద్యం తాగడం, మాంసం తినడంపై నిషేధం విధిస్తున్నట్లుగా.. గ్రామంలోని కూడళ్లలో ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేశారు. దీంతో అప్పటినుంచి గర్షకుర్తి గ్రామంలో ఆదివారం వచ్చిందంటే చాలు.. చిన్నా, పెద్ద, ముసలి, ముతక అందరూ మాంసం, మద్యానికి దూరంగా ఉంటున్నారు. ఈ నియమాన్ని గ్రామస్తులంతా తప్పకుండా పాటించాలని.. గ్రామ పెద్దలు గట్టిగా హెచ్చరికలు చేశారు. అయితే ఈ విషయం తెలుసుకుని.. చుట్టుపక్కల గ్రామాలు కూడా.. ఈ దిశగా నిర్ణయం తీసుకోవాలని చర్చించుకుంటున్నట్లు.. గర్షకుర్తి గ్రామస్తులు వెల్లడించారు.

ఈ ఏడాది ఉగాది సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన పంచాంగం శ్రవణంలో పండితులు బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి.. ఆదివారం రోజున మాంసం, మద్యం ముట్టుకోకూడదని చెప్పారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆదివారం వచ్చిందని.. రాజు సూర్యుడు అయ్యాడని పేర్కొన్నారు. సూర్యుడు బాగుండాలంటే.. ఆదివారం రోజున తెలంగాణలో సుక్కా ముక్కా ముట్టుకోవద్దని సూచించారు. అలా చేస్తే రాజ్యం బ్రహ్మాండంగా ఉంటుందని తెలిపారు. ఆదివారం రోజున మాంసం, మద్యానికి దూరంగా ఉంటే అధికారులు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఆరోగ్యం, రాష్ట్రం బాగుంటుందని వెల్లడించారు. భగవంతుడు అనుగ్రహిస్తాడని.. ఇది శాస్త్రంలో చెప్పిన మాట అని వివరించారు. ఆదివారం రోజున మాంసాహారాలు మానేసి.. సూర్యుడిని పూజించే వారు అత్యంత శక్తివంతులు అవుతారని సంతోష్ కుమార్ శాస్త్రి తెలిపారు.

ఆదివారం రోజున మద్యం, మాంసం ముట్టకూడదని హిందూ సంప్రదాయంలో ఉంది. కేవలం ఆచారాల ప్రకారమే కాకుండా.. వీటికి మరిన్ని ఇతర కారణాలు కూడా ఉన్నాయి. ఆదివారం రోజున మాంసాహారం, మద్యం సేవించడం మంచిది కాదని ధర్మశాస్త్రాలు, పురాణాల్లో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఒక శ్లోకం కూడా ఉంది.మద్యం సేవించడం, మాంసం తినడం, స్త్రీతో సాంగత్యం, క్షవరం చేసుకోవడం, తలకు నూనె పెట్టుకోవడం వంటివి ఆదివారం నాడు చేసేవారు ఏడు జన్మల పాటు రోగులుగా, దరిద్రులుగా పుడతారు. అదేవిధంగా ఆదివారం రోజున వీటన్నింటికీ దూరం పెట్టిన వారికి వ్యాధులు, దుఃఖం, దరిద్రం ఉండవు. వారు సూర్యలోకాన్ని చేరుకుంటారుహిందూ ఆచారాల ప్రకారం.. ఆదివారం సూర్య భగవానుడికి అంకితం చేయబడింది. శక్తికి, ఆరోగ్యానికి, తేజస్సుకి ప్రతీకగా సూర్యుడిని హిందువులు కొలుస్తారు. ఆదివారం రోజున సూర్య నమస్కారాలు చేయడం, సూర్యుడిని పూజించడం వల్ల మంచి ఆరోగ్యం, శ్రేయస్సు కలుగుతాయని హిందువులు విశ్వసిస్తారు. గ్రహాలకు అధిపతి సూర్యుడు కాబట్టి.. ఆయన అనుగ్రహం పొందడానికి ఆదివారం రోజున కొన్ని నియమాలు పాటించడం మంచిదని చెబుతారు.మాంసాహారం తినడం వల్ల మనిషి శరీరంలో వేడి పెరుగుతుందని.. అయితే అది ఆరోగ్యానికి అంత మంచిది కాదని కొన్ని సంప్రదాయాల్లో పేర్కొన్నారు. సూర్యుని శక్తిని స్వీకరించే ఆదివారం రోజున శరీరాన్ని తేలికగా, స్వచ్ఛంగా ఉంచుకోవడం ఉత్తమమని విశ్వసిస్తారు. సాధారణంగా శాఖాహారంతో పోల్చితే.. మాంసాహారం జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది.

ఇక ఆదివారం రోజున పని లేకుండా.. విశ్రాంతి తీసుకోవాల్సిన రోజు కాబట్టి.. ఆ రోజున లైట్ ఫుడ్ తీసుకోవడం మంచిదని ఆయుర్వేదం కూడా చెబుతోందిజ్యోతిష్య శాస్త్రం ప్రకారం కూడా ఆదివారం చాలా పవిత్రమైన రోజు. ఈ ఆదివారం రోజున పవిత్రమైన ఆహారం తీసుకోవడం వల్ల శరీరం శుద్ధిగా ఉండటమే కాకుండా.. మానసిక ప్రశాంతత కూడా లభిస్తుంది. మద్యం, మాంసం వంటివి మనుషుల మనసును ప్రభావితం చేసి.. అశాంతికి దారితీస్తాయని భావిస్తారుభారతదేశాన్ని బ్రిటీష్ పాలకులు 200 ఏళ్ల పాటు పాలించిన సంగతి తెలిసిందే. బ్రిటీషర్లు ప్రవేశపెట్టిన కొన్ని ఆచారాలు ఇప్పటికీ మన దేశంలో కొనసాగుతూనే ఉన్నాయి. బ్రిటీషర్ల కాలంలో ఆదివారం సెలవు దినం కావడంతో అదే ఇప్పటికీ కొనసాగుతోంది. ఉద్యోగ సంస్కృతి పెరిగాక ఆదివారం రోజు మాంసం తెచ్చుకొని తినే అలవాటు మరింత పెరిగింది. అయితే బ్రిటిషర్ల పాలనకు ముందు మన దేశంలో పరిస్థితి ఇలా ఉండేది కాదని చెప్పొచ్చు.ఆదివారం రోజున మద్యం, మాంసానికి దూరంగా ఉండేది ఒక్క గర్షకుర్తి గ్రామమే కాదు.. మరి కొన్ని గ్రామాలు కూడా ఉన్నాయి. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోనూ ఆదివారం రోజున మాంసంతోపాటు మద్యం దుకాణాలు కూడా బంద్ చేస్తారు. ఆదిలాబాద్ జిల్లాలోని రాంపూర్ గ్రామంలోనూ ఆదివారం రోజున నో ఆల్కహాల్, నో నాన్ వెజిటేరియన్ డేగా పాటిస్తారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లా ఎస్. కొత్తూరు గ్రామంలో వందల ఏళ్లుగా ఆదివారం రోజున మద్యం, మాంసం ముట్టుకోరు. ఆదివారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రీతికరమైన రోజుగా ఆ గ్రామ ప్రజలు భావిస్తారు. అదే విధంగా అనంతపురం జిల్లాలోని అడిగుప్ప గ్రామంలో 500 ఏళ్లుగా ఈ నియమాన్ని పాటిస్తున్నారు. దేవుడి దయ వల్ల తమ గ్రామం రక్షించబడిందని.. అందుకు కృతజ్ఞతగా ఆదివారం రోజున మాంసం, మద్యం సేవించడం మానేసినట్లు స్థానికులు చరిత్ర గురించి వివరిస్తున్నారు. నంద్యాల జిల్లాలోని పాణ్యం మండలం కొత్తూరు గ్రామంలోనూ ఆదివారం పూట మటన్, చికెన్ దుకాణాలు మూసి ఉంచుతారు. ఆదివారం రోజును అక్కడ వెజిటేరియన్ డేగా భావిస్తారు.

## విశ్వనగరం అంటే హైటెక్ సిటీ మాత్రమే కాదు..

## అడ్డగుట్టలను కూడా పట్టించుకోవాలి

**పాలకులు సంకుచితంగా ఉండవద్దు**

**నాకు క్లబ్బుకు పోయే అలవాటు లేదు ప్రజల చుట్టూ తిరగడమే నా అలవాటు**

**మౌత్ పబ్లిసిటీ అన్నింటికంటే గొప్పది.. నేను మనిషిని నమ్ముకున్న వాడిని**

**ఈటల రాజేందర్**



హైదరాబాద్ ఎంపి ఈటల రాజేందర్ శనివారం ఉదయం నాగోల్ రాక్ టౌన్ పార్క్ లో మార్నింగ్ వాకర్స్ తో కలిసి నడిచారు. ఈటల మాట్లాడుతూ ఎన్నికల ముందు వచ్చి ఉపన్యాసాలు ఇచ్చాను. ఇప్పుడు మాటలు కాదు చేతల సమయం. ప్రజా సమస్యల పరిష్కారంలో "నాట్ పాసిబుల్" అనేది నా డిక్షనరీలో ఉండదు. కళ్ళ ముందు కనిపిస్తున్న సమస్యను తీర్చడానికి నిబంధనలు, జీవోలు అడ్డు రాకూడదు.. ఆ జీవోలు ఇచ్చేది మనమే. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేలాడుతున్న కరెంటు తీగలు మార్చమంటే రూల్స్ పేరుతో చేయలేదు. కానీ ఆర్థిక మంత్రి కాగానే కరీంనగర్ జిల్లాలో ఉన్న కరెంటు తీగల లైన్లను ఒక్క సంతకంతో మార్పించగలిగానని అన్నారు.

ఎప్పుడు ఏ పాత్ర నిర్వహించాలో ఆ పాత్ర సమర్థవంతంగా నిర్వహించగలిగిన వాడే నిజమైన రాజకీయ నాయకుడు. అప్పుడు మంత్రిని సమస్యలు పరిష్కరించాను.. ఇప్పుడు ప్రతిపక్ష ఎంపీని సమస్యల కోసం కొట్లాడుతున్నాను. అందుకే అవసరమైన ధర్నాకు సైతం కూర్చుంటున్ననని అన్నారు.



పాలకులు కొన్ని సమయాల్లో ప్రజల మీద ప్రేమతో కంటే వారి ఓటు మీద ప్రేమతో పనులు చేస్తుంటారు. అందులో భాగమే 118 జీఓ. మునుగోడు ఎన్నికల కుట్రలో భాగం ఈ జీవో. విశ్వనగరం అంటే హైటెక్ సిటీ మాత్రమే కాదు.. అడ్డగుట్టలను కూడా పట్టించుకోవాలి. స్లమ్స్ సమస్యలు కూడా పరిష్కారం చేయాలి. మౌత్ పబ్లిసిటీ అన్నింటికంటే గొప్పది.. నేను మనిషిని నమ్ముకున్న వాడిని. ఫ్లెక్సీలు మీద ఉన్న ఫోటోలు, గోడల మీద ఉన్న రాతలు పోతుండవచ్చు. కానీ ప్రజల గుండెల్లో ఉన్న ఫోటో శాశ్వతం. పనే గీటురాయి. ప్రజలు కులాన్ని మతాన్ని చూడరు. మానవత్వాన్ని చూస్తారు. హైడ్రాకు నేను వ్యతిరేకం కాదు.. సమాజం పురోగమనంలో ఉండాలని కోరుకునేవాడిని. కానీ పేదల ఇల్లు కూల్చడానికి వ్యతిరేకం. అనుమతి ఇచ్చిన మీరే ఇల్లీగల్ అంటే ఎలా ? ప్రజల సమస్యలు అర్థం చేసుకొని పరిష్కరించగలిగిన వాడే లీడర్ మాటలు చెప్పి పోయేవాడు కాదు. ఎల్బీనగర్లో పోలైన ఓట్లలో 60 శాతం ఓట్లు నాకు వేశారు. అందుకే నేను కాదు నా పని మాట్లాడుతుంది. నేను పైసలు, మద్యం నమ్ముకున్న వాడిని కాదు.. ప్రజలను నమ్ముకున్న వాన్ని. పార్లమెంట్లో అత్యధిక ప్రశ్నలు అడిగింది నేను, గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు పోతున్న రైతుల గురించి మాట్లాడాను. అధికారపక్షంలో ఉండి కూడా ప్రశ్నలు అడుగుతున్నాను అని స్పీకర్ నాకు చప్పట్లు కొట్టించారు. మీ ఎంపీ ఎవరు అంటే ఈటల రాజేందర్ అని గర్వంగా చెప్పుకునేలా నా పని విధానం ఉంటుందని మాట ఇస్తున్నాను. నాకు క్లబ్బుకు పోయే అలవాటు లేదు, ప్రజల చుట్టూ తిరగడమే నా అలవాటని అన్నారు.

## యాద్రాద్రి థర్మల్ ప్లాంట్ పనులను పరిశీలించిన ఉన్నతాధికారులు

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులను రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్ జెన్ కో సిఎండి డాక్టర్ ఎస్ హరీష్ లు పరిశీలించారు. పవర్ ప్లాంట్ లోని పలు విభాగాలను సందర్శించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వన మహోత్సవంలో భాగంగా ప్లాంట్ ఆవరణలో మొక్కలు నాటి. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం జరిపారు. ముఖ్యమైన పనులపై అధికారులు దృష్టి సారించి యుద్ధ ప్రతిపాదికన పూర్తిచేయాలని మొత్తం మీద వచ్చే సంవత్సరం జనవరి నాటికి ఐదవ యూనిట్ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు

## అరుణాచలంలో హత్యకు గురైన

## మోత్కూరు యువకుడు



యాదాద్రి అరుణాచలంలో దైవ దర్శనానికి వెళ్లి అక్కడ దొంగల చేతిలో హతమైన సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరులో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పట్టణం లోని ఇందిరా నగర్ కు చెందిన చిప్పలపల్లి రవీందర్ ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గా అసెంబ్లీ ప్రాంగణం లో విధులు నిర్వహిస్తూ హైదరాబాద్ లో ఉంటున్నాడు.అతని కుమారుడు విద్యాసాగర్ (28) మెడికల్ రిప్రజెంటేటివ్ గా పనిచేస్తూ కంపెనీ క్వార్టర్స్ లో ఉంటున్నాడు. విద్యాసాగర్ గతం లో రెండు సార్లు స్నేహితులతో కలిసి అరుణాచలం వెళ్లి వచ్చాడు. ఈ సారి కూడా వెల్దామంటే స్నేహితులు రామని చెప్పడంతో అతడు ఒక్కడే వెళ్లాలని నిర్ణయించుకున్నాడు.

ఈ నెల 4న మోత్కూరు వచ్చి తాతను చూసి వెళ్లాడు. ఈ నెల 6న బయలుదేరి వెళ్లి 7న అరుణాచలం చేరుకున్నాడు. పగలు గిరిప్రదక్షణ చేస్తే ఎండకు కాళ్లు కాలుతాయని ఈ నెల 8న రాత్రి గిరిప్రదక్షణ చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు అతడిపై దాడి చేసి గొంతు కోశారని, రాత్రంతా కొన ఊపిరితో కొట్టుకుంటూ రోడ్డుపైనే పడి ఉన్నాడని, 9న ఉదయం అక్కడి పోలీసులు చూసి ఆస్పత్రికి తరలించారని చెబుతున్నారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో 9న వారు వెళ్లే సరికి విద్యాసాగర్ ఆస్పపత్రిలో మృతి చెంది ఉన్నాడు. ఈ నెల 10న పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం పోలీసులు భౌతికకాయాన్ని తలిదండ్రులకు అప్పగించగా స్వగ్రామానికి తీసుకవచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

రవీందర్ కు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉండగా ఇద్దరు కుమార్తెల వివాహాలు జరిగాయి. కుమారుడు కూడా ప్రయోజకుడై ఉద్యోగం చేస్తుండటంతో త్వరలోనే వివాహం చేయాలనుకున్నారు. ఇంతలోనే దొంగల చేతిలో మృతి చెందడంతో తల్లిదండ్రులు, తోబుట్టువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విద్యాసాగర్ మృతితో ఇందిరానగర్ కాలనీలో విషాదఛాయలు అములుకున్నాయి.

## తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశంలో

## పాల్గోన్న మంత్రి వివేక్ వెంకటస్వామి




హైదరాబాద్ శనివారం నాడు హైదరాబాద్లోని లక్డికపుల్ లోని వాసవి క్లబ్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మాల సంఘాల ప్రముఖులు, రాష్ట్రస్థాయి నేతలు, విద్యార్థి, యువజన ప్రతినిధులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోంది. మాల సంఘాలు సుదీర్ఘకాలంగా సాధికారత కోసం పోరాడుతున్నాయి. ప్రభుత్వ విధానాలు అందరికీ సమానంగా ప్రయోజనం కలిగించేలా ఉండాలని కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే మాల మహానాడు ద్వారా వచ్చిన ప్రతిపాదనలు, సమస్యలు పై స్వయంగా సమీక్షిస్తానని మంత్రి అన్నారు.

# అనురాగ్ యూనివర్సిటీలో సెంట్రింగ్ డబ్బా కూలి నలుగురికి తీవ్ర గాయాలు ,ఇద్దరి పరిస్థితి విషమం





మేడ్చల్ పోచారం పోలీస్ స్టేషన్ పరిధి వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో స్లాబ్ కూలి నలుగురు కూలీలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. వారందరూ ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నారు. జనగాం ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి కి చెందిన అనురాగ్ యూనివర్సిటీ లో ఎఫ్ టి ఎల్ లో నూతనంగా నిర్మాణాలు చేపడుతున్నారని గతంలో పలువురు ఫిర్యాదు చేశారు. శనివారం జరిగిన ఘటనతో మీడియాను లోనికి యూనివర్సిటీ సిబ్బంది అనుమతించలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 31 బస్టాప్ లో ప్రయాణికులను పరుగులు పెట్టించిన ఆర్టీసీ బస్సు

సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలోని 31 బస్ స్టాప్ లో ఆర్టీసీ బస్సు ప్రయాణికులను పరుగులు పెట్టింది. బస్సులో డ్రైవర్ లేకుండా బస్సు వెళ్ళడంతో పాదచారులు,వాహనదారులు అవాక్కైయారు. బస్సు నుంచి దూరంగా వెళ్ళిపోవడానికి పాదచారులు పరుగులు పెట్టారు. రెండు వాహనలు డీ కోట్టి ,షాపు షట్టర్ ను డీకోట్టి బస్సు నిలిచిపోయింది..హ్యాండ్ బ్రెక్ వెయకుండా డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్ స్టాప్ లో వదిలి వెళ్ళడంతో ఘటన జరిగింది. బస్సు డీకోట్టడంతో ఇద్దరికి గాయలు,ఓక వాహనం ధ్వంసం అయ్యాయి. రాత్రి సమయంలో ఘటన జరిగింది.

## పశ్చిమ నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డా.స్వామి

విశాఖపట్నం విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి శనివారం నాడు విశాఖా పశ్చిమ నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గణబాబుతో కలసి ఇంటింటికి వెళ్లి ఏడాది కూటమి పాలన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. ఏ ఎన్నిక జరిగినా విశాఖ నగర ప్రజలెప్పుడు టీడీపీ వైపే వుంటారు. గత 5 ఏళ్లలో జరగని అభివృద్ధి, సంక్షేమం ఏడాదిలోనే చేశాం. పించన్లు పెంచాం, ఇంట్లో ఎంత మంది ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం. త్వరలో ఉచిత బస్సు,అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి ఇచ్చాం. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.

## అమలాపురం గ్రామంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటన ఘనంగా స్వాగతం పలికిన అమలాపురం గ్రామస్తులు

అనకాపల్లి హోం మంత్రి వంగలపూడి అనిత శనివారం నాడు నక్కపల్లి మండలం అమలాపురం గ్రామంలో? పర్యటించారు. మంత్రికి మహిళలు అడుగడుగున హారతులతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో కనకమహాలక్ష్మి అమ్మవారిని మంత్రి దర్శించుకున్నారు. అమలాపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్ళి ఏడాడి కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.

ఆర్ అండ్ బి (10 లక్షల నిధులతో) కల్వర్టుకు శంకుస్థాపన చేసారు. గ్రామస్తులతో ముఖా-ముఖీలో పాల్గొన్నారు. ప్రజల యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారు. నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు. గత ప్రభుత్వంలో ఫించను 1000 రూపాయలు పెంచడానికి ఐదు సంవత్సరాలు సమయం పెట్టింది. ఇప్పుడు ఎన్డియే ప్రభుత్వంలో ఒకసారే 1000 రూపాయలు పెంచాము ఎంతమంది పిల్లలు ఉన్నా,తల్లికి వందనం ఇచ్చాం. ఇప్పటికే రెండు గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. అమలాపురం గ్రామంలో రోడ్లు,డ్రైనేజీలు మేము వేసినవేనని అన్నారు.

గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోండి. ఇల్లు లేని వారికి 3 సెంట్లు స్థలం ఇచ్చి,ఇల్లు కట్టిస్తాం. రైతులు అందరికి న్యాయం చేస్తాం. ఎలాంటి అపోలు వద్దు. అమలాపురం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య



హైదరాబాద్ బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయం సమర్ధిస్తూ 30 బిసి సంఘాలు ముఖ్యమంత్రిని అభినందించారు. ముఖ్యమంత్రితో బీసీ సంఘాలు దాదాపు గంటన్నర సేపు చర్చలు జరిపారు భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చలు విస్తృతంగా జరిపారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ. ఎవరైనా కేసులు వెయ్యకుండా ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తగా హైకోర్టులో సుప్రీంకోర్టులో కెవిఎట్, వేయాలని కోరారు అలాగే బీసీ సంఘాలు కూడా జాగ్రత్తలు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. బీసీల రిజర్వేషన్ కేసు గెలవడానికి బలమైన అవకాశాలు ఉన్నాయ.చట్టపరమైన న్యాయపరమైన రాజ్యాంగపరంగా బలమైన ఆధారాలు ఉన్నాయని అన్నారు. అసెంబ్లీలో బీసీలు బిల్లు పాస్ అయింది జనాభా లెక్కలు ఉన్నాయి రాజ్యాంగంలోని 263 డి6 ప్రకారం రాజ్యాంగం రాష్ట్రాలకు బీసీ రిజర్వేషన్ పెంచే అధికారం ఇచ్చింది అలాగే సుప్రీంకోర్టులు అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టిన సందర్భంగా 50% సీలింగ్ లు తొలగించింది ఈ ఆధారాలతో కేసు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, గుజ్జ సత్యం, నీలం వెంకటేష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు, జి అంజి, అనంతయ్య, రాజేందర్, యాస్.రవికుమార్ యాదవ్, ప్రభువు గౌడ్, లింగయ్య యాదవ్, భాస్కర్, ప్రజాపతి,అశోక్ ఆశీస్సుగౌడ్, స్వామి గౌడ్, శివకుమార్ అర్జున్ సింగ్, రాములు భాస్కర్, నిఖిల్ పటేల్, కౌశిక్ శివ, బలరాం,తదితరులు పాల్గొన్నారు.

## కాకునూరులో పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలం కాకునూర్ గ్రామంలో గృహలక్ష్మి పథకాన్ని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మహిళల తో కలిసి కార్డు లను ఢిల్లీ లోని సోనియా గాంధీ అడ్రెస్ కి పోస్ట్ చేసారు అనంతరం కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక అసమర్థత పాలన కొనసాగుతుందని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు 18 నెలలు గడిచిన అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల కోట్ల అప్పు చేసిందని అయినా ప్రజలకు సరైన సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో తక్కువ ఢిల్లీలో ఎక్కువ ఉంటారని ఎద్దేవా చేశారు, ఫ్రీ బస్ పేరుతో గ్రామాలకు వచ్చే బస్సుల సంఖ్యను తగ్గించడంతో మహిళలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు, రానున్న సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ కి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు సూచించారు, బీసీ లకు ఎన్నికలలో 42% రిజర్వేషన్ కల్పిస్తూ క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవడం ముమ్మాటికీ తెలంగాణ జాగృతి విజయమే అని కవిత అన్నారు.

## ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పై ప్రాథమిక నివేదిక విడుదల
## పక్షి ఢీ కొనలేదు.. కుట్ర కోణం లేదు.. ప్రాథమిక నివేదికలో వెల్లడి



న్యూ డిల్లీ జూలై 12 అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసిన విషయం తెలిసిందే. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది.ఈ ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కూడా కన్పించలేదని నివేదికలో తెలిపింది. 'విమానం ప్రయాణించిన మార్గానికి సమీపంలో పక్షులు ఎగరలేదు. పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు కూడా గుర్తించలేదు. వాతావరణ సంబంధిత సమస్యలు కూడా లేవు. ఆకాశం కూడా క్లియర్‌గా ఉంది. విజిబిలిటీ బాగుంది. గాలి స్వల్పంగా వీస్తోంది' అని తెలిపింది. అంతేకాదు, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. విమానంపై దాడి జరిగినట్లు చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది.కాగా, జూన్ 12న మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 270 మంది మరణించారు. దుర్ఘటన జరిగి శనివారానికి సరిగ్గా నెల రోజులైంది. దీంతో ఇవాళ తెల్లవారుజామున ఈ ప్రమాద ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడించింది. ఈలోపే విమానం కూలిపోయిందని పేర్కొం

## వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న సినీ హీరో సంపూర్ణేష్ బాబు.



బ్రహ్మంగారిమఠం భూత భవిష్యత్తు వర్ధమాన కాలజ్ఞానం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని సినిమా హీరో సంపూర్ణేష్ బాబు శనివారం దర్శించుకున్నారు. బ్రహ్మంగారిమఠం వచ్చిన ఆయన స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి రాగా దేవాలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,మేనేజర్ ఈశ్వరయ్య చారి లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం చేపించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు బ్రహ్మంగారి పుస్తకాలతో పాటు బ్రహ్మంగారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం దివంగత పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి ప్రథమ పుత్రుడు వెంకటాద్రి స్వామిని మఠాధిపతి నివాసంలో కలిశారు .ఈ సందర్భంగా సినిమా హీరో సంపూర్ణేష్ బాబుకు బ్రహ్మంగారి చరిత్ర గూర్చి ఆయన వివరించారు. ఆ తర్వాత దృశ్యాలతో సన్మానించి స్వామి వారి పుస్తకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బందితోపాటు సినిమా హీరోతోపాటు వచ్చిన సినీ నటులు తదితరులు పాల్గొన్నారు. సంపూర్ణేష్ బాబును చూడటానికి స్థానికంగా ఉన్న ప్రజలు భక్తులు ఎగ బడ్డారు

## వైయస్సార్ సిపీ నేత ఇరగం రెడ్డి రామకృష్ణారెడ్డిని పరామర్శించిన రెడ్యనీ సోదరులు.



బ్రహ్మంగారిమఠం దువ్వూరు మండలం, చిన్నశింగన పల్లెగ్రామానికి చెందిన వైయస్సార్ సిపీ దువ్వూరు మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి సోదరుడు వైయస్సార్ సిపి నేత ఇరగంరెడ్డి రామకృష్ణారెడ్డి కర్నూలులోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకొని తన స్వగ్రామం ఐన చిన్న శింగనపల్లెలోని వారి స్వగృహానికి రావడం తెలుసుకున్నవైయస్సార్ సిపి నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యనీ వెంకటసుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి నేత,కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యనీ చంద్రశేఖర్ రెడ్డిలు శనివారం ఇరగం రెడ్డి రామకృష్ణారెడ్డిని పరామర్శించి,జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. రామకృష్ణారెడ్డి త్వరిత గతిన కోలుకోవాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు రెడ్యనీ సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి, దువ్వూరు సింగల్ విండో మాజీ అధ్యక్షుడు తుమ్మల మస్తాన్ రెడ్డి,వైసీపీ నేతలు నారుపల్లె సుబ్బారెడ్డి, అమ్మిరెడ్డి నాగేంద్ర కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# శ్రీశైలంలో గస్తీ తిరుగుటకు పోలీస్ సిబ్బందికి రెండు మోటార్ సైకిల్

శ్రీశైలం జులై 12 ప్రముఖ పుణ్యక్షేత్ర శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు శ్రీశైలం ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మరియు శ్రీశైలం దేవాలయం పరిసరాలలో పోలీస్ సిబ్బంది రాత్రి, పగలు గస్తీ తిరగుటకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా రెండు కొత్త మోటార్ సైకిల్స్ ను శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు పంపించారు.

# కరెంటు ట్రాన్స్ఫార్మర్ లలోని కాపర్ వైర్ దొంగలించిన అంతర్ రాష్ట్ర నేరస్తులు అరెస్టు




గజ్వేల్ కరెంటు ట్రాన్స్ఫార్మర్ లలోని కాపర్ వైర్ దొంగలించిన అంతర్ రాష్ట్ర నేరస్తులని పోలీసులు అరెస్టు చేసారు.

సిద్దిపేట జిల్లా పోలీసు కమిషనర్ డా అనురాధ మాట్లాడుతూ గత మే నెలో కొండపాక మండల కేంద్రంలో ఉన్న కరెంటు ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ దొంగలించి రైతులను బాగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏఈ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించామని అన్నారు. సిద్దిపేట జిల్లాలో మరికొన్ని గ్రామాలలో కూడా కరెంటు ట్రాన్స్ఫార్మర్లు పగలగొట్టి కాపర్ వైర్ దొంగలించిన నేరస్తులను పట్టుకోవాలని ఉద్దేశంతో గజ్వేల్ ఎసిపి నరసింహులు ఆధ్వర్యంలో తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, బేగంపేట ఎస్ఐ మైపాల్ రెడ్డి, సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, రమణ, కానిస్టేబుళ్లు రమేష్, శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, నరేష్, తిరుపతి, సతీష్, మజీద్, రత్నాకర్, చంద్రం, స్వప్న, వనిత, ఐటీ కోర్ సిబ్బంది శ్రీకాంత్, రమేష్ సిబ్బందితో కలిసి స్పెషల్ టీమ్స్ ను ఏర్పాటు చేశామన్నారు. నిందితులు మహమ్మద్ అజారుద్దీన్ రాజస్థాన్ రాష్ట్రానికి చెందినవాడు. నాలుగు సంవత్సరాల క్రితం ట్రాన్స్ఫారం కరెంటు ట్రాన్స్ఫారం పగలగొట్టి కాపర్ వైర్ దొంగదించిన కేసులో శామీర్ పేట పోలీసులు అరెస్టు చేసారు. మహమ్మద్ షాకీర్ లను అరెస్టు చేసి జ్యుడిషియల్ డిమాండ్ కు పంపించడం జరిగింది. తెలీమ్ ఖాన్, సలీమ్ అలియాస్ సోహెల్, అక్రమ్ అను పరారీలో వున్నారని ఆమె వెల్లడించారు.

## నా స్వంత ఇంటి కన్నా ఎక్కువ శ్రద్ద చూపి పేదింటి కల నెరవేర్చినమాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట దేశం లోనే ఆదర్శం సిద్దిపేట కెసిఆర్ నగర్ప్రతి ఇంటి ముందు పరిశుభ్రత పచ్చధనంగా ఉంచుకోవాలి. బంగారు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు మన అందరి పై ఉండాలి. సిద్దిపేట కెసిఆర్ నగర్ రెండు పడకల గదుల వద్ద బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. బంగారు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు మన అందరి పై ఉండాలని, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూం ఇల్ల వద్ద బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సిద్దిపేట డబుల్ బెడ్ రూం ఇళ్లు దేశానికే ఆదర్శమని, నా స్వంత ఇల్లు కట్టుకుంటే ఎంత శ్రద్ద తో కట్టిస్తానొ అలానే కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూం ఇల్ల నిర్మాణం కు అంతే శ్రద్ద తో ఉన్నానని, దాదాపు 100కు పైగా ఇక్కడి వచ్చి ప్రతి ఇళ్లు ఎలా ఉండాలో చెప్పి పేదింటి కల నెరవేర్చన్నారు. సకల హంగులతో నిర్మాణం చేపట్టపని చెప్పారు ప్రతి ఇంటికి పండ్ల మొక్కలు ఇచ్చామని. ప్రతి ఇంటి ముందు చెత్త ఉండొద్దని, ప్లాస్టిక్ వాడొద్దని సూచించారు.. బంగారు మైసమ్మ బోనాల ఘనంగా అద్భుతం గా నిర్వహించారని నిర్వహకులను అభినందించారు.

## తుంగతుర్తిలో అడుగుపెట్టే అర్హత రేవంత్ రెడ్డికి లేదు
## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 14న తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉండటంతో ఆయనపై ఘాటు విమర్శలు చేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖబర్దార్.... రేవంత్ రెడ్డి ముందు గోదావరి కాళేశ్వరం జలాలు ఇచ్చి తుంగతుర్తిలో అడుగు పెట్టు, ఏ ముఖం పెట్టుకొని వస్తున్నావని ప్రశ్నించారు.

నీళ్లు లేక తుంగతుర్తి రైతులు విలపిస్తున్నారు, రైతుల గోడు కనబడటం లేదా! తుంగతుర్తి చైతన్యవంతమైన గడ్డ నీకు గుణపాఠం చెప్తారు అసలు తుంగతుర్తిలో అడుగుపెట్టే అర్హత రేవంత్ రెడ్డికి లేదు ఎన్నికల ప్రచారంలో తుంగతుర్తి కి వచ్చి ఫేక్ బాండ్లు ఇచ్చి హామీలు ఇచ్చి అందర్నీ పచ్చి మోసం చేశాడు.

ముందు వాటికి సమాధానం చెప్పు ఇక్కడ స్థానిక ఎమ్మెల్యేకు సోయలేదు. తుంగతుర్తి లో అడుగడుగున అవినీతి రౌడీ రాజ్యం నడుస్తుంది. నియోజకవర్గం 1200 కోట్లతో అభివృద్ధి చేసిన అని గప్పాలు కొడుతుండు దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయి.. మిస్టర్ సామెల్!

తుంగతుర్తిలో నేను తెచ్చిన నిధులకు పనులకు కొబ్బరికాయలు కొడుతూ, పబ్బం గడుపుతున్నాడు. ఈ అసమర్ధ నాయకులతో తెలంగాణ ఆగం అయిందని ఆయన ఘాటు విమర్శలు చేశారు.

# మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటుకై స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ వినతి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర దేవస్థానానికి తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ సిహెచ్. పంచాక్షరి వచ్చిన సందర్భంగా వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కలిసి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటుకై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన పంచాక్షరి తప్పకుండా వేములవాడలో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటుకై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మర్యాదపూర్వకముగా కలిసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండా రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బొజ్జ నరేష్

# ఎమ్మెల్యే ను కలిసిన మైదుకూరు ఆకార పరపతి సంఘం అధ్యక్షుడు పాశం మారుతి



మైదుకూరు సిండికేట్ రైతు సేవ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు పాశం మారుతి శనివారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం మైదుకూరు సిండికేట్ రైతు సేవా సహకార పరపతి సంఘం చైర్మన్ గా తనను నియమించడం పట్ల సహకారం అందించిన మా ప్రియతమ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు ఇక్కడికి వచ్చామని చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ను శాలువాతో, బొకేతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాశం మారుతి కుమార్ మాట్లాడుతూ మా ప్రియతమ నేత పుట్టా సుధాకర్ యాదవ్ గారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. అంతేకాకుండా తన ప్రాణం ఉన్నంతవరకు తాను తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని ఈ సందర్భంగా ఆయన శపథం చేశారు. అదేవిధంగా మైదుకూరు సిండికేట్ రైతు సేవా సహకార సంఘం పరిధిలో ఉన్న ఈ ప్రాంత రైతులందరికీ మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఆయన సందర్భంగా పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఉండే రైతులకు మా బ్యాంకు ద్వారా ఎప్పుడు ఏమి కావాలన్నా నన్ను సంప్రదించాలని తక్షణమే మీ పనులన్నింటినీ చేయిస్తానని ఆయన పేర్కొన్నారు. రైతుల కోసం, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఏపీ రవీంద్ర రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు ఘనపాల జగన్ మైదుకూరు పట్టణ అధ్యక్షులు దాసరి బాబు టిడిపి నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎర్రగుడి గ్రామానికి ఎమ్మెల్యే శ్యాంబాబు రాక

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి హాజరుకానున్న ఎమ్మెల్యే.
### రాంపల్లి గ్రామంలో నిర్వహించు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం 20 కి వాయిదా.
### మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి

తుగ్గలి మండల పరిధిలోని గల ఎర్రగుడి గ్రామానికి ఆదివారం రోజు సాయంత్రం నాలుగు గంటలకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట రాముడు చౌదరిలు తెలియజేశారు. శనివారం రోజున విలేకరుల సమావేశంలో వారుమాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని,ఏడాది పాలనలలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించడం ద్వారా మండల వ్యాప్తంగా గ్రామాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు విశేష స్పందన వస్తుందని వారు తెలియజేశారు. రాంపల్లి గ్రామం నందు ఆదివారం రోజు జరగవలసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఈనెల 20వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని, ఆదివారం రోజున గుత్తి ఎర్రగుడి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఆదివారం సాయంత్రం నిర్వహించు ఈ కార్యక్రమానికి పత్తికొండ శాసనసభ్యులు హాజరవుతారని,కావున మండల పరిధిలోని గల తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యక్ష ఉపాధ్యక్షులు తిరుపాల్ నాయుడు,వెంకట్రాముడు చౌదరిలు పిలుపునిచ్చారు

## సెల్ఫీ పేరుతో భర్తను నదిలోకి తోసేసిన భార్య..

రాయచూర్ సెల్ఫీ దిగుదామని నమ్మించి భర్తను భార్య నదిలోకి తోసేసిన ఘటన కర్ణాటక-తెలంగాణ సరిహద్దులో జరిగింది. రాయచూర్ జిల్లాకు చెందిన తాతప్పను అతడి భార్య కృష్ణానది వద్దకు తీసుకెళ్లింది. సెల్ఫీ దిగుతామని చెప్పి ఒక్కసారిగా నదిలోకి తోసేసింది. అతడు కొంతదూరం కొట్టుకుపోయి బండరాళ్ల వద్ద ఆగాడు. స్థానికులు గమనించి తాడుతో బయటకు లాగారు. అయితే భర్తే ప్రమాదవశాత్తు నదిలో పడిపోయాడని భార్య చెబుతుండటం గమనార్హం..!!

## ఇరవై రెండు మంది మావోయిస్టుల లొంగుబాటు

నారాయణపూర్పోలీసులకు 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఛత్తీస్ గఢ్ నారాయణపూర్ జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో 8 మంది మహిళలు వున్నారు. లొంగిపోయిన మావోలపై రూ. 37 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# కుర్చీ పొందడం అంత సులభం కాదు.. అవకాశం వచ్చినప్పుడే కూర్చోవాలి

బెంగళూర్ జూలై 12 కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. కుర్చీ పొందడం అంత సులభం కాదన్నారు అవకాశం వచ్చినప్పుడే ఆ కుర్చీ లో కూర్చోవాలని వ్యాఖ్యానించారు. శుక్రవారం బెంగళూరు న్యాయవాదుల సంఘం నిర్వహించిన కెంపెగౌడ జయంతి వేడుకల్లో పాల్గొన్న డీకే ఈ సందర్భంగా మాట్లాడారు. 'ఖాళీ కుర్చీలు అందుబాటులో ఉన్నప్పటికీ అందులో కూర్చోని చాలా మంది న్యాయవాదులను నేను ఇక్కడ చూస్తున్నాను. కానీ, మేమందరం మాత్రం ఓ కుర్చీ కోసం తీవ్ర పోరాటాలు చేస్తుంటాం. కుర్చీ పొందడం అంత సులభం కాదు. మీరు అవకాశం వచ్చినప్పుడే ఆ సీట్లో కూర్చోవాలి.. వచ్చిన అవకాశాన్ని వదులుకోకూడదు. మీలో చాలా మంది త్యాగపూరితంగా ఉన్నట్లు అనిపిస్తోంది. మీకు అవకాశం వచ్చినప్పుడే ఉపయోగించుకోండి' అంటూ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆయన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. కర్ణాటకలో ముఖ్యమంత్రి ని కాంగ్రెస్ అధిష్ఠానం మారుస్తుందని, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను సీఎంను చేస్తారంటూ విస్తృతంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. కర్ణాటకలో నాయకత్వ మార్పు ఉండదని, తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని స్వయంగా సీఎం సిద్ధరామయ్య స్పష్టం చేసినప్పటికీ దీనిపై చర్చ మాత్రం ఆగడం లేదు. రాష్ట్రంలో ఐదేండ్ల పాటు పూర్తికాలం తానే ముఖ్యమంత్రిగా ఉంటానని, డీకేను సీఎంను చేయడానికి పదవి నుంచి దిగిపొమ్మని అధిష్ఠానం తనను అడిగినట్టు జరుగుతున్న ప్రచారంలో ఎంతమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు. 'ఐదేండ్ల పాటు నేనే సీఎంగా ఉంటా. ఈ విషయం నేను ఎప్పుడో స్పష్టం చేశా. జూలై 2న చేసిన ప్రకటనలో కూడా ఇదే విషయం చెప్పా. ఆ రోజు నా పక్కన శివకుమార్ కూడా ఉన్నారు' అని పేర్కొన్నారు. సీఎం పదవిపై డీకే ఆశపడుతున్న విషయంపై ఆయన మాట్లాడుతూ 'డీకే కూడా ఈ పదవికి ఆశావహుడే. అందులో ఎలాంటి తప్పు లేదు. ఆయన కూడా ఇదే విషయాన్ని పేర్కొన్నారు. కానీ సీఎం కుర్చీ ప్రస్తుతం ఖాళీ లేదు' అని చెప్పారు. కాంగ్రెస్ హైకమాండ్ నుంచి తనకు పూర్తి మద్దతు ఉందని పేర్కొన్నారు. గాంధీలు సహా కాంగ్రెస్ అగ్ర నాయకుల పూర్తి మద్దతు తనకు ఉందని, వారి మద్దతు లేకుంటే సీఎం పదవిలో కొనసాగి ఉండేవాడిని కాదని సిద్ధరామయ్య తెలిపారు

## వైసీపీ కుట్రలు, దుర్మార్గాలకు ప్రజలు బుద్ధి చెప్పారుదేవినేని ఉమా

విజయవాడ జగన్ రెడ్డి అంతరంగంలో ఉన్న మాటలే ప్రసన్న కుమార్ రెడ్డి, పేర్ని నాని మాట్లాడుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమ అన్నారు. 151 సీట్ల మదంతో జగన్ చేసిన దుర్మార్గాలకు 11 సీట్లతో ప్రజలు మిమ్మల్ని లేవకుండా వేసేసారు. చీకట్లో కన్ను కొట్టే తప్పుడు పనులు చేయబట్టే ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. వైసీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి బలి చేసేందుకే గవర్నమెంట్ వచ్చాక సైలెంట్ గా వేసెయ్యాలంటూ మాజీ మంత్రి పేర్ని నాని పిచ్చి ప్రేలాపనలు మాట్లాడుతున్నాడని అయన అన్నారు. కర్మ ఫలం అనుభవిస్తున్నామంటూ విజయసాయిరెడ్డి భగవద్గీత శ్లోకాలు బోధిస్తున్నాడు. పేర్ని నాని అభ్యంతరకర వ్యాఖ్యలపై యంత్రాంగం సుమోటోగా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదు.
## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.
## జిల్లెల్ల గ్రామంలో 26 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ.





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, తంగళ్ళపల్లి,( ప్రజాబలం ),** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ స్పష్టం చేశారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు ఇద్దరమ్మా ఇండ్ల మంజూరి పత్రాలు ఎంపీడీవో కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు వారికి కేటాయించిన ఇండ్లలో వెంటనే వెళ్లాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా రాళ్లపేట గ్రామంలో నిర్మిస్తున్న ఇండ్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై పిడి హౌసింగ్, ఎంపీడీవోను అభినందించారు.

మట్టి కోసం ఆందోళన చెందవద్దు.

మట్టి కోసం లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని తమ దృష్టికి వచ్చిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ గ్రామంలోని చెరువు, తమకు సంబంధించిన పొలంలో ఉన్న మట్టిని వినియోగించుకునేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శి అనుమతి తీసుకున్న తర్వాత మట్టిని గృహ నిర్మాణ అవసరాలకు వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వెలుమూల స్వరూప, వైస్ చైర్మన్ నరసింహం, పిడి హౌసింగ్ శంకర్, డి పి ఓ షర్ఫుద్దీన్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీ టి సి శ్రీ కుమార్ శవపేటిక వితరణ.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ),** శనివారం రోజున కొనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన మాజీ కోనరావుపేట జడ్పిటిసి చెన్నమనేని శ్రీ కుమార్ లక్ష రూపాయల విలువ గల శవపేటిక ( రిఫ్రిజిరేటర్) నాగారం గ్రామంలోని అన్ని కుల సంఘాల గ్రామ పెద్దల సమక్షంలో శ్రీ కుమార్ తల్లి, మరియు వదిన అయినా చెన్నమనేని పద్మావతి, మరియు చెన్నమనేని రమాదేవి జ్ఞాపకార్థం గ్రామస్తులకు అందజేయడం జరిగింది. ఇట్టి శవ పేటిక అందజేసిన శ్రీ కుమార్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ కుమార్ మాట్లాడుతూ మీ అందరి సహాయ సహకారాలతో మునుముందు కూడా గ్రామానికి కావలసిన అవసరాలు తీర్చడంలో ముందు ఉంటానని, ఇట్టి శవ పేటిక చుట్టుపక్కల గ్రామాల వారు కూడా వినియోగించుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో నాగారం గ్రామ కార్యదర్శి, అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న హైకోర్టు లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర దేవస్థానాన్ని హైకోర్టు, తెలంగాణ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ సిహెచ్. పంచాక్షరి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు స్వస్తి వచనాలతో ఆహ్వానించి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాజన్నకు కోడె మొక్కులు చెల్లించుకున్నారు. రాజన్న ఆలయ నాగిరెడ్డి మంటపంలో వేద పండితులు ఆయన కుటుంబానికి ఆశీర్వచనాలు అందించే స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదం అందజేశారు.




ఈ కార్యక్రమంలో వేములవాడ సీనియర్ సివిల్ జడ్జ్ అజయ్ కుమార్ జాదవ్, అరే వేములవాడ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ అ్ర. ప్రవీణ్ కుమార్, ఆలయ సిబ్బంది, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభం.
## వీర్నపల్లి మండలంలో పలు పనులు పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, వీర్నపల్లి, ( ప్రజాబలం ),** వీర్నపల్లి మండల కేంద్రంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శనివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా వీర్నపల్లి మండల కేంద్రంలో చేపడుతున్న రహదారి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం రంగంపేట గ్రామ శివారులోని జంపన్న వాగును సందర్శించి, పూడిక తీసి, నీరు నిల్వ ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈజీఎస్ లో భాగంగా అభివృద్ధి చేసి, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డి, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం, తాసిల్దార్ ముక్తార్ పాషా, మండల ప్రత్యేక అధికారి జిల్లా యువజన క్రీడల అధికారి రాందాస్, ఎంపీడీవో వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఆర్డినెన్స్ పై హర్షం.
## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** భారత్ జూడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీ ప్రజలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగు వేసినందుకు రాష్ట్ర బీసీ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం 2018 పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించి, స్థానిక సంస్థలలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తూ ఇలా ఆర్డినెన్స్ జారీ చేయడం చారిత్రకంగా అభివర్ణించారు. ఇది బీసీ వర్గాల కలలకు, రూపురేఖలు ఇచ్చిన నిర్ణయంగా అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ మాట్లాడుతూ ఈ ఆర్డినెన్స్ బీసీ సమాజానికి గొప్ప విజయం, ఇది మన సామూహిక శ్రమకు, నిరంతర పోరాటానికి స్ఫూర్తిగా నిలుస్తుంది. బీసీలకు న్యాయం జరిగే దిశగా అడుగు వేసినందుకు సీఎం మరియు ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞత తెలియజేస్తున్నామని తెలిపారు. అలాగే బీసీ సంఘాలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఏకతాటిపై కృషి ఫలితంగా ఈ విజయం సాధ్యమైంది అని పేర్కొన్నారు.

## ఉత్సాహంగా సాగిన ఫ్రెండ్లి పోలీస్ ప్రెస్ క్రికెట్ మ్యాచ్ లు.
## క్రికెట్ మ్యాచ్ లను ప్రారంభించి క్రికెట్ ఆడిన జిల్లా ఎస్పీ




**రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 12 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్ లలో పోలీస్ ఏ టీమ్ వర్సెస్ ప్రెస్ టీమ్ మరియు పోలీస్ బి టీమ్ వర్సెస్ వేములవాడ ప్రెస్ టీమ్ ల మధ్య ఉత్సాహంగా కొనసాగిన క్రికెట్ పోటీలు.శనివారం రోజున జిల్లాలోని స్థానిక కళాశాల మైదానంలో పోలీస్ మరియు ప్రెస్ మధ్య జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. మొదటగా పోలీస్ ఏ సిరిసిల్ల ప్రెస్ మధ్య జరిగిన మ్యాచ్ లో పోలీస్ ఏ టీం గెలుపొందగా ,రెండవ మ్యాచ్ లో పోలీస్ బి టీమ్ వేములవాడ ప్రెస్ మధ్య జరుగగా వేములవాడ ప్రెస్ టీమ్ గెలుపొందగా ఫైనల్ మ్యాచ్ పోలీస్ ఏ వేములవాడ ప్రెస్ టీమ్ అడగా మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ ఏ టీమ్ నిర్ణిత 10 ఓవర్లలో 77






పరుగులు చేయగా వేములవాడ ప్రెస్ జట్టు నిర్ణిత 10.ఓవర్లలో 73 పరుగులు చేయగా పోలీస్ ఏ టీం 4 పరుగుల తేడాతో గెలుపొందడం జరిగింది.మొదటి ప్లేస్ పోలీస్ ఏ టీమ్.రెండవ ప్లేస్ వేములవాడ ప్రెస్ టీమ్.మూడవ ప్లేస్ సిరిసిల్ల ప్రెస్ టీమ్.అనంతరం జట్ల సభ్యులకు జిల్లా ఎస్పీ బహమతులు అందించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి సస్సబంధాలు ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు.క్రికెట్ మ్యాచ్ ప్రారంభించే ముందు సిరిసిల్ల టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మరణించగా 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో పోలీస్ అధికారులు,పాత్రికేయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధునిక మౌలిక సదుపాయాలతో పోలీస్ శాఖ మరింత పటిష్టం.



**రాజన్న సిరిసిల్ల జిల్లా ,జూలై 12 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణను మరింత బలోపేతం చేయడానికి నూతనంగా ఏర్పాటు చేసిన వీర్నపల్లి పోలీస్ స్టేషన్ భవన కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు స్థలం కేటాయించగా అట్టి స్థలంలో భూమి పూజ కార్యకమనికి ముఖ్య అతిథులుగా హాజరైన ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే.ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ.. వీర్నపల్లి లో రెండు ఎకరాలలో నూతన పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించడం జరిగిందని తెలిపారు.జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న ప్రాంతం వీర్నపల్లి అని, ఈప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం యంత్రాంగం భాధ్యత అని అన్నారు.పేద ప్రజలకు న్యాయం చేకూర్చేలా పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కోరారు.ఎస్పీ మాట్లాడుతూ....ఆధునిక సాంకేతికతను వినియోగించుకోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసు శాఖ ముందంజలో ఉందన్నారు.పోలీసు వ్యవస్థలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన భద్రత వ్యవస్థను నెలకొల్పడం జరుగుతుందని,శాంతి భద్రతల ఎక్కడ అదుపులో ఉంటాయో అక్కడ అభివృద్ధి సాధ్యమని జిల్లా ఎస్పీ అన్నారు.శాంతిభద్రతలను పర్యవేక్షించడంలో భాగస్వామ్యమై ప్రజలకు మరింత రక్షణగా ఉంటూ వీర్నపల్లి మండల ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో మండల కేంద్రంలో నూతన హంగులతో పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించిన స్థలంలో భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో కె. కె మహేందర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు లక్ష్మణ్,రమాకాంత్, ఎల్లగౌడ్, రాహుల్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం,ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని జర్నలిస్టులకే ఇవ్వాలి



**కొల్లాపూర్ ప్రజాబలం ప్రతినిధి:** కొల్లాపూర్ పట్టణంలోని బొంగరాల మిట్ట వద్ద ఉన్న సర్వే నెంబర్ 72లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ గతంలో ప్రొసీడింగ్ వచ్చిందని ఇదే స్థలంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గత 18 రోజుల నుంచి కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట దీక్షలు చేస్తున్న జర్నలిస్టులు జర్నలిస్టులకు కేటాయించిన 72 సర్వే నెంబర్ లోని ప్లాట్లను వారు పరిశీలించారు ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు బచ్చలకూర కుర్మయ్య అధ్యక్షతన కార్యక్రమాన్ని ఉద్దేశించి టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచందర్ నియోజవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటిలతో కలిసి టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ మాట్లాడుతూ సర్వే నెంబరు 72 లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ ప్రొసిడింగ్ ఇవ్వడంతో పాటు రూ. ఎనిమిది లక్షలు ఖర్చు చేసి బండను బ్లాస్టింగ్ చేసి సదరం చేశారు, కానీ ఇళ్ల స్థలాలను జర్నలిస్టులకు ఇవ్వడంలో గత ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఈ ప్రభుత్వం అయినా ఇళ్ల స్థలాలు ఇస్తారని ఎదురు చూసి తప్పని పరిస్థితుల్లో దీక్షలకు దిగితే ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ఇళ్ల స్థలాల కోసం దీక్షలు చేస్తున్న జర్నలిస్టులను కార్యకర్తలుగా ముద్ర వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలకు దిగకుండా సర్వే నెంబరు 72 లోనే ఇళ్ల స్థలాలను కేటాయించి పెద్ద మనసు చాటుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు మల్లికార్జున సాగర్, సీనియర్ జర్నలిస్టులు సీపీ నాయుడు, కారంగి గోవిందు,రమణ,భాను ప్రకాష్,మల్లేష్,స్వాములు,రమేష్,తరుణ్,సురేంద్ర,రాము తదితరులు ఉన్నారు.




## ఆధునిక మౌలిక సదుపాయాలతో పోలీస్ శాఖ మరింత పటిష్టం.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, వీర్నపల్లి, ( ప్రజాబలం ),** ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణను మరింత బలోపేతం చేయడానికి నూతనంగా ఏర్పాటు చేసిన వీర్నపల్లి పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూ శాఖ నుండి పోలీస్ శాఖకు స్థలం కేటాయించగా అట్టి స్థలంలో భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి గితే, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీర్నపల్లిలో రెండు ఎకరాల స్థలంలో నూతన పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూ శాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న ప్రాంతం వీర్నపల్లి అని, ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం యంత్రాంగం బాధ్యత అని అన్నారు. పేద ప్రజలకు న్యాయం చేకూర్చేలా పోలీసుల బాధ్యత గా విధులు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక, సాంకేతికను వినియోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీస్ శాఖ ముందంజలో ఉందన్నారు. పోలీసు వ్యవస్థలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన భద్రత వ్యవస్థ నెలకొల్పడం జరుగుతుందని , శాంతిభద్రతలు ఎక్కడ అదుపులో ఉంటాయో, అక్కడ అభివృద్ధి సాధ్యమని జిల్లా ఎస్పీ అన్నారు. శాంతి భద్రతలను పర్యవేక్షించడంలో భాగస్వామమై ప్రజలకు మరింత రక్షణగా ఉంటూ వీర్నపల్లి మండల ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయాలని ఉద్దేశంతో మండల కేంద్రంలో నూతన అంగులాలతో పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూ శాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించిన స్థలంలో భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్సైలు లక్ష్మణ్, రమాకాంత్, ఎల్లా గౌడ్, రాహుల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాసరలో శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి వివేక్

నిర్మల్ శనివారం నిర్మల్ జిల్లా బాసరలోని ప్రసిద్ధ ×శ్రీ సరస్వతి దేవి ఆలయంలో, తెలంగాణ రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, కొండ సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనంతో పాటు, రాష్ట్ర ప్రజల శాంతి, అభివృద్ధి కోసం దేవిని ప్రార్థించారు.అనంతరం, దేవస్థాన ప్రాంగణంలో ×పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన× చేశారు. ఇందులో ఆలయ పరిసరాల అభివృద్ధి, భక్తులకోసం సౌకర్యాల విస్తరణ, క్యూలైన్లు, నీటి వసతులు, వీధి దీపాలు, టాయిలెట్లు వంటి పలు మౌలిక వసతుల పనులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ బాసర దేవస్థాన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోంది. భక్తులు భక్తిశ్రద్ధలతో, సౌకర్యవంతంగా దర్శించుకునేలా చర్యలు తీసుకుంటాం" అని పేర్కొన్నారు.

పుణ్యక్షేత్రాల అభివృద్ధి రాష్ట్రంలో ధార్మిక పర్యాటకాన్ని కూడా బలోపేతం చేస్తుంది" అని మంత్రి కొండ సురేఖ తెలిపారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ హామీలు - ప్రజాస్వామ్య సవాళ్లు - యువత మేల్కొంటేనే మార్పు

ఒకప్పుడు ప్రజాసేవకు అంకితమైన రంగంగా భావించిన రాజకీయం, ఇప్పుడు కేవలం అధికారం కోసమే అన్నట్లుగా మారిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా మన దేశంలో, సంక్లిష్టతలతో నిండి ఉంది. ఈ పరిణామం ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రజాస్వామ్య దేశాల్లోనూ కనిపిస్తోంది. ఈ పరిస్థితికి అనేక అంశాలు కారణభూతమవుతున్నాయి %-% హామీలు, ఉచిత పథకాలు, పన్నుల భారం, పారిశ్రామికవేత్తల ప్రవేశం, పేదల ప్రాతినిధ్యం వంటివి ఇందులో ప్రధానమైనవి. హామీల పరుగు, ఉచిత పథకాల వల : ప్రతి ఎన్నికల్లోనూ రాజకీయ పార్టీలు ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజల ముందుకు వస్తున్నాయి. రుణమాఫీలు, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సాయం, ఉచిత విద్యుత్, రవాణా వంటి పథకాలు ఆకర్షణీయంగా ఉన్నా, వీటి ఆర్థిక భారం, దీర్ఘకాలిక ప్రభావంపై ఎవరూ చర్చించడం లేదు. ప్రభుత్వ ఖజానాపై పడే భారం, ఆ నిధులు ఎక్కడి నుంచి వస్తాయి, తిరిగి పన్నుల రూపంలో ప్రజలపైనే భారం పడుతుందా, భవిష్యత్ తరాలకు అప్పుల భారమే మిగులుతుందా వంటి ప్రశ్నలకు సమాధానాలు లేవు. ఉచిత పథకాలు తాత్కాలికంగా పేదరికాన్ని తగ్గించడంలో సహాయపడినా, అవి ప్రజలను ప్రభుత్వ సాయంపై దీర్ఘకాలికంగా ఆధారపడేలా ప్రోత్సహిస్తున్నాయి.

దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైన ఉత్పత్తి, ఉద్యోగ కల్పన, పారిశ్రామికాభివృద్ధిని ఇవి దెబ్బతీసే ప్రమాదం ఉంది.ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తిపై సందేహాలు: ప్రజాస్వామ్యానికి ఎన్నికల సంఘం వెన్నెముక వంటిది. నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించాల్సిన ఈ సంస్థ నియామకాలు, నిర్ణయాలపై ఇటీవల కాలంలో సందేహాలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు, కమిషనర్ల నియామక ప్రక్రియలో ప్రభుత్వ జోక్యం పెరిగిందనే ఆరోపణలు ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తిని ప్రశ్నిస్తున్నాయి. ఇది ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై ఉన్న నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుంది. ప్రభుత్వాలు ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి విధించే పన్నుల భారం, ముఖ్యంగా పరోక్ష పన్నుల రూపంలో, సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీనికి తోడు పన్నుల పారదర్శకత లేకపోవడం కూడా ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. జీఎస్టీ రూపంలో, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలపై పన్నుల రూపంలో ప్రజలు నిత్యం పన్నులు చెల్లిస్తున్నారు. అయితే, తాము ఎంత పన్ను చెల్లిస్తున్నామో, ఆ నిధులు దేనికి ఖర్చు అవుతున్నాయో ప్రజలకు స్పష్టంగా తెలియడం లేదు. పన్ను చెల్లింపుదారులకు పారదర్శకత కరువైంది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడటం, సమర్థవంతంగా ఖర్చు చేయడం ప్రభుత్వాల బాధ్యత. ఈ జవాబుదారీతనం కొరవడింది.

ఈ నేపథ్యంలో, పరోక్ష పన్నుల భారాన్ని తగ్గించి, మరింత సమర్థవంతమైన పన్నుల వ్యవస్థను తీసుకురావాలంటే ప్రత్యక్ష పన్నుల పై దృష్టి సారించాలనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్ను వంటి ప్రత్యక్ష పన్నులు సంపన్నులపై ఎక్కువ భారం మోపి, సామాన్యులపై భారాన్ని తగ్గిస్తాయి. ఇది ఆర్థిక అసమానతలను తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే, దీనిపై సమగ్ర పరిశీలన, ఆర్థిక నిపుణుల సలహా తప్పనిసరి. పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు రాజకీయాల్లోకి ప్రవేశించడం ఇటీవలి కాలంలో సర్వసాధారణమైంది. ప్రజాసేవ లక్ష్యంగా కాకుండా, వారి వ్యాపార ప్రయోజనాలకు అనుగుణంగా విధానాలను రూపొందించుకోవడం, అనుమతులు పొందడం, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో లబ్ధి పొందడం వంటి ఆరోపణలు తరచుగా వినిపిస్తున్నాయి. ఎలక్టోరల్ బాండ్స్ వంటివి పార్టీలకు భారీ విరాళాలుగా మారడం, సీట్లను కొనుగోలు చేస్తున్నారనే విమర్శలు ప్రజాస్వామ్య వ్యవస్థను పక్కదారి పట్టిస్తున్నాయి. ధనం, అధికారం కలిస్తే అది కొద్దిమంది ధనవంతుల ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తుంది.

ప్రస్తుత రాజకీయ వాతావరణంలో, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారు రాజకీయాల్లోకి వచ్చి ఎదగడం చాలా కష్టంగా మారింది. ఎన్నికలలో పోటీ చేయాలంటే భారీగా నిధులు అవసరం. ప్రచార ఖర్చులు, కార్యకర్తలను పోషించడం, మీడియా ప్రకటనలు వంటి వాటికి కోట్లాది రూపాయలు ఖర్చవుతాయి. పేదరికంలో ఉన్నవారు ఈ ఖర్చులను భరించలేరు. రాజకీయ పార్టీలలో కూడా డబ్బు, పలుకుబడి ఉన్నవారికే టికెట్లు లభిస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. దీనివల్ల ప్రజల సమస్యలను అర్థం చేసుకోగల నిజమైన ప్రజాప్రతినిధులు రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం. నేటి రాజకీయాల్లో పార్టీలకు, నాయకులకు అధికారం కైవసం చేసుకోవడమే అంతిమ లక్ష్యంగా మారింది. ప్రజా సమస్యల పరిష్కారం, దేశాభివృద్ధి వంటి ఆశయాలు వెనకబడి, నైతిక విలువలను పక్కన పెట్టడం, పార్టీ ఫిరాయింపులు, దుష్ప్రచారం వంటివి దీనిలో భాగమే. ప్రజలను మతాల వారీగా, కులాల వారీగా విభజించి ఓట్లను చీల్చడానికి ప్రయత్నించడం కూడా దీనిలో భాగమే. ఈ పరిస్థితులు మన సమాజానికి, ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం మంచివి కావు. తక్షణ లాభాల కోసం ఇచ్చే హామీలు, పథకాలు దీర్ఘకాలంలో దేశానికి, ప్రజలకు భారాన్ని మిగులుస్తాయి. ఎన్నికల సంఘం వంటి కీలక సంస్థల స్వయంప్రతిపత్తి దెబ్బతింటే, ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంది. పన్నుల భారం, పారదర్శకత లేమి ప్రజలను నిరాశకు గురిచేస్తాయి. పారిశ్రామికవేత్తల ప్రవేశం, సీట్ల కొనుగోలు ఆరోపణలు రాజకీయాల స్వచ్ఛతను దెబ్బతీస్తాయి. పేదలకు రాజకీయాల్లో సరైన ప్రాతినిధ్యం లభించకపోవడం ప్రజాస్వామ్య లోపాలను ఎత్తి చూపుతుంది. కేవలం అధికార సాధనే లక్ష్యంగా పనిచేసే రాజకీయం ప్రజల ఆశలను, ఆకాంక్షలను విస్మరిస్తుంది. నేటి యువత భవిష్యత్ దేశ నిర్మాతలు. వారికి రాజకీయాలపై అవగాహన, భాగస్వామ్యం అత్యవసరం. కేవలం ఉచిత పథకాలకు ఆశపడకుండా, సుస్థిర అభివృద్ధికి దోహదపడే నాయకులను ఎంచుకోవడంలో యువత కీలక పాత్ర పోషించాలి. సోషల్ మీడియా ద్వారా వచ్చే తప్పుడు సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా, వాస్తవాలను విశ్లేషించే విజ్ఞతను పెంచుకోవాలి. ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడమే కాకుండా, నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేసే యువ నాయకులకు మద్దతు ఇవ్వాలి. రాజకీయ పార్టీలలో అవినీతిని, అక్రమాలను ప్రశ్నించే ధైర్యం యువతకు ఉండాలి. ప్రజా సమస్యలపై చర్చలలో చురుకుగా పాల్గొంటూ, అధికారంలో ఉన్నవారిని జవాబుదారీగా ఉంచేలా కృషి చేయాలి. అవసరమైతే, స్వచ్ఛంద సంస్థల ద్వారా, ఉద్యమాల ద్వారా సామాజిక మార్పుకు తోడ్పడాలి.

పన్నుల చెల్లింపుపై మరింత అవగాహన పెంచుకోవాలి, పారదర్శకతను డిమాండ్ చేయాలి. ఎన్నికల సంఘం వంటి సంస్థలు పటిష్టంగా, స్వతంత్రంగా పనిచేయాలి. రాజకీయ పార్టీలు కూడా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తితో కూడిన పాలన సాధ్యమవుతుంది. యువత మేల్కొంటేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.

వెంకట్ రమణ వంజరి
ప్రజాబలం
హైదరాబాద్

## మహిషాసుర మర్దిని ఆలయంలో సామూహిక సౌందర్యలహరి పారాయణం. భక్తిశ్రద్ధలతో సహస్రనామాలను పఠించిన మహిళలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆర్యవైశ్య మహిళలు భక్తిశ్రద్ధలతో వైభవంగా, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఆలయంలోని శ్రీ మహిషాసుర మర్దిని అమ్మవారి ఆలయం ఎదుట ఆర్యవైశ్య మహిళలు సహస్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్కు చెందిన సౌందర్యలహరి గ్రూప్ ఆధ్వర్యంలో శోభారాణి సమకూర్చారు. సుమారు 150 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తి గానంగా సౌందర్యలహరి, శివానందలహరి వంటి శ్రీ శంకరాచార్యుల స్తోత్రాలను సామూహిక పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు స్తోత్రాలను పఠించి భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ఈ కార్యక్రమంలో వారికి సహకరించిన శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య అన్నపూర్ణా నిత్య అన్నదాన సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ పవన్ కు, అలాగే రాజన్న ఆలయ ఈవో రాధాబాయికి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ చరిత్రాత్మక నిర్ణయం. వేములవాడ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. పిల్లి. కనకయ్య.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రత్మకమైన నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య అన్నారు. 42% రిజర్వేషన్ ఆమోదం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వేములవాడ అర్బన్ మండలం నందికమన్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రం కూడా కుల గణన చేయలేదని, బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రభుత్వమే కుల గణన చేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రం రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుర్రం విద్యాసాగర్, కత్తి కనకయ్య, నాయకులు రగుడు పరశురాములు, పండుగ ప్రదీప్, గాలి పెల్లి స్వామి, ఇటిక్యాల లింగయ్య, సిలువేని మల్లేశం, ప్రభాకర్, ఎర్రం సత్తయ్య, రాజిరెడ్డి, చంద్రయ్య, సుదర్శన్, పోరాడి రాంరెడ్డి, వంకాయల భూమయ్య, ఈర్నాల గణేష్, వనపర్తి దేవరాజు, మారుపాక సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 12** : జిల్లాలో ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర ఆబ్కారీ-మద్యనిషేధ, పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి-జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర ఆరోగ్య,వైద్య,కుటుంబ సంక్షేమ,శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ల పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి.ఎ.భాస్కర్ తో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు పర్యటించనున్నారని, అధికారులు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 13వ తేదీన 11.10 గంటలకు లక్షెట్టిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారని,మధ్యాహ్నం 12 గంటలకు అధికారులు, అనధికారులతో సమావేశమై 12.10 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల,ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి భోజనం చేస్తారని, మధ్యాహ్నం 2 గంటలకు దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ ప్రాజెక్టు (పైలెట్ ప్రాజెక్టు)కు శంఖుస్థాపన చేసి, బహిరంగ సభలో పాల్గొంటారని 3.15 గంటలకు హాజీపూర్ మండలం గుడిపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శిస్తారని తెలిపారు.సాయంత్రం 4 గంటలకు హాజీపూర్ మండలం వేంపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్ శంఖుస్థాపన చేసి ప్రజలతో మాట్లాడతారని తెలిపారు.4.15 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి,ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మాత శిశు కేంద్రాన్ని సందర్శిస్తారని తెలిపారు.పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ,ప్రముఖుల బందోబస్తు ఏర్పాట్లు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యక్రమాలను పర్యవేక్షించాలని,జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రహదారులు, గ్రామీణ రహదారుల మరమ్మత్తులు,రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో ప్రధాన రహదారుల అభివృద్ధి, వేదిక, మైక్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.టి.జి.ఎం.ఐ.డి.సి.ఆధ్వర్యంలో నిర్మాణ పనుల పర్యవేక్షణ,అవసరమైన మౌలిక సదుపాయాల,కల్పన,టి.జి.ఐ.ఐ.సి.జోన్ మేనేజర్ పరిశ్రమల సమన్వయం, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు,శంకుస్థాపన సంబంధిత ఏర్పాట్లు, హాజీపూర్, లక్షెట్టిపేట,దండేపల్లి మండలాల తహసిల్దార్లు బృందంగా పని చేసి వాహనాల పార్కింగ్ స్థలంలో ఇబ్బందులు లేకుండా చూడాలని, ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు 15 నుండి 30 వరకు నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని,అగ్ని నిరోధకాలు, ఫైర్ ఇంజన్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆబ్కారీ -మద్య నిషేధ శాఖ ఆధ్వర్యంలో నిబంధనలను అమలు చేయాలని,పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పన,వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది నిర్ణయించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని,2 అంబులెన్సులను కార్యక్రమం వద్ద అందుబాటులో ఉంచాలని, కార్డియాలజీ నిపుణునితో కూడిన ఒక అంబులెన్స్ ను కాన్వాయ్ లో ఉంచాలని,రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్త నిధి కేంద్రంలో రక్త నిల్వలను అందుబాటులో ఉంచాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ప్రభుత్వ ఆసుపత్రులను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులను కార్యక్రమంలో భాగస్వామ్యులను చేయాలని,వారికి అవసరమైన భోజన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో ఆహార నాణ్యత పరిశీలన, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ పథకాలు, వసతులను సమీక్షించాలని, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధుల సమన్వయం,విస్తృత ప్రచారం చేయాలని,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగర ప్రాంత శుభ్రత, అభివృద్ధి పనుల నిర్వహణ అంశాలను పర్యవేక్షించాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా,లైట్ల నిర్వహణ,రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రముఖుల వాహనాల ఏర్పాటు, ట్రాఫిక్ రూట్ మ్యాప్ రూపొందించాలని తెలిపారు.అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





**ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజా రక్షణకు ముందస్తు చర్యలు**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల రక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.భారీ వర్షాలు సంభవించినప్పుడు ఏర్పడే వరదలు,విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు, ఆస్తులు నష్టపోకుండా సత్వరమే సేవలు అందించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వరదలు,విపత్తులు సంభవించినప్పుడు సహాయం కోసం ప్రజలు కంట్రోల్ రూమ్ నం.08736-250501 లో సంప్రదించవచ్చని, విద్యుత్ బిల్లులకు సంబంధించిన సమస్యలు సైతం వినియోగదారులు ఈ నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. విద్యుత్ బిల్లుకు సంబంధించిన,డాక్యుమెంట్లను వాట్సాప్ నంబర్ 9492120078 కు పంపించాలని తెలిపారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు,వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా అధికార యంత్రాంగం ఎల్లప్పుడు అందుబాటులో ఉండి అవసరమైన సేవలు అందిస్తుందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

**కోటపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తరలింపు**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినులపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ. అశోక్ అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణ మేరకు చర్యలలో భాగంగా ఆసిఫాబాద్ బాలుర వసతి గృహానికి తరలించినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికలపై అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడిని పాఠశాల నుండి తొలగించాలని ఆ పాఠశాల 9,10 తరగతుల విద్యార్థులు నిరసన తెలుపగా దర్యాప్తుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. దర్యాప్తు అధికారులు ఉపాధ్యాయులు, వాచ్‌మెన్,విద్యార్థులతో విచారణ జరుపగా, ప్రధానోపాధ్యాయుడు తమతో ప్రవర్తించే విధానంపై వివరణ ఇచ్చారని,ఉపాధ్యాయులు తమ వివరణలో ప్రధానోపాధ్యాయుడు విద్య విషయంలో కఠినంగా ఉంటారని,విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉంటారని,మహిళా సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలు లేవని తెలుపగా, వాచ్‌మెన్ దుష్ప్రవర్తన గురించి తనకు తెలియదని వివరించినట్లు తెలిపారు.ఒక మహిళా ఉద్యోగి విద్యార్థుల మాదిరిగానే దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. బాలికల వివరణను పరిగణనలోకి తీసుకుని సదరు ప్రధానోపాధ్యాయుడిని వెంటనే మంచిర్యాల జిల్లా నుండి ఆసిఫాబాద్ జిల్లాలోని బాలుర వసతి గృహానికి తరలించడం జరిగిందని,కోటపల్లి పాఠశాలలో పూర్తి అదనపు ప్రధానోపాధ్యాయుడిగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని నియమించడం జరిగిందని తెలిపారు.విద్యార్థుల కోరిక మేరకు,విద్యార్థుల భద్రత కోసం మహిళా ఉపాధ్యాయురాలిని సంక్షేమ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు.ఈ విషయంపై నిష్పాక్షికమైన,వివరణాత్మక దర్యాప్తు నిర్వహించడానికి ఒక మహిళా జిల్లా అధికారి, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి- ఆసిఫాబాద్‌ను విచారణ అధికారిగా నియమించడం జరుగుతుందని తెలిపారు.

ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడు తన వివరణలో స్థానిక నాయకులు తనను డబ్బు కోసం బ్లాక్ మెయిల్ చేశారని, ఇవ్వకపోవడంతో సస్పెన్షన్ చేస్తామని బెదిరించి ఆందోళనను ప్రేరేపించారని తెలిపారు.



**ఓపెన్ 10వ తరగతి,ఇంటర్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టాస్ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ఓపెన్ 10వ తరగతి,ఇంటర్మీడియట్ అవకాశాలను అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,టాస్ రాష్ట్ర ప్రతినిధి వెంకటయ్య లతో కలిసి ఓపెన్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ సంబంధిత కరపత్రాలు,గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...టాస్ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ఓపెన్ 10వ తరగతి,ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశాన్ని ఆసక్తి గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టాస్ జిల్లా సమన్వయకర్త అశోక్, డి.ఆర్.పి.సుమన్, ఎడ్యుకేట్ గర్ల్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అహ్మద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నాస్పల్లి గ్రామానికి బీటీ రోడ్డు పనులు ప్రారంభం



**అందులో నియోజకవర్గం ప్రతినిధి (జులై 12 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా : అందోల్ మండల పరిధిలో గల కాన్సానపల్లి గ్రామానికి జాతీయ రహదారి 161, నుండి గ్రామం వరకు రెండు కిలోమీటర్ల మేరా,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు గ్రామస్తులు నాయకులు, కన్నాస్పల్లి, గ్రామానికి వెళ్లాలన్నా రావాలన్నా రోడ్డు మొత్తం గుంతల మాయమై వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని బీటీ రోడ్డు మంజూరు కొరకు మంత్రి ని అభ్యర్థించగా ఆయన వెంటనే స్పందించి, కన్సానపల్లి, గ్రామం నుండి జాతీయ రహదారి 161, రెండు కిలోమీటర్ల వరకు, బీటీ రోడ్డు నిర్మాణానికి, కోటి రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు, మంత్రి దామోదర్ రాజనర్సింహ, సహకారంతో ఈ నాణ్యమైన బీటీ రోడ్డును వేసుకుంటన్నామన్నారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాజీ ఏఎంసీ డైరెక్టర్ శేరి వెంకట్ రెడ్డి, అందోల్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్,లు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 10, ఏళ్ల (బిఆర్ఎస్) పాలనలో సాధ్యపడిని అభివృద్ధి పనులను, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 18 నెలల కాలంలో పనులు జరుగుతున్నాయన్నారు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, ఉచిత కరెంటు,రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంటి అనేక సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించడంతో కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు, మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో, మన గ్రామం అభివృద్ధి పథంతో పాటు ప్రజా సంక్షేమానికి ఎన్నో అభివృద్ధి పథకాలు చేపడుతున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెనుగు మైపాల్, కోరబోయిన కృష్ణ, మాజీ ఎంపిటిసి బాలయ్య, మాజీ సర్పంచ్ జాను, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరన్న, నాయకులు రమేష్ గౌడ్, నాగార్జున రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, యాదయ్య, దాసు,తదితరులు పాల్గొన్నారు...

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

## జోగిపేట ఏ డి ఏ రమాదేవి



రైతు వేదికలో పరిశీలిస్తున్న అధికారులు

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 12 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా : పుల్కల్ మండల కేంద్రం రైతు వేదికలో జోగిపేట( ఏ డి ఏ) రమాదేవి,పుల్కల్ ఏవో చైతన్యతో, కలిసి పలు ఎరువుల దుకాణంలో తనిఖీలు నిర్వహించారు, అనంతరం ఆమె మాట్లాడుతూ, రైతులు తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రైతు పట్టాపాస్ బుక్,ఆధార్ కార్డు, ఆధార్ కార్డుతో లింకు ఉన్న మొబైల్ నెంబర్ ను తీసుకొని, స్థానిక రైతు వేదికలో ఏఈఓ ను కలిసి, అప్డేట్ చేయించుకోవాలి అన్నారు, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొని పక్షంలో, ప్రభుత్వ పథకాలు ఆపివేయబడతాయని, ఏడిఏ రమాదేవి,తెలిపారు, అనంతరం పుల్కల్, గొంగులూరు, రైతు వేదికలో ఏఈవోలు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పరిశీలించారు.....

## ఆయిల్ ఫామ్ సాగు మంచి లాభదాయకం

## డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్, ఉధ్యాన పట్టు పరిశ్రమ డైరెక్టర్ ముత్యాలు




**ఇల్లందు ప్రతినిధి జులై 12 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం ఆయిల్ ఫామ్ తోటలు సాగు లాభదాయకమని, ఎంతో మేలు చేస్తుందని, పంటలను ప్రోత్సహించే భాగంగా తెలంగాణ ప్రభుత్వం 80% సబ్సిడీతో మొక్కలను సరఫరా చేస్తుందని, సాగుకు సంబంధించి డ్రిప్ పరికరాలను రాయితీపై సరఫరా చేస్తుందని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పట్టు ఉద్యాన పరిశ్రమ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ముత్యాలు, ఉద్యాన శాఖా ధికారి ఆకుల వేణు, జంగారెడ్డిగూడెం గూడెం కు చెందిన పామాయిలు సాగు ప్రముఖ రైతు గొర్రె శేఖర్ బాబుతెలిపారు కామేపల్లి మండలం, పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కు సంబందించిన వ్యవసాయ భూమిలో "ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం క్రింద ఆయిల్ ఫామ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనెల వాడకం విపరీతంగా ఉందని, దానిలో పామాయిలు ఎక్కువగా వాడుతున్నారని, దేశంలో కోటి ఎకరాలలో పంటల సాగు అవసరమని, కానీ కేవలం 7 లక్షల ఎకరాల్లో మాత్రమే ఇప్పటివరకు సాగు అవుతుందని, ఇంకా 93 లక్షల ఎకరాల్లో పంటలు పండించినా సరిపోదని, 70 శాతం నూనెలు ఇతర దేశాల నుండి దిగుబతి చేసుకోవాల్సిన అవసరం వచ్చిందని, మన తెలంగాణలో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని, సంప్రదాయ పంటలు కాకుండా కూరగాయలు పండ్లు మల్బరీ సాగు లాంటి పంటలను తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుందని, మన రాష్ట్రంలో 30 ఆయిల్ ఫాం ఫ్యాక్టరీలు ఉన్నాయని, ఎకరానికి సంవత్సరానికి రెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధి చేయడానికి, రైతులకు ఏది లాభం అనుకుంటే, దానిని అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు ఆకుల వేణు, ఏఈఓ తారా దేవి, ఆయిల్ పెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు తెలిపారు. కామేపల్లి మండలం, పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కు సంబందించిన వ్యవసాయ భూమిలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం క్రింద ఆయిల్ ఫామ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనెల వాడకం విపరీతంగా ఉందని, దానిలో పామాయిలు ఎక్కువగా వాడుతున్నారని, దేశంలో కోటి ఎకరాలలో పంటల సాగు అవసరమని, కానీ కేవలం 7 లక్షల ఎకరాల్లో మాత్రమే ఇప్పటివరకు సాగు అవుతుందని, ఇంకా 93 లక్షల ఎకరాల్లో పంటలు పండించినా సరిపోదని, 70 శాతం నూనెలు ఇతర దేశాల నుండి దిగుబతి చేసుకోవాల్సిన అవసరం వచ్చిందని, మన తెలంగాణలో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని, సంప్రదాయ పంటలు కాకుండా కూరగాయలు పండ్లు మల్బరీ సాగు లాంటి పంటలను తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుందని మన రాష్ట్రంలో 30 ఆయిల్ ఫాం ఫ్యాక్టరీలు ఉన్నాయని, ఎకరానికి సంవత్సరానికి రెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధి చేయడానికి, రైతులకు ఏది లాభం అనుకుంటే, దానిని అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ తారా దేవి, ఆయిల్ పెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు

# పదేళ్ల బిఆర్ ఎస్ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలన పై చర్చకు సిద్ధం

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గాంధీభవన్ మీడియా సమావేశంలో




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** హరీష్ రావు అసెంబ్లీ సమావేశాలు పెట్టాలని, సమావేశాల్లో వారికి సరైన అవకాశం ఇవ్వాలని ఏకపాత్రాభినయం వేయాలని గోదావరి కృష్ణా జలాల మీద మాట్లాడటానికి సిద్ధం అని..కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవగాహన లేదని అంటున్న హరీష్ కి సవాల్

పదేళ్ల బిఆర్ ఎస్ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలన పై చర్చకు సిద్ధం

100 శాతం రండి చర్చించుకుందాం ..ఇరిగేషన్ మాత్రమే కాదు నీళ్లు ,నిధులు, నియామకాలపై చర్చకు సిద్ధంలి తెలంగాణ ప్రజల ఆకాంక్షల అభీష్టం వ్యతిరేకంగా పదేళ్ల బిఆర్ ఎస్ పాలన నీళ్లు ,నిధులు, నియామకాలపై తుంగలో తొక్కారు పదేళ్ల పాలనలో బిఆర్ ఎస్ నేతలు చిత్త శుద్ధితో పనిచేస్తే తెలంగాణ అప్పుల కుప్పగా మారేదీ కాదు

పదేళ్ల పసిపాప ఎందుకు చిక్కిపోయింది.ఎంధుకు ఐసియూ కి పోవాల్సి వచ్చిందో ప్రజలకు తెలియాలి

గోదావరి ,బనక చర్ల టాపిక్ తెచ్చి ఆంధ్ర సెంటిమెంట్ రెచ్చగొట్టాలని పిచ్చి ఆలోచనతో బిఆర్ ఎస్ నేతలు ముందుకు వెళ్తున్నారు

బిఆర్ఏస్ నేతలను 70 ఎంఎం లో చూపిస్తాం

లోటు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రం ఎందుకు అప్పుల పాలయిందో ప్రజలే నిర్ణయిస్తారు

సీఎం,మంత్రులను దుషించి వాస్తవాలకు దూరంగా బుర్ర,హరికథలు చెప్పుకుంటూ స్పీకర్ నీ సైతం దుషిస్తే మైకులు ఎంధుకు కట్ చేయరు?

పదేళ్ల పాలన్ గురించి మీరు..ఏడాదిన్నర పాలన్ గురించి మేము క్లారిటీగా మాట్లాడితే ప్రజలకి నిజాలు తెలిసిపోతాయి

నీళ్ల కోసం పోరాటం చేసినప్పుడు కృష్ణ పరివాహక ప్రాంతం 68 శాతం తెలంగాణలో ఉన్నప్పుడు అప్పుడు గాడిద పళ్లు తొమారా?

811 టీఎంసీల ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నపుడు కేటాయించారు

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కంప్లీట్ చేయకముందే 22 కోట్ల రూపాయల యాడ్స్ తో బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంది

299 టీఎంసీల నీళ్లను కాపాడుకుంటామని ప్రజలకు చెబుదాం రండి హరీష్ రావు

తెలంగాణ ను సస్య శ్యామలం చేద్దాం అన్న ధ్యాస బిఆర్ఎస్ నేతలకి లేదు

నీళ్ల విషయంలో ఆంధ్ర ప్రాంతం వాళ్లు అన్యాయం చేస్తే.. బిఆర్ ఎస్ ద్రోహం చేసింది తెలంగాణకు 968..ఆంధ్రకు 511 వాట కేటాయించారు.

పదేళ్లలో 968 టీఎంసీలను వాడుకునే ప్రయత్నం బిఆర్ఏస్ హయంలో జరగలేదు

తెలంగాణలో ఉన్న ఆర్థిక వనరులను తీసుకెళ్ళి కాళేశ్వరం పై పెడితే అది కూళేశ్వరం అయ్యింది

పదేళ్ల దౌర్భాగ్య పాలన చేసి ప్రజెంటేన్షన్లు అంటూ కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు

బనక చర్ల పేరుతో రేవంత్ రెడ్డి గారు చంద్రబాబు శిష్యుడు అంటూ

కేసిఆర్ ఫాం హౌస్ లో బిగ్ బాస్ తరహా షో పెట్టండి

ప్రజా సమస్యలపై పోరాటం చేయలేని కేసిఆర్ కి ప్రతి పక్ష హోదా ఎందుకు

కేసిఆర్ కి బదులు మీరన్న ప్రతిపక్ష హోదా తీసుకొని చర్చకు రండి

నీళ్ళ పని ఐపోయింది..నిధులు ఇష్టానుసారం దోచుకున్నారు..నియామకాలు గురించి మాట్లాడితే గ్రూప్ 1 ,గ్రూప్ 2 ఉద్యోగాలు ఇస్తే నిరుద్యోగులు హైదరాబాద్ రోడ్లపై తిరిగే పరిస్థితి ఉండకపోదు

బిఆర్ ఎస్ బొక్కలను వెదకడానికి మా ప్రభుత్వానికి 6 నెలల సమయం పట్టింది

రేవంత్ పోరాట పటిమ ఎంతో ఫాం హౌస్ లో పండుకున్న కేసిఆర్ ని అడుగు హరీష్ రావు

బిఆర్ఏస్ నేతల ఏకపాత్రాభినయం చూపించడానికి అసెంబ్లీలో 70 ఎంఎం తెరవేయడానికి రెడీ

అధికారం ఉన్నపుడు...అధికారం లేనపుడు కూడా కేసిఆర్ అండర్ గ్రౌండ్ లో దాక్కున్నాడు

రాజకీయాల్లో నేను ఉన్నా అని నిరూపించుకోవడానికి కవిత తాపత్రయం

సామాజిక న్యాయానికి తెరలేపింది కాంగ్రెస్ పార్టీ

తెర చాటున కవిత డ్రామాలు ఆడుతా అంటే ఎవరు నమ్ముతారు


కేసిఆర్ అతి తెలివి తేటల వల్లే కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది

# సీఎం రేవంత్ రెడ్డి యే బిసి క్యాంపెనర్

### బిసి రిజర్వేషన్లు అడ్డుకునే పార్టీలకు పుట్టగతులుండవ్
### కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ
### మెదక్ అభివృద్ధి విషయంలో రాజీలేదు
### పదేండ్లు మెదక్ ను సర్వనాశనం చేసిన బిఆర్ఎస్
### పదేండ్ల బిఆర్ఎస్,18నెలల కాంగ్రెస్ పాలనపై చర్చకు రెడీ
### మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్
### మెదక్ లో కాంగ్రెస్ నేతల సంబురాలు



**మెదక్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి యే బిసి క్యాంపెనర్ అని,ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 42 శాతనికి పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి స్విట్లు పంచుకొని సంబురాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని బిసిలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గొప్ప వరం 42శాతం రిజర్వేషన్లు అని వారు కొనియాడారు. బిసి రిజర్వేషన్లు అడ్డుకునే పార్టీలకు పుట్టగతులుండవని వారు హెచ్చరించారు.ఇప్పటివరకు చట్టసభల్లో మెట్లు ఎక్కని కులాల కోసమే బిసి రిజర్వేషన్లు పెంచుతున్నామన్నారు.ఇప్పటికే బిసి బిల్లు అమోధించి కేంద్రానికి పంపామని, దానికి ఆమోదం తెలిపి 9వ షెడ్యూల్ లో చేర్చాలని ప్రధానిని కొరామన్నారు.ఒకవేళ అందులో చేర్చడం ఆలస్యమయితే స్థానిక సంస్థల్లో పార్టీ పరంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.రిజర్వేషన్ ల అంశం పార్టీలకు అతీతమైందని,దీనిపై రాజకీయాలు చేయొద్దని వారు విజ్ఞప్తి చేశారు.బిసి రిజర్వేషన్ ల కోసం చిత్తశుద్ధితో పని చేస్తుంటే బిఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది.. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని వారు గుర్తు చేశారు. మెదక్ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీలేదని స్పష్టం చేశారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనపై, 18నెలల కాంగ్రెస్ పాలనపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు.పదేండ్ల లో భూ మాఫియా, ఇసుక మాఫియా, మట్టి మాఫియా లు మెదక్ లో రాజ్యమేళాయని వారు విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ మెదక్ ను సర్వ నాశనం చేసిందని, ఒక్కొక్కటి చేసుకుంటూ మెదక్ ను అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. అభివృద్ధి కి అడ్డుపడితే సహించేదిలేదని వారు హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్, బీజేపీ లకు ప్రజలు తగిన బుద్ధిచెబుతారన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సుప్రభాతరావ్, రాజిరెడ్డి,శ్రీనివాస్ చౌదరి ప్రశాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి, మధుసూదన్ రావ్, గంట రాజు, ముత్యం గౌడ్,శంకర్, అశోక్, బొజ్జ పవన్, సాన సత్యనారాయణ,నాగరాజు, అక్బర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, గోదల జ్యోతి, హరిత నర్సింగ్ రావ్, నోముల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు... తెల్లారే పరార్ అవుతాడు

### సోనియాగాంధీ గారు.. మీరిచ్చిన గ్యారంటీలను అమలు చేయాలి
### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
### షాద్ నగర్ లో సోనియా గాంధీకి పోస్టుకార్డుల ఉద్యమం



**షాద్ నగర్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ : "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు.. మరునాడే పరార్ అవుతాడు.." అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క కూడా మాట మీద నిలబడబోరని అన్నారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో స్థానిక మహిళలతో కలిసి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ఎమ్మెల్సీ కవిత పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. అంతకుముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్న ఎన్నికల హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వికలాంగులు, వృద్ధులు, మహిళలు సహా ఇతర పింఛన్లు పెంచేలా సోనియాగాంధీ తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా మోసం చేయడమే కాకుండా రెండు సార్లు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు డబ్బులను ఎగవేసిందని మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నామనే పేరు చెప్పి ఉన్న బస్సుల సంఖ్య తగ్గించారని, ఉచిత బస్సు ఇవ్వాల్సిందేనని, అదే సమయంలో బస్సు ల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క కాకునూరు గ్రామ మహిళలకే ఈ 18 నెలల్లో రూ 5 కోట్లు బాకీ పడ్డారని, మన ఇంటి అడబిడ్డలకు స్కూటీలు ఇప్పించేందుకు అందరూ ఉద్యమించాలని అన్నారు. కళ్యాణ లక్ష్మీ కింద రూ లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ జపం చేసుడు తప్ప రేవంత్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు కేసీఆర్ గారి హయాంలోనే 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు పూర్తి చేయకుండా పక్కనబెట్టారని ఆరోపించారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులో తట్ట మట్టి తియ్యకుండానే కాంట్రాక్టర్లకు వందల కోట్ల రూపాయలను అడ్వాన్స్ రూపంలో ఇచ్చారని, రూ.2 లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ రెడ్డి ఆ పైసలు ఏం చేశారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా ఏం చేయకున్నా పర్వాలేదని, కానీ కేసీఆర్ పెట్టిన పథకాలను కొనసాగించాలని కోరారు. ముఖ్యంగా కేసీఆర్ పెట్టిన గురుకులాను దారుణంగా, అన్యాయం గా మార్చేశారని, గురుకులాల్లో బిడ్డలు చనిపోతున్నా ప్రభుత్వానికి పట్టింపులేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు సీమల రమేశ్, రూప్ సింగ్, ఆలకుంట హరి, కొట్టాల యాదగిరి, శివారెడ్డి, ముస్తఫా, బాలాజి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అఖిల్ కి శుభాకాంక్షలు తెలిపిన పట్నం మహేందర్ రెడ్డి



**తాండూర్ ప్రజాబలం ప్రతినిధి:** తాండూర్ లోని వంశీ న్యూరో ఆసుపత్రిని సందర్శించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి . శుక్రవారం ఆసుపత్రి ప్రారంభోత్సవానికి అత్యవసర సమావేశాలతో హాజరుకాని నేపథ్యంలో శనివారం రోజున ఆసుపత్రిని సందర్శించారు ఈ సందర్భంగా డాక్టర్ అఖిల్ కి శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు వైద్యం చౌకగా అందేలా చూడాలని ఆయన వారికి సూచించారు ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గడ్డలి పరిమళ రవీందర్, బీదర్ రాజశేఖర్, అబ్దుల్ ఖవి బిర్కెట్ రఘు, భగవాన్, బిసి సెల్ నాయకులు పునీత్ కుమార్, అయ్యుబ్ ఖాన్, శివానంద్ మడపతి, ఆనంద్ గౌడ్ మరియు తదితరులు ఉన్నారు...

# ఎక్సైజ్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన జూపల్లి



**వికారాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎక్సైజ్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్, తదితరులు.

## యువతే దేశానికి బలం
## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్ యువతే మన భారతదేశానికి బలం అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు... సికింద్రాబాద్ లోని రైల్ కళారంగ్ లో జరిగిన రోజ్ గారి మేళా లో కిషన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు... మోదీ కలలు కంటున్న వికసిత భారత్ 2047 లక్ష్యాలను చేరుకోవడం లో యువత పాత్ర కీలకం అన్నారు... ఇప్పటివరకు 15 విడతలలో దేశ వ్యాప్తంగా సుమారు 10లక్షల 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, ఈరోజు మరో 51 వేల మందికి కేంద్ర విభాగాలలో నియామక పత్రాలు అందచేయడం సంతోషముగా ఉందన్నారు.. ఉద్యోగాల కోసం వేచి చూడటం కన్నా ఉద్యోగాలను సృష్టించేలా యువతను ప్రోత్సహించాలి అనేది మోదీ గారి ఆలోచన అని కిషన్ రెడ్డి అన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com